నాగరిక దాంపత్యం

రాంషా

రాంషా–శిరీష పబ్లికేషన్స్
40, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సామర్లకోట 533 440

NĀGARIKA DĀMPATYAM
by Ramsha

1984
1987
1989
1992
1993
1995

Art work:
K. Babu Rao

Rs. 15

Printed & Published by
Ramsha-Siriesha Publications
40, Industrial Estate,
SAMALKOT- 533 440

ఇందులో

1. **పీఠిక** ... 1

నలుగురు రాజకుమారుల కథ

2. **మంగళాచరణం** ... xi

3. **శాస్త్రప్రయోజనం** ... xii

1. **అలంకరణ అవసరం** ... 1

ఎందుకు అలంకరించుకోవాలి?

ఎలాంటి వస్త్రాలు ధరించాలి?

అలంకరించుకునే విధానం.

సుగంధాలు కామాన్ని పెంచుతాయి.

విధవ ముఖం చూడకండి.

2. **భాషాసంకేతాలు** ... 13

ఆడవాళ్ళ మాటలకు అర్థాలే వేరులే.

వేళ్ళతో, బొమ్మలతో సంకేతాలివ్వటం.

3. **అంగసంకేతాలు** ... 19

చుట్టు అందరూ ఉన్నారు. ప్రియుడికి

కోరిక తెలియబరచటం ఎలా?

4. **పొటలి** ... 22

మీ ప్రేమని పొట్లాం ద్వారా తెలియపరచవచ్చు.

5. **వస్త్రాలు** ... 24

చిరిగిన చీర కడితే ప్రేమిస్తున్నట్టా?

6. **తాంబూలం** ... 25

కిళ్ళీలు కూడా ప్రేమ సందేశాలు తెస్తాయి.

7. **పూలమాలలు** ... 28

పూల చెండుయిస్తే చాలదు. దారం రంగు
కూడా చూసుకోవాలి.

8. **శృంగారం** ... 31

కట్టెలు పేర్చగానే చలిమంటవుతుందా? స్త్రీలో
కూడా శృంగార చేష్టలతో కామాన్ని రగిలించాలి.
ఎలా?

ఋష్య శృంగుడి కథ

పల్లె పడుచుల శృంగార భావాలు: హేల-
విచ్ఛిత్తి-కిలికించితం-విభ్రమం-లీల-
విలాసం-హాసం-విక్షేపం-వికృతం-మదం-
మోట్టాయితం- కుట్టమితం-మౌగ్ధ్యం- తపనం
లలితం- బిబ్బోకం

9. **జాతి భేదాలు** ... 41

శశ - వృషభ- అశ్వజాతిపురుషులు-
హరిణీ-బడబ- హస్తినీ జాతి స్త్రీలు

10. **రతిభేదాలు** ... 45

సమ-ఉచ్చ-నీచ-అత్యుచ్చరతులు

11. **మన్మథావస్థలు** ... 51

అభిలాష-చింత-అనుస్మరణ- గుణ కీర్తన- ఉద్వేగం- విలాసం- ఉన్మాదం- వ్యాధి-జడత్వం-మరణం

12. **వయోభేదాలు** ... 55

బాల్యం-యవ్వనం-ప్రౌఢత్వం-వార్ధక్యం

13. **ఆలింగన భేదాలు** ... 60

స్పృష్టకం-పీడితం-లతావేష్టితం- వృక్షాధిరూఢం- తిలతండులం- క్షీరనీరం- జఘనోపగూహనం-కుచోపగూహనం- ఊరూపగూహనం-లాలాటికం

14. **చుంబన భేదాలు** ... 64

నిపీడితం-భ్రామితం-ఉన్నమితం-స్ఫురితం సంహతోష్ఠం-వైకృతికం-నతగండం-సూచి- ప్రతత-వాకలి- ఓష్ఠవిమృష్టం-చుంబితికం- ఆర్ద్రి- సంపుటకం

15. **నఖక్షతాలు** ... 69

ఉచ్ఛురితం-అర్ధచంద్రం-మండలకం-

వ్యాఘ్రపదం–రేఖాకృతి–శశప్లుతం–
ఉత్పలపత్రం– మయూరపదం

16. **దంతక్షతాలు** ... 71

గూఢకం–ఉచ్చూనకం–ప్రవాళమణి–
బిందువు– మణిమాల– గండకం–
వరాహచర్వితం

17. **యోని స్వరూపం** ... 73

18. **అంగుళీ ప్రవేశం** ... 76

19. **సంభోగాసనాలు** ... 78

ఉత్తాన–తిర్యక్–ఆసీనకం–ఉత్థిత–వ్యానత–
సాధారణ–స్వస్తిక–మండూకం–హనుపాదం–
పద్మాసనం–అర్ధపద్మాసనం–పిండితం–అర్ధ
పిండితం–జృంభితం–వేణు విదారం–ఇంద్రిణి–
సూచి–నాగరికం–గ్రామ్యం–కార్కటం–ప్రేంఖణం–
మర్కటకం–ఉద్భుగ్నం–ఆయతం–నాగపాశం–
సంపుటకం–పీడితం– ముద్గకం–పరావృతకం–
వేష్టితకం–బాడబకం–యుగ్మపాదం–లలితం–
మధురం–హరివిక్రమం–వ్యాయతం–అర్పితం–
దోల–విలంబితం–జానుకూర్పం–ధేనుకం–
వ్యాఘ్రస్కందం

20. **తాడనక్రీడలు** ... 87

శబ్దకర్తనం-ముష్టితాడనం-విద్ధకం
-ఆదీపితం-స్పృష్టకం-కంపితకం-సమాక్రమం-
బద్ధముష్టి-వేష్టితకం-కృతగ్రంధి- సమాకృష్టి

21. **విరుత భేదాలు** (కూతలు- ధ్వనులు) ... 89

స్తనితం- కూజితం-శ్వసితం-సీత్కారం-
ఫూత్కారం-హింకృతం-దూత్కృతం-

22. **చంద్రకళలు** ... 90

స్త్రీ కామంలో పున్నమి, అమావాస్యలు

23. **భిన్న దేశ స్త్రీలు** ... 92

మధ్యదేశ- లాటదేశ-సింధుదేశ-కురు,
మకుల-సింహళ-కాశ్మీర- జలంధర-
కేరళ,కోసల-కర్ణాటక-ద్రవిడ-వంగ,గౌడ-
నేపాల్, అస్సాం, చీనా-ఆంధ్ర-గుజరాత్

24. **ఏకాంతధర్మాలు** ... 95

భర్తను తిట్టే హక్కు-బూతుమాటలు

25. **పరదారాభిగమనం** ... 97

సులభ-ప్రయత్నసాధ్య-అసాధ్య-
దూతిక దూతీకృత్యం- స్వభార్య
రక్షణోపాయాలు.

పీఠిక

దాంపత్యంలో నాగరికమూ, అనాగరికమూ అంటూ ఉంటాయా? వెర్రిమాట!

పూర్వకాలంలో రిపుంజయుడనే మహారాజు మాహిష్మతి అనే నగరాన్ని పరిపాలిస్తూ ఉండేవాడు. అసలే అందగాడు; దానికి తగ్గట్టు కుబేరుడికున్నంత సంపద ఉంది; బుద్ధికి బృహస్పతి లాంటివాడు. శౌర్యంచెప్పనే అఖర్లేదు. ప్రజారంజకంగా పరిపాలిస్తూ వుండేవాడు.

అతని అందాన్ని, ప్రతాపాన్ని, సంపదల్ని చూస్తే ఎవరికైనా కన్ను కుడుతుంది. అందుకేనేమో నలుగురు రాచకన్నెలు అయన్ని చూసి ఒహటే మోహపడిపోయారు. కన్ను కుట్టి కన్నుకొట్టారో ఏమో ఆ నలుగురూ అ రాజుగారితో కలిసి ఉద్యానవనాలన్నీ విహరిస్తూ వచ్చారు. ఆ నలుగురు రాణులతోనూ రిపుంజయ మహారాజు కులాసాగా గడుపుతూ వారిలో వారికి ఏ విధమైన మచ్చరం రాకుండా చూసుకొనేవాడు. అందుకైనా కావచ్చు; ఇంకెందుకయినా కావచ్చు. ఆ నలుగురు రాణులూ అక్కచెల్లెళ్ళకన్నా ఐకమత్యంగా ఉండేవారు.

అలా ఐకమత్యంగానే ఆ నలుగురూ గర్భవతులయి రాజుగారిని నాలుగువైపులనుంచీ సంభ్రమాశ్చర్యాలతో ముంచెత్తి వేశారు. ఉప్పొంగిపోయి ఆ మహారాజు చొప్పన్న వేడుకల్ని ఏర్పాటుచేయించాడు. ఇక రాచకార్యాలన్నిట్నీ ఆ ముట్నుమంత్రిగారికే వొదిలేసి తన నల్గురుభార్యల్ని పట్టుకు కూర్చున్నాడు.

తొమ్మిది నెలలూ నిండేసరికి పెద్దభార్య కళావతీదేవి పండంటి కొడుకును కంది. ఆ వార్త ఊరంతా ప్రాకింది. విన్నవాళ్ళంతా ఆ ఊరికి ఆ ఒక్కడే మగబిడ్డ అయినట్లు ఉప్పొంగిపోయారు. మర్నాడు రెండవభార్య

ఇందుమతీదేవికూడా మగబిడ్డను కనేసింది. దానితో అందరి ఉత్సాహమూ రెండింతలయింది. ఆ మర్నాడు మూడవ భార్య రత్నావతీదేవి మగబిడ్డను గని ఉత్సాహాన్ని మూడింతలు చేసింది. నాల్గవరోజున నాల్గవ భార్య మాలాదేవి కూడా మగబిడ్డనే కని ఉత్సాహాన్ని నాల్గింతలు చేసింది. దానితో ఆదేశం నాలుగుదిక్కులూ ఆవేశంతో దద్దరిల్లాయి.

రాజుగారు రోజురోజుకూ పొంగిపోయాడు. ఊరంతా బాణాసంచాతో వెలిగిపోయింది. పండితులు శ్లోకాలే చదివారో, పామరులు నాట్యాలే చేశారో, నటులు నాటకాలే వేశారో—పానశాలలు, గానశాలలు, భామశాలలు పసందుచేశాయి.

ఆ నల్గురు పిల్లలూ తమ తలిదండ్రుల అందంతో పోటీపడ్డారు. అందుకే ఆ రాజు అజయుడూ, విజయుడూ, సూర్యుడూ, చంద్రుడూ అని ఆ నలుగురికీ నామకరణం చేశాడు.

తమ తల్లుల ఉన్నత ఉరోజాల మధ్య ఉయ్యాలలూగుతూ పెరిగి, అంతఃపురమంతా ప్రాకి, తమ తేజస్సూ, ఓజస్సూ అందరి కళ్ళల్లోపడేలా వెలుగొందారు.

పదిహేనేళ్ళు వచ్చేసరికి గొప్ప గొప్ప విద్వాంసుల్ని రప్పించి సమస్త శాస్త్రాలలోనూ వాళ్ళని నిష్ణాతుల్ని చేయించాడు రాజు. ఆన్వీక్షకి, వార్తా శాస్త్రం, నీతి శాస్త్రం, అర్ధ శాస్త్రం, ధనుర్విద్య, సేనా నాయకత్వం, సైనిక వ్యూహాలు, యుద్ధతంత్రం, దండనీతి, అశ్వారోహణ, గజారోహణ, రథారోహణాది విద్యలన్నీ వారు కుశాగ్రబుద్ధితో నేర్చారు. వ్యాయామంతో తమ శరీరాల్ని ఉక్కుముక్కలుగా చేసుకున్నారు.

వాళ్ళకి పదహారేళ్ళు నిండేసరికి రాకుమార్తెల ఆహ్వానపత్రాలు రావటం ప్రారంభించాయి. ఏ రాజకుమార్తో తన స్వయంవరానికి రమ్మని కబురంపుతుంది. మొదటి ఆహ్వానం స్వయంప్రభనుంచి వచ్చింది. ఆమె సౌందర్యఖని, సంగీత సాహిత్యాలలో మణి. రాజు సందేహంలో పడ్డాడు. తన కొడుకులు నలుగురూ సమవయస్కులు. ఎవరినిపంపాలి?

ఎవర్ని ఆమె వరించినా ముగ్గురు నిరాశాహతులు కాక తప్పదు.

అని ఆలోచించి ఈ ఆహ్వానాన్ని తిరస్కరించి తన నలుగురు కొడుకులకూ ఒకే ముహూర్తాన పెండ్లి జరిపించదలచాడు. అందుకే ఆయన చొప్పన్న దేశాల రాచకన్నెల ఫోటోలను తెప్పించి, వారి సౌష్టవాలను, సౌందర్యాన్ని బేరీజు వేశాడు. వారి గుణగణాలగురించి వాకబు చేయించాడు. చివరకు నలుగురు కన్నెల చిత్రాలను ఎన్నుకుని వాళ్ళను తనకు కోడళ్ళుగా చేసుకోవాలని నిర్ణయించాడు.

అందులో ఎవర్ని ఎవరికి భార్యగా చేయటమన్న ప్రశ్నవచ్చింది. ఒక్కొక్క ఆమె ఫోటోను తతిమ్మా నలుగురి ఫోటోలప్రక్కా ఒక్కొక్క సారి భార్యగా పెట్టి చూశాడు. అయినా నిర్ణయించలేకపోయాడు.

తిన్నగా పెద్ద భార్య దగ్గఱకు తీసికెడితే ఆమెకు నచ్చిన చిత్రం ఒకటి తీసుకుంది.

మిగిలిన మూడింటినీ రెండవభార్య దగ్గరికి తీసికెడితే నాల్గవ ఫోటో ఏదని అడిగింది.

పెద్ద భార్య కళావతి ఎంచుకుని తీసుకున్నదన్నాడు రాజు.

"అయితే ఈ ఫోటోలు నాకెందుకు? మీ పెద్దకొడుక్కే పెళ్ళి చేసుకోండి. నా కొడుక్కు పెళ్ళే అక్కర్లేదు" అన్నది. మొత్తం మీద మిగిలిన ముగ్గురు రాణులూ మూతిముడిచారు. అందరూ తాము చూడని కళావతి కోడలినే తమకొడుక్కి వధువుగా ఎంచుకొన్నారు.

దీనితో రాజుకు ప్రాణసంకటమయింది. కొడుకు పెళ్ళి పేరు చెప్పి భార్యల ఐకమత్యం నశించేలా కన్పించింది.

రాజు ఆలోచించి తన నలుగురి కొడుకుల్నీ పిలిచి దేశాటనంచెయ్యమన్నాడు. ఎవరికి తగిన కన్యను వారువరించి వివాహం చేసుకోమన్నాడు.

నాన్నగారి ఆజ్ఞను శిరసావహించి ఆ నలుగురు సోదరులూ గుఱ్ఱాల మీద దేశాటనం ప్రారంభించారు. కొంతకాలానికి చైత్రరథం అన్న నగరానికి చేరుకున్నారు.

అది చాలా అందమయిన ఊరు; ఎన్నెన్నో వింతలూ, విడ్డూరాలూ ఉన్నాయని విన్నారు. అందుకే ఉన్నారు.

అన్న ప్రయాణపు బడలికతో సత్రంలోనే ఉంటే ఊరుచూచివస్తామని ముగ్గురుతమ్ముళ్ళూ బయలుదేరారు.

సాయంత్రం అయింది. అయినా తమ్ముళ్ళు తిరిగి రాకపోయేసరికి అజయుడు తల్లడిల్లాడు. తెల్లవారితే రాకపోతారా—అనుకున్నాడు. తెల్లవారిందికాని వాళ్ళురాలేదు. ఆ మధ్యాహ్నందాకా చూశాడు. అయినా ప్రయోజనం లేదు. ఏదో కొంపమునిగిందని భావించి తానూ ఊళ్ళోకి బయలు దేరాడు. వీధి వీధినీ గాలించాడు. సందు సందునా వెతికాడు. ఎక్కడా తమ్ముళ్ళు కనబడలేదు.

కాని ఒక మహాభవనం కనిపించింది. ఆ భవన నిర్మాణ కౌశలాన్ని మెచ్చుకుంటూ క్షణం గుమ్మంకేసి చూశాడు. చలువరాతి మీద బంగారపు అక్షరాలతో ఒక ప్రకటన కనిపించింది.

అయిదే అయిదు
శాస్త్రీయమైన ప్రశ్నలు
తగు సమాధానం చెపితివో
రాకుమారి రత్నపదిక నీ చరణదాసి
నీ సమాధానాలు సరియైనవి కావో
నీ వామెకు తోటమాలివి

—రాకుమారి రత్నపదిక.

ఈ ప్రకటన చూసేసరికి అజయుడాశ్చర్య పోయాడు. అయిదే అయిదు శాస్త్రీయమయిన ప్రశ్నలా? వాటికి సరియైన సమాధానం చెప్పగల వాళ్ళే లేరా?—నా తమ్ముళ్ళుగాని ఈ వ్యవహారంలో చిక్కుకోలేదుగదా! ఏమో! —ఎవరు చెప్పగలరు?

రత్నపదిక చాలా అందగత్తె. బాగా చదువుకుంది. మంచి యవ్వనంలో ఉంది. ఆమె తండ్రి చనిపోతూ ఆమెకీ రాజ్యాన్ని యిచ్చి వెళ్ళి

పోయాడు. మంత్రుల సాయంతో ఆమె ఈ రాజ్యాన్ని పాలిస్తోంది. చదువుకున్న ఆడదానికి భర్త దొరకటమే కష్టం. అందులో తెలివైనదంటే మరీని. ఆమె ఈ ప్రకటన చేశాక చాలా మంది ఆశపడ్డారు. పడ్డవాళ్ళందరూ ఆమె ఉద్యానవనంలో ఊడిగం చేస్తూనే ఉన్నారు " నువ్వొక్కడివే తక్కువ బాబూ!" అన్నాడు ద్వారపాలకుడు. "నిన్ననే నీలాంటి ముగ్గురు కుర్రాళ్ళు ఆమె కొలువులో కొత్తగా చేరారు. నాకయినా జీతం ఉంది. వాళ్ళకదీ లేదు." అన్నాడు ద్వారపాలకుడు. ఇకనేం-- తన తమ్ముళ్లు ముగ్గురూ తోటమాలులయి పోయారేమో అనిపించింది.

అలా కావటానికి వీల్లేదే! వాళ్ళకి సమస్త శాస్త్రాలు వచ్చుగదా! ఆ యువతి శాస్త్ర సంబంధమయిన ప్రశ్నలే అడుగుతా నంది గాని ఏకట ప్రశ్నలడుగుతానని అనలేదు గదా!

అడిగితే శాస్త్రసంబంధమయిన ఏ ప్రశ్నకయినా తన తమ్ముళ్ళు సమాధానాలు చెప్పగలరు. కనుక తన తమ్ముళ్ళు కీదుర్గతిపట్టదు.

"నిన్నటి కుర్రాళ్ళు అచ్చు నీలాగే ఉన్నారు బాబూ!" అన్నాడు ద్వారపాలకుడు. "ముత్యంగా ముగ్గురు!"

ఇక సందేహం లేదు. తన తమ్ముళ్ళే. తన తమ్ముళ్ళు జవాబు చెప్పలేని ప్రశ్నలు తానుమాత్రం చెప్పగలడా? వాళ్ళకన్న తానేమి ఎక్కువ చదువుకున్నాడు?

ఆమె యువతి; పెళ్ళికి సిద్ధంగా ఉంది; వరునికోసం అన్వేషణలో ఉంది. ఏ శాస్త్రంలో ఆలోచిస్తుంది ? కామశాస్త్రమయి ఉండాలి. ఆ శాస్త్రాన్ని తన తమ్ముళ్ళు చదువుకోలేదు. తానే ఒకసారి ఎందుకోచదివాడు. గురువులు నలుగురికీ కామసూత్రాలను మాత్రమే చెప్పారు. అదయినా వాత్స్యాయన మహర్షి వ్రాసింది. తానొక్కడే "నాగరసర్వస్వ" మనే గ్రంథాన్ని అద నం గా చదివాడు. అది పద్మశ్రీ వ్రాసింది. ఈ గ్రంథం అంత ముఖ్యంకాదని తమ గురుపాదులు భావించారోఏమో! ఇంతకీ తమ్ముళ్ళను విడిచి తను వెళ్ళిపోవటం మంచిదా? కౌటిల్యుని అర్థశాస్త్రం

మైనపుముద్ద ఉంచి తెచ్చింది మరోపరిచారిక. ఆ ముద్దపై అయిదు నక్షత్రాలున్నాయి. దాని చుట్టూ ఎర్రదారం ఉంది.

ఇది పోటలీ ప్రశ్న.

మదనాసంగతః సిక్థః
సంరాగోరక్త వేష్టనమ్
పంచబాణ క్షతత్వేతు
పంచాంగుళి నఖక్షతిః

తానెన్నడూ పురుష సంపర్కం ఎరుగని ముద్దరాలినని చెప్పుటకు మైనం; నీయందు అనురాగం ఉందనటానికి ఎర్రనిదారం; మన్మథుని అయిదు బాణాలూ నా గుండెల్ని గుచ్చుతున్నా యనటానికి నక్షత్రాలు సంకేతాలు.

చిన్న గుడ్డపీలికను తీసుకుని. దానికి చిల్లులు పొడిచి ఆమైనం ముద్ద చుట్టూకప్పాడు అజయుడు.

స్మరణోద్భిన్నదేహత్వే
సచ్ఛిద్రవం వస్త్ర ముత్తమం..

అని శాస్త్రం. నా శరీరం.మన్మథుని బాణాలతో తూట్లుపడ్డదిసుమా! అని చెప్పటానికి చిల్లులు పడ్డగుడ్డ సంకేతం.

ఆ పరిచారిక వెళ్ళిపోయింది.

మరో పరిచారిక మరో పళ్ళెంతో ప్రత్యక్షమయింది. ఈ సారి ఈ పళ్ళెంలో చదరంగా చుట్టిన తమలపాకులున్నాయి. దానికి నాలుగు మూలలా నాలుగు లవంగమొగ్గలు గుచ్చిఉన్నాయి. దీని అర్థమేమిటి?

'పర్యంక స్సంగమాశయాః'

అని శాస్త్రం. ఈ చుట్టిన తాంబూలం మంచంలా ఉంది. ఈ నాలుగు లవంగాలు దాని కోళ్ళు.

ఆమెకు తనతో మంచంమీద పవళించాలని కోరిక ఉన్నదన్నమాట!

సరే అనుకుని ఇంత మంచిగంధం తీసి ఆ తాంబూలానికి అం

టించి లోపలికి పట్టుకెళ్ళు మన్నాడు. పరిమళ భరితమయిన నా శరీరాన్ని నీ మంచంపై వ్రాలనివ్వమని అడిగినట్లయింది.

దీనితో అతడామె అయిదు ప్రశ్నలకూ శాస్త్రి రీత్యా సమాధానాలు చెప్పేశాడు. అయినా ఆవిడ రాలేదు.

"ఎడమ చేతి బొటనవ్రేలి చివరరేఖ" అని కాగితం పంపింది.

ఎడమ చెయ్యి శుక్లపక్షం; కుడిచెయ్యి కృష్ణపక్షం. శుక్లావామ కరోజ్ఞేయం, అసితేదక్షిణం కరః - అంటే ఇదే. శుక్ల పక్ష పున్నమినాడు రమ్మంటున్నది. ఒక్కొక్క వ్రేలికి మూడేసి రేఖల చొప్పున మొత్తం 15 రేఖలున్నాయి. చిటికిన వ్రేలు నుంచి కదా లెఖపెట్టాలి.

వీల్లేదు. ఇవాళ శుద్ధ విదియ. తానిప్పుడు ఈమెను గెలుచుకున్నాడు. అతనిష్టమేగాని ఆమె యిష్టం లేదు. తాను తోటమాలి కావలిసిందిపోయి ఆమె తనకు చరణదాసి అయింది కదా!

ఆ కాగితం మీదనే 'ఎడమచేతి చిటికిన వ్రేలి నడిమిరేఖ' అని వ్రాసి పంపాడు.

రాకుమారి రానే వచ్చింది. ఆమె చేతిలోని పూలమాల అతనికంఠాన్ని అలంకరించింది. ఆ విధంగా వారిద్దరికీ గాంధర్వ వివాహం జరిగింది.

రత్నపదిక మనే సామ్రాజ్యానికి అతగాడు పట్టాభిషిక్తుడు కాగానే తన ముగ్గురు తమ్ముళ్ళనీ విముక్తుల్ని చేసి ఆమెకు పరిచయం చేశాడు. ఆమెకు ముగ్గురు చెల్లెళ్ళున్నారు. ఆ ముగ్గురికీ తన ముగ్గురు చెల్లెళ్ళనూ యిచ్చి ఆమె వైభవోపేతంగా వివాహం జరిపించింది.

ఇంతకీ ఇది ఎందుకు చెప్పాననంటే, చదువుకున్నా, చదువుకోకపోయినా, స్త్రీలు కుసుమ కోమలులు. మనస్సు విప్పి మగవాడికి చెప్పలేరు. మోటుమాటలతో మగవాడు చెపితే సహించలేరు. అతి సున్నితమయిన సంకేతాలతో వారు నర్మగర్భంగా మాట్లాడటానికి యిష్టపడతారు. ఈ పరిభాష తెలియనివాడు సరసుడు కాడు. స్త్రీ హృదయాన్ని గ్రహించలేనివాడు రసజ్ఞుడుకాడు. ఉభయులకూ ఒకరి యందొకరికి శ్రద్ధాసక్తు

లుండాలి. ప్రేమతత్పరత ఉండాలి.

సమిష్టి కుటుంబంలో భార్యాభర్తలకు స్వేచ్ఛ ఉండదు. అంతా దొంగతనమే. అందుకే ఈ సంకేతభాష బాగా ఉపయోగ పడుతుంది. ప్రేయసీ ప్రియులు మాట్లాడు కోవటానికి కూడా ఈ షార్ట్‌హాండ్ నేర్చు కోవటం అవసరం.

పదకొండవ శతాబ్దంలో 'పద్మశ్రీ' అను పేరుగల బౌద్ధ బిక్షువు ఈ గ్రంధాన్ని వ్రాశాడు. సంస్కృతంలో ఉన్న ఈ గ్రంధాన్ని యధాశక్తి మీ ముందుంచుతున్నాను. నాగరికమయిన ప్రేమతో నారీ హృదయాలను దోచుకొమ్మని మన్మధుడుచేసే ధనుష్టంకారాలను వినిపిస్తున్నాను.

ఆసీద్బ్రహ్మకవే కలాగ్రనిలయో
యో వాసుదేవః కృతీ
తస్యః స్నేహవశా చ్చిరంప్రతి ముహ్యా
స్సం ప్రేరణాత్ సాంప్రతం
దీ పైయం రతి శాస్త్ర దీపకళికా
పద్మశ్రియా ధీమతా
హృద్యార్థాన్ ప్రకటే కరోతు
జగతాం సంప్రీత్య హార్దుత్తమః

—రాంపా

మార్చి 1984

మంగళాచరణం

ఎవ్వని అనుగ్రహం వల్ల, మదవతీ మనోహారీ అయిన యువతి తనంత తానై పతీపరిష్వంగాన్ని చేసి తానానందిస్తూ, అతన్ని ఆనందింప చేస్తున్నదో ఆ మన్మధునికి నమస్కారం.

శాస్త్ర ప్రయోజనం

ఇది కేవలం కామశాస్త్రం కాదు. ధర్మాన్నితప్పి కామం ఉండ కూడదు. ఉంటే అది అధర్మమవుతుంది! అర్థాన్ని తప్పి కామం ఉండ కూడదు. ఉంటే అది అనర్థ మవుతుంది. ధర్మార్థకామాలు మూడూ పురుషార్థాలు. ఇవి అన్నిటా ఏకమయ్యే ఉంటాయి. వాటిల్లో మనిషి ఏ సంయమంతో వర్తించాలో తెలియజెప్పేది మోక్షం. కనుక మోక్షం కూడా పురుషార్థమే అయింది. మోక్షకాములయిన వారు సేవించవలసిన కామ విధులను కామశాస్త్రం పేర్కొంటున్నది.

అయితే ప్రాణి సహజమయిన కామాన్ని నేర్పటానికి ఒక శాస్త్రమంటూ అవసరమా?

జంతువులకు ఉన్నట్లే మనుష్యులకు కూడా కామోద్రేకం ఉంది. ఆ ఉద్రేకం వచ్చినపుడు, అదే ఉద్రేకం గల ఆవును మందలో వసిగట్టి ఆంబోతు చటుక్కున దూకుతుంది. అది కూడా తనకు తగ్గ లాలనా పాలనా చూపిస్తుంది. పశువులకు లేనిదీ, మనుష్యులకు ఉన్నదీ ఒక్కటే. ఏ స్త్రీమనసు పోకుండా మగవాడికి తన శరీరాన్ని అప్పగించలేదు. కూడూ, గుడ్డా, నీడా యిస్తున్నందుకుగాను భర్తకు శరీరాన్ని అప్పగించినా ఆరకం సంసార జీవితం యాంత్రికమే అవుతోంది. అలా తన స్త్రీనయినా మగ వాడు అనుభవించటంలో ఆనందం పొందలేకపోతున్నాడు. అందుకే ప్రకృతి అయిన స్త్రీ పురుషసంపర్కానికి బదులు వాళ్ళిద్దరూ వికృతి అయిన హస్త ప్రయోగాదుల్లో ఆనందించటం ప్రారంభిస్తున్నారు.

ఆ దురవస్థ తొలగి ఆలుమగలు ప్రేయసీ ప్రియులల్లా జీవితాంతం ఉత్కంఠతతో పెనవేసుకు జీవించాలంటే చిత్రవిచిత్ర రతివిధానాలు తెలి

యాలి; పరస్పరోపచార విధానాలూ తెలియాలి. రతి అనంతరం ఎవరికయినా విరక్తి కలుగుతుంది. దానిని జయించే ఉపాయాలు తెలియాలి. రతి బొత్తిగా రెండు నిముషాల పనికాకూడదు. పట్టరాని ఉద్వేగమూ, ఊపు, స్కలనములతో రతి ముగిసిపోతే ఆ స్త్రీకి అసహ్యమేగాని ఆనందం కలగదు.

ఆమెను రంజించటం నేర్వాలి. మంచి మాటలతో ఆమె మనస్సును పులకింతలు పెట్టాలి. మంచి చేతలతో ఆమె శరీరానికి గిలిగింతలుపెట్టాలి. అంగప్రవేశానికి ముందు రెండుగంటలయినా ఆలింగన, చుంబన, చూషణాది విశేషాలతో ఆమె శరీరం, మనస్సూ మత్తిల్లేలా చేసుకోవాలి- అంటే అందుకు ప్రణయకళా నైపుణ్యం అవసరమన్నమాట! దానికి అనుభవ జ్ఞానం కావాలి. అది శాస్త్రిగ్రంధాలనుంచే లభిస్తుంది. అందుకే కామశాస్త్రాలను చదవవలసిన అవసరం ఉంది.

తనవలె మదనతాపంతో విరహపడుతున్న పడతిని నైపుణ్యంతో ఆమె మనశ్శరీరాలకు తృప్తి కలిగేలా పురుషుడు రమించినప్పుడే ఆమె అనురాగవతి అవుతుంది. అతని చరణదాసి అవుతుంది. అతని కౌగిలియే ఆమెకు స్వర్గమవుతుంది. అనునిత్యమూ ఆమె అతన్ని ఆరాధిస్తుంది. అలా మదవతిచే ఆరాధింపబడేవాడి జీవితమే ధన్యమవుతుంది.

కామార్తాం స్వయ మాయతాం
యోనభుంక్తే నితంబినీం
సొవశ్యం నరకం యాతి
తన్ని శ్వాసహతో నరః

కామంతో బాధపడుతున్న యువతి పరాయిదయినా ఆమెను అలరించి ఆనందింపజేసిన పురుషునికి పుణ్యమేగాని పాపంలేదని మన ధర్మశాస్త్రాలు చెపుతున్నాయి. పర స్త్రీ కదా అని కోరిన స్త్రీని కలియటానికి తిరస్కరించే పురుషుడు నరకానికే పోతాడు. ఆమె నిట్టూర్పులే అతన్ని చంపేస్తాయి అని మహాభారతం చెపుతున్నది. కనుక కోరివచ్చిన ఏ స్త్రీనీ పురుషుడు తిరస్కరించకూడదని గ్రహించండి.

రతిలో ఆవేశమేగాని ఆనందం ఉండదు. అది బాహ్యరతి అని చెప్పబడే శృంగార కలాపాలలోనే లభిస్తుంది. కనుక తనలో ఎంతకామోద్రేకం విజృంభిస్తున్నా లెక్కచేయక తెలివిగా అణచుకొని ఆమెలో కామాన్ని ప్రేరేపించి, పెంపొందించి, వివశురాలిని చేయగల గొప్ప శిల్పికే దేహావసానం లో ఉత్తమలోకాలు లభిస్తాయని పెద్దలన్నారు. 'పరోపకారార్థ మిదం శరీరమ్' అని యిందుకే అన్నారులా వుంది. సాహిత్యంలో చెప్పబడే 'నవ నవోన్మేషశాలినీ ప్రజ్ఞా ప్రతిభా' అన్న నిర్వచనం కూడా దాంపత్యంలో వర్తిస్తుంది. నలభయ్యేళ్ళు భార్యతో ప్రతిరోజూ రతి జరిపినా ఆ కొత్త దనాన్నీ మాధుర్యాన్నీ రవంతయినా పోగొట్టుకోని మెళుకువ (ఉన్మేష) గలతనమే ప్రజ్ఞకదా! దానినే ప్రతిభ అంటాము.

భార్య దగ్గరసరే. వలచి వచ్చిన వనిత ఉంటుంది. ఆమెను చూచేసరికే లాలస పెరుగుతుంది. అయినా కామార్తుడయిన పురుషుడు తొందర పడకుండా కామాన్ని అణచుకొని, నిష్కామునివలె వ్యవహరించి ఆమెను బాహ్యరతులందు ముంచెత్తి, అలసిసొలసిన దశలో రమించేందుకు నిగ్రహం కావాలికదా! దానిని గ్రంథాలద్వారా సాధించవలసిందే. ఇక పర స్పరాంగ ప్రవేశం చేసుకున్నాక రతి కోసం తొందరపడే ఆముద్దరాలిని ముద్దులతో ముంచెత్తుతూ అతి నిగ్రహంతో అరగంటవరకయినా రమించే నేర్పూ, ఓర్పూ సాధించాలి. ఇది అదృష్టమే. అందునా నూతన స్త్రీ దగ్గర కష్టసాధ్యమే. అరగంటనుంచి రెండుగంటలవరకూ రతి చేయగల వాళ్ళు న్నారు. ఎద్దుమొద్దు స్వరూపాలలా వ్యవహరించి తమ యిల్లాళ్ళను సైతం పరాధీనం చేసుకున్నవాళ్ళూ ఉన్నారు.

కామశాస్త్రాన్ని చక్కగా అధ్యయనం చేసి, ఆచరించి చూపించిన ప్రియుడికి తన సమస్త ధనధాన్యాలను అర్పించి, ప్రాణాలను సైతంలెక్క చేయక, పాదాక్రాంతులయిన స్త్రీలున్నారు. సంతానార్థులయిన స్త్రీలుకోరిన విధంగా కొడుకునే, కూతురునే పొందగలిగారు.

ధర్మమూ, అర్థమూ, కామమూ అను మూడు పురుషార్థాలే లోక

కళ్యాణానికి దోహదం చేస్తాయి. అందులో కామం వల్లనే ధర్మార్థాలు రెండూ వర్ధిల్ల గలవని ధర్మ, అర్థశాస్త్ర వేత్తలు అంగీకరించారు. మోక్ష గామి వల్ల ఈ లోకం నశిస్తుందేగాని వృద్ధిచెందదు. శరీరానికి వేదన, మనస్సుకు నిర్వేదంలేని స్థితియే మోక్షమని కొందరంటున్నారు. అదే నిజ మయి నట్లయితే కామాన్ని సలక్షణంగా అనుభవించటానికి మోక్షమే ముఖ్య సాధన మవుతుంది. ఇందులో పరోపకారం ఉంది. 'పరోపకారాయపుణ్యాయ, పాపాయ పరపీడనమ్' అని గ్రహించండి. కామార్తితో స్త్రీని పరితపించ కుండా చేసి పుణ్యం కట్టుకోండి; మదనార్తితో ఆమె పీడింప బడేలా రతి మధ్యలో విడిచి పాపం తెచ్చుకోకండి. శీఘ్రస్కలనం, నపుంసకత్వం వంటివి పరపీడనం కలిగిస్తాయి సుమా!

'ఇంతచెపుతున్నావు సన్యాసీ! నువ్వు బౌద్ధుడవుకదా! కాషాయ వస్త్రాలు కట్టుకున్న నీకు కామశాస్త్రాలు దేనికి? - అని సందేహించకు.

'ధర్మార్థ కామాలు మూడూ లోకోపకారులు; లోకాపకారులుకావు. విద్వాంసులు లోకకళ్యాణం కోసమే జీవిస్తారు. కనుక ఈ కామశాస్త్రాన్నిలోక కళ్యాణంకోసమే నేను అందిస్తున్నాను. దీని వల్ల కలిగే కీర్తిగాని, అప కీర్తిగాని నాకు అంటవు. అదంతా ఆలోచించినమీదటనే నేను ఘంటంపట్టాను.

'లోకంలో ప్రాణులకు ఎవరివల్ల ఏమాత్రం ఉపకారం జరిగినా ఆనందిచేవాణ్ణి నేను. ఎవరికి ఎవరి వల్ల ఏ మాత్రం అపకారం జరిగినా క్షోభించే స్వభావం గలవాడిని నేను. నా యొక్క సుఖదుఃఖాలు లోకంలోని ప్రాణవర్గ మందు నిహితమై ఉన్నాయి.

'భార్యను భర్తా, భర్తను భార్యా ఉపచరించి, రమించే విధానాలను నేను తెలియజెప్పటం ద్వారా దాంపత్యలోకానికి సుఖాన్ని కలిగిస్తున్నానేగాని, దుఃఖాన్ని కలిగించటం లేదు. కనుకనే అవి నాకూ నామతానికి విరుద్ధ మయినవికాదు.

—పద్మశ్రీ

1

అలంకరణ అవసరం

స్నేహానికయినా, కామానికయినా పరస్పర ఆకర్షణ అవసరం ఎవరెవరికి ఎందుకు నచ్చుతారో చెప్పలేం. ఎవరి ప్రేమలు ఎందువల్ల పెనవేసుకు పోతాయో మనకు అర్థం కాదు.

ఏది ఏమయినా ఆకర్షణ కలగటానికి ముందుగానే మనలో సుముఖత కలుగుతుంది. ఒకరిని ఎందుకు అభిమానిస్తామో, ఒకరిని ఎందుకు అకారణంగా ద్వేషిస్తామో తెలియదు. తెలియదంటే ఆ వ్యక్తి యందు మనకు సుముఖత్వం లేదని అర్థం. అనగా తగినంత ఆకర్షణ కలగలేదన్ని కదా! వికర్షణ కలిగితే ద్వేషిస్తాం. ఆకర్షణ కలిగితే చేరపోతాం. తటస్థభావం కలిగితే ముభావంగా ఉంటాం. ఈ రకంగా ముభావంగా ఉండేవాళ్ళని ఆకర్షించటం కోసమే వేషభాషలు బాగా తోడ్పడతాయి.

కొబ్బరికాయను పగలగొడితేగాని అమృతోపమానమయిన కొబ్బరి నీరు లభించదు. ఆ సంగతి మన అందరికీ తెలుసు. ఒక్కొక్క వ్యక్తి ఎంతో అసహ్యంగా, మురికిగా ఉంటుంది. ఆమె హృదయంలో పవిత్రత, ప్రేమ పొదుకొని ఉంటాయి. వాటిని చేరుకోవటానికి మనకు ఆమెలో కనిపించే అసహ్యమూ, మురికీ అడ్డం వస్తాయి.

స్త్రీ పురుషుల స్వభావ ప్రకృతులు వేరు. అందమయిన స్త్రీని చూడగానే మగవాడి హృదయం చలిస్తుంది. అతనిలో కామం బుస కొడుతుంది. ఆమె పొందుకోసం తహతహ పెరిగిపోతుంది. కామోద్రేకంతో అతని శరీరం మత్తిల్లుతుంది- అలా ఏం కాకపోతే వాడు పురుషుడే కాదు. నాగరికుడయిన పురుషుడు అందగత్తెను చూసి మర్యాదకు తలవంచుకున్నాడన్నా ఆమె సౌందర్యవతి అనే అర్థం. కొంతమంది దొంగచూపులు

చూస్తారు. దేనికిదంతా? మనస్సు చలించటంవల్లనేకదా!

మగవాడి అందాన్ని చూసి ఆడదానికి సుముఖత ఏర్పడుతుంది. అతన్ని పలకరించాలనీ, ఏదేదో లోకాభిరామాయణం మాట్లాడుకోవాలనీ అనుకుంటుంది. ఆమె శరీరం మన్మథ తాపంతో దహించుకుపోదు. ఆమెలో కామం బుసకొట్టదు; అతని పొందుకోసం ఏ మాత్రం తహతహ లాడదు. కామోద్రేకంతో మత్తిల్లిపోదు. ప్రసన్న దృక్కులతో చూస్తుంది. మర్యాదకు తలవొంచుకోవచ్చు; చూడనట్లు నటించవచ్చు. కాని వికసించిన ఆమె కళ్లూ ఉప్పొంగే స్తనాలు చలించిన ఆమె మనస్సును తెలియజేస్తాయి. అదే ప్రసన్నత అంటే. అది అలంకరణవల్లనే లభించింది. అదే ఆకర్షణకు హేతువయింది.

అందుకే ఆడవాళ్ళూ, మగాళ్ళూ ఒకరినొకరు ఆకర్షించటంకోసమే అందంగా తయారుకావాలని చెప్పటం!

పురుషుని కామ ప్రచోదకత్వమే స్త్రీలో కామాన్ని సృష్టించి,సుఖింప జేస్తుంది. అందుకే ముఖ్యంగా స్త్రీలు ఎక్కువ ఆకర్షణీయంగా అలం కరించుకోవాలని చెప్పటం. మగవాడు మోజుపడాలి; మోహపడాలి. స్త్రీ తన కోరికను ఎన్నడూ నోరు విప్పిచెప్పుకోదు! ఆపాటి అణచుకోగలశక్తి ఆమెలో ఉంది. మగవాడే తనతో తనకోరికను చెప్పుకోవాలి. అలా చెప్పుకొనేటట్లు చేసుకోవటానికే యిన్నిరకాల ఆకర్షణలు, అలంకరణలు! చీరకట్టు, బొట్టు, జుట్టు ముడికట్టు, నడకలో హొయలు మాటల్లో నర్మగర్భత, చూపుల్లో చంచలత్వం, – ఇవన్నీ అనుభవించే వారికేగాక, చూచే వారికి కూడా సంతోషం కలిగిస్తాయి. ఎవరు సంతోషాన్ని కలిగిస్తారో వారు సుఖిస్తారు. స్త్రీ అయినా, పురుషుడయినా అంతే.

ఈ సత్యాన్ని నాగరిక స్త్రీలేకాదు; పల్లెటూరి స్త్రీలు సైతం గ్రహిం చారు. ఎంతకాముకుడయినా దుర్వాసనకొట్టే స్త్రీ శరీరాన్ని అనుభ వించ లేడు గదా! ఎంత మేనరికమయినా కుళ్లుకంపుకొట్టే భర్త ఒడిలో తల పెట్టుకు పడుకోలేదు గదా!

స్త్రీల స్నేహాన్ని యిట్టే సాధించే వాళ్ళున్నారు. వాళ్ళకీ ఈ అలంకరణ రహస్యం తెలుసు. ముందుగా ఆకర్షిస్తారు. ఆ తర్వాత స్తుతిస్తారు; ఆ తరువాత చిన్న చిన్న బహుమతులతో అలరిస్తారు. ఆ తరువాత అంకస్థలంపై చేర్చుకుని కొంగుముడీ, రవికముడీ విప్పుతారు. వాళ్లకు ఆ విద్య తెలుసు. అదే మురికిగా అనాగరికంగా, మోటుగా మాట్లాడేవాళ్ళకీ, ప్రవర్తించేవాళ్ళకీ, మురికి గుడ్డలతో కంపుకొడుతున్న వాళ్ళకీ సాధ్యమవుతుందా?

ఈ విషయంలో ఆడవాళ్లను చూసి ప్రతీ మగాడూ నేర్చుకోవలసిందే పువ్వులు, మంచిగంధం, తాంబూలం, రంగు రంగులబట్టలు, లత్తుక, కాటుక, కేశాలంకరణ, గోళ్ళకీ పెదవులకీ రంగులు – సీతాకోకచిలుకలవలె ఎంత అందంగా, ఆకర్షణీయంగా తయారవుతారో!

స్నానం చేసి, పల్చని తడిబట్టలతో శిల్పసౌందర్యాన్ని మరిపించేలా నిలచిన స్త్రీ ఎంతటి జడున్నైనా చలింపచేస్తుందికదా!

వస్త్రధారణ :

పగలు రంగు రంగుల వస్త్రాలను ధరించే స్త్రీయే రాత్రివేళ తెల్ల చీర కడుతుంది. మగవాడు మడుగుధోవతులు కడితేనే బావుంటాడు. పగలు రంగురంగులపూలు తురిమిన పడతి రాత్రివేళ తెల్లనిపువ్వుల్ని (మల్లెలు, జాజులు వగైరా) అర్ధ చంద్రాకృతిలో ముడిచి నల్లని కేశపాశాలకు నిగ నిగలు తెస్తుంది. గులాబీలను నీళ్ళల్లో నానవేసి, సాయంత్రం స్నానం చేస్తే వారి శరీరాలు ఆ పరిమళంలో గుభాళించవా? ఒకరి శరీరాన్నిఒకరు విడిచిపెట్టగలరా? సబ్బుతో తోమిన శరీరాలు చెమటకుదూరమై, ముత్యాల జల్లుల్ని అలరించునట్లు అత్తరు, పన్నీరులతో ముంచెత్తుకొంటే ఆ శోభనపు గదికన్నా స్వర్గం ఉందా? ఏరీ ఆ మగాళ్ళు? ఎక్కడా కనబడదేమి ఆసరసం? ఏ యింట్లో ఈ రోజు అత్తర్వు, పన్నీరు వాడుతున్నారు? ఏ యింట్లో భార్యాభర్తలు నగ్నంగా ఏకకాలంలో తొట్టిస్నానాలుచేస్తూ, చెలగాటాలాడుతున్నారు? ఏ యింట్లో స్త్రీలు రాత్రివేళ పలచని వస్త్రాలను

ధరించి, వాటి అల్పమైన పొరలనుంచి తమస్తన సౌందర్యం పొడుచుకు వచ్చేలా భర్తముందు ప్రదర్శిస్తున్నారు? ఏ యింట్లో నిలువుటద్దాలముందు విద్యుత్కాంతి వెలుగుల్లో ఆలుమగలు కౌగలించుకుని, నునుసిగ్గుతో ఒకరిలోకొకరు చొచ్చుకుపోతున్నారు? అది అనాగరిక కాలమా? ఓహో నాగరికులారా! చీకట్లో గబగబా చీరయెత్తి, ఒక్కముద్దుఅయినా లేకుండా, రెండు మూడు గుద్దులతో అవగొట్టి గుర్రుకొట్టి నిద్రపోతున్న మీ ప్రవృత్తి నాగరికమా?

అందుకే చెప్పుతున్నాను. ఉన్నంతలో సుఖంగా బ్రతకటం నేర్పుతున్నాను.

కాలానుగుణమైన వస్త్రాలను ధరించండి, వేసవియందు తాపం ఎక్కువగా ఉంటుంది, చెమట ఎక్కువగా పడుతుంది. వంటికి మంచి గంధం, చందనం రాసుకోండి. ఆర్గండీచీరలు, పంచెలూ కట్టుకోండి. గ్లాస్కోలాల్చీలుమంచివి. అమెరికన్ జార్జెట్‌లు స్త్రీలకు శ్రేష్ఠమయినవి. రాత్రివేళ యువతీ యువకులంతా ఏ కాలంలో నయినా వీటిని ధరిస్తేనే బాగుంటుంది. వర్షాకాలంలో రతి అనంతరం స్వెట్టర్లు వేసుకోకండి. సహజంగా ఉండేచలి మిమ్మల్ని ఒకరినొకరికి హత్తుకుని, మత్తిల్లేలా చేస్తుంది. మరీ చలికాలంలో దుప్పట్లు కప్పుకుంటే చాలు.

అలంకరించుకోవటం చేతకానిది ఆడదేకాదు. ఇప్పుడు నాగరికత పేర ఆడవాళ్ళు కొజ్జాల్లాగ, మగరాయుళ్ళలాగా తయారయి తమ ఆకర్షణని పోగొట్టుకొంటున్నారు. గాజులు తొడుక్కోవటానికీ, పువ్వులు పెట్టుకోవటానికీ, నగలు ధరించటానికీ, కాటుక పెట్టుకోవటానికీ తిరస్కరిస్తున్నారు. కలిగి దరిద్రం అన్నట్లు భర్త ఉన్నా వైధవ్యం అనుభవిస్తున్నారు. వాళ్ళ ముఖాలను చూస్తేనే అసహ్యం వేస్తుంది. రత్నహారాలు కంఠసీమల్ని, కరకంకణాలు కరయుగ్మాల్ని అలంకరించలేకపోవచ్చు. పేదరికం అట్టిది. ఏమంత సంపదలున్నాయని గోండులూ, భిల్లులూ పూసల్ని, గురువిందల్ని ధరిస్తున్నారు? అలంకరణ మానవుని కళాసంపద! ఉన్నంతలో అలంక

రించుకోవటం చేతకాని స్త్రీ కళాదృష్టిలేని దౌర్భాగ్యురాలు! అందుకేవాళ్ళ భర్తలు వాళ్ళని రతిసమయంలో శీఘ్రస్కలనంతో తృణీకరిస్తున్నారు.

ఆడపక్షులు, జంతువులు రతిని ఆపేక్షించే సమయంలో పునుగు, జవ్వాజి, కస్తూరి వంటి సుగంధద్రవ్యాలను వెదజల్లటం లేదా? కలకూజితాలను వినిపించటంలేదా? నృత్యం చేయటంలేదా? కనీసం జంతువులపాటి జ్ఞానమయినా బుద్ధిగల మనిషికి ఉండనక్కర్లేదా?

మనుష్యులం మనం. మన కామం మనస్సును ఆశ్రయించి ఉంయుంది. ఒక్కో స్త్రీని చూసి పురుషుడు, ఒక్కో పురుషుణ్ణి చూసి స్త్రీ మనసు పడతారు. మనస్కరించినప్పుడే రమిస్తారు. మనసిచ్చి పుచ్చుకోవటమే ప్రేమ. అందుకే మహారంగా అలంకరించుకోవాలని అంటున్నాము. పుసుకులోడుతూ, పాచినోటితో, బుట్టతలతో, మురికిబట్టలతో ఉన్న మగువను చూసి మన్మధ తాపాన్ని పొందే మూర్ఖుడున్నాడా? అలాగే జుగుప్సావహంగా ఉన్నవాణ్ణి, కౄరుణ్ణి, అసహ్యంగా మాట్లాడేవాణ్ణి ప్రేమించిన ఆడది ఉందా?

అంగరాగాలు

స్త్రీలకు శరీరం పసుపు కలిపిన సున్నిపిండితో తోమినప్పుడు ముఖం మీద పెరిగే నూనూగు మీసాలు తొలగిపోతాయి. సూక్ష్మక్రిములు నశిస్తాయి. మురికి తొలగిపోతుంది. పచ్చగా మిసమిసలాడుతూ కనిపిస్తారు స్త్రీలు. జుత్తుకు సాంబ్రాణి పొగవేస్తే ఘుమఘుమలాడుతుంది. కాళ్ళకు పారాణి, చేతులకు గోరింటాకురంగు, పెదవులకురంగు, కనుబొమలకు నీలి ఛాయలు తీర్చిదిద్దిన కుంకుమబొట్టు, చీరకు జోడయిన రవికరంగు, అల్లిన జడగాని, తీర్చిదిద్దిన జుట్టుముడులుగాని ఎంత అందమిస్తాయని!

నల్లని పిల్లలకు ఫేస్‌పౌడర్లు మంచివే. లిప్‌స్టిక్ కన్నా తాంబూలం మంచిది. నోటి దుర్వాసనను సైతం పోగొడుతుంది. ఆధునికులు సబ్బుతో ముఖం కడగటం వల్ల జిడ్డయితే పోతుందిగాని, కొద్దిసేపటికి చర్మం పొడారి పోయి, నిగారింపు పోతుంది.

ఇల్లు చూడు ఇల్లాలిని చూడు అని సామెత. ఇల్లాలు ఎలా ఉండాలో యింతవరకూ చెప్పుకున్నాం. తన శరీరాన్ని స్త్రీ శ్రద్ధాసక్తులతో అలరించు కున్నట్లే, పడకగదిని కూడా అలంకరించుకోవాలి. ఆ తర్వాతమొత్తం యింటినే అలంకరించుకోవాలి. ఇల్లాలు ఎంత శుచీ శుభ్రతలతో కనిపిస్తుందో ఇల్లు కూడా అంత శుచీ, శుభ్రతలతో కనిపించకపోతేనే పైకి పటారంలోపల లొటారం అని అంతా అనుకుంటారు.

గుమ్మాలకు, కిటికీలకు తెరలుకట్టడం వల్ల వేడి గదిలోకి ప్రసరించదు. కాంతిగది అంతా సమంగా పరచుకొంటుంది. నయనానందకరంగా ఉంటుంది. ఆ యింటిని అంటిపున్న పెరడు కూడా అందమయిన మొక్కలతో తీర్చిదిద్దినట్లుండాలి. మధ్య మధ్య బాటలు, జలయంత్రాలు, పెంపుడు చిలకలగూళ్ళు ఉంచాలి.

వీణ, మృదంగం, మాండలిన్, పియానో, ఫిడేలు వంటి వాయిద్యాలను సమిష్టిగదిలో అందమైన స్థలంలో కూర్చి ఉంచాలి. రేడియో, టెలివిజన్, గ్రామఫోనువంటి వాటిని కూడా తీర్చుకోవచ్చు. మీకు సంగీత, సాహిత్యాలయందు ఆసక్తి ఉన్నట్లు తెలియబరిచే సాధనాలివి. మంచి గ్రంథాలను కూడా అలమారులో అద్దాల్లోంచి కనబడేలా అమర్చుకోవాలి. ఇవేగాక అందమైన చిత్తరవుల్ని, శిల్ప ప్రతిరూపాలనూ తగు విధంగా అమర్చుకోవాలి. ఇంట్లోవాడుకునే పాత్రల్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుని చూడముచ్చటగా ఉంచుకోవాలి. గుమ్మాలకు రంగురంగు పరదాలను ఉంచటం అవసరం. అగరుధూమంతో గదుల్ని నింపితే దోమలుండవు.

గోడలకు అంటిఉన్న పటాలలో తలిదండ్రులవి, గురువులవి పూలమాలలతో అలంకరించాలి.

దొడ్లో ఒకమూల శరీర వ్యాయామానికి అవసరమయిన పరికరాలను ఉంచుకోవాలి. రోజూ ఉభయసంధ్యలా ఉభయులూ శరీరవ్యాయామం చేయటం అవసరం. ఇంగ్లాండువంటి దేశాలలో స్త్రీలు శరీరవ్యాయామం ద్వారా తమ సౌష్ఠవాన్ని పెంపొందించుకుంటారు. మన దేశంలో నేటిస్త్రీలు

శరీరవ్యాయామాన్ని ఉపేక్షించి బొర్రపొట్టలతో వికృతంగా తయారవుతున్నారు.

మంచాలు విశాలంగా ఉండాలి. కురచగా ఉండకూడదు. మెత్తని శయ్యలతో నిండి ఉండాలి. అవి తూలికాతల్పాలయితే మరీ మంచిది.

రత్నాలు

బంగారు నగలు ధరించటం భారతీయ స్త్రీ సౌందర్యానికి అలంకారం. ఆ నగలను రత్నాలతో పొదగటం సంపన్నుల వినోదం. రత్నఖచితమయిన నగలు స్త్రీలకు ఎంత అందమిస్తాయో వేరే చెప్పాలా?

అయితే నగలుచేసే స్వర్ణకారుణ్ణి నమ్మటానికి వీల్లేదు. వాడు చేయగలిగినంత మోసం చేస్తూనే ఉంటాడు. రాగితో నగలుచేసి, బంగారు పూతపూసి, బంగారునగలుగా అప్పగించిన దగాకోరులు చాలామంది ఉన్నారు. అయినా అది అంత ప్రమాదం కాదు. గుణదోష పరీక్ష చేయకుండా జాతి రత్నాలను ధరిస్తే అందం మాట దేవుడెరుగు, ఆపదలు ముంచుకొస్తాయి. కనుకనే జాతి రత్నాల గుణదోష పరిజ్ఞానం ఉండాలి.

దోషం గల రత్నాన్ని ధరించిన స్త్రీ వల్ల ఆమె భర్తకు జైలుశిక్ష, తీవ్రమైన వ్యాధి, మరణం, ధననాశనం వంటివి కలుగవచ్చని అనుభవజ్ఞులంటున్నారు.

రత్నం తగినంత బరువుండాలి. కాంతిమంతమై ఉండాలి. సున్నగా, స్వచ్ఛంగా ఉండాలి. అది ఉత్తమరత్నం. అలాంటిదాన్ని ధరించటంవల్ల ఎంతో మేలు కలుగుతుంది.

రత్నం తగినంత బరువులేక, తేలికగా ఉంటే అది రత్నమేకాదు. కాంతివంతంగా ఉన్నప్పటికీ ఎక్కడో ఏదో చిన్నచుక్కల మాలిన్యం కలదైతే అది పనికిరాదు. గీరలుండకూడదు. పగుళ్ళుండకూడదు; ఎగుడు దిగుడుగా గాని, గరుకుగా గాని ఉండ కూడదు. ఈ అవలక్షణాలలో ఏ ఒక్కటి ఉన్నా ఆ రత్నం పనికిరాదు.

గుణ వద్గుణ సంపదాం
ప్రసూతి ర్విపరీతం వ్యసనోదయస్య హేతుః

మంచి గుణాలు గల రత్నం వల్ల గుణసంపదలు లభిస్తే దోష యుక్తమైన రత్నాలవల్ల ఆపదలు లభిస్తాయి సుమా! కనుక రత్నాలవ్యాపారి చేసిన మోసం ఒక్కనాటితో పోదు. అందుకే యింతగా చెప్పవలసి వచ్చింది.

వజ్రాలు – ముత్యాలు – పద్మరాగాలు – ఇంద్రనీలాలు – మరకతాలు – వైఢూర్యాలు – ఇవీ నగలలో పొదిగే పదార్థాలు.

వజ్రానికి పదునెక్కువ. అది వెడల్పుగా ఉంటే మంచిది. పదునూ వెడల్పూ ఎంత ఎక్కువగా ఉంటే అంత మంచిది.

ముత్యం గుండ్రంగా ఉండాలి, సున్నగా, తెల్లని కాంతులీనుతూ ఉండాలి.

పద్మరాగం గురివిందపూసలా మెరుస్తుంది. దాని ఉరవుకుతగ్గ బరువు. మెరుపు, సున్నదనం, నిర్మాలిన్యం, సమత్వం కలదయితే మంచిది. ఇందులో ఏదిలేకున్నా మంచిదికాదు.

నీలిరంగు నీళ్ళల్లో బుడగలా మెరుస్తుంది ఇంద్రనీలం. అది అన్నిటా పద్మరాగాన్ని పోలి ఉండాలి.

మరకతం మిణుగురుపురుగు కాంతిలా లేత ఆకుపచ్చరంగుతో కొత్తగా మొలిచినగడ్డిలాగా, కొత్త గాపట్టిన నాచులాగా మెరుస్తూ ఉంటుంది. ఆ మెరుపు ఎంత ఎక్కువగా ఉంటే అంత మంచిది.

వైఢూర్యం నెమలిమెడ రంగుతో ప్రకాశిస్తుంది. కొన్ని వెదురు పొదలలోని చిగురుటాకు రంగులో ఉంటాయి. అవి కూడా మంచివే. ఎటొచ్చీ దోషాలు లేనివాటిని చూసుకోవాలి.

రత్నాలను ఖరీదు చేసేటప్పుడు అనుభవజ్ఞుణ్ణి వెంటపెట్టుకోవాలి.

సుగంధాలు

తాంబూలంలో సుగంధ ద్రవ్యాలను వాడటమే నాగరికత. భార్యా భర్తలిద్దరూ భోజనానంతరం స్థిమితంగా కూర్చొని, తాంబూలచర్వణం చేసే మహాదృష్టం పూర్వజన్మ సుకృతమే అనాలి. దీనివల్ల ఉభయులకూ రాగ

వర్ధనమవుతుంది. ఉభయుల జీర్ణాశయాలు చక్కగా పనిచేస్తాయి; తిన్నది జీర్ణమవుతుంది. తాంబూలంలో కవిరివంటివి వాడటం వల్ల మగవాడికి శీఘ్రస్ఖలనం, స్త్రీలకు కుసుమవ్యాధులు ఉండవు. శరీరంలో సున్నం తగ్గి నందు వల్లనే స్త్రీలకు ఎఱ్ఱబట్ట ఎక్కువగా అవుతుంది. తాంబూలం వేసుకునే స్త్రీలకు ఆ దురవస్థ ఉండదు. నోటి దుర్వాసన అరికట్టబడుతుంది. స్త్రీ ముఖం ఆకర్షణీయమై భర్త హృదయంలో మన్మథ వికారాన్ని కలిగిస్తుంది. తాంబూల చర్వణ సమయంలో భార్యాభర్తలిద్దరూ ప్రశాంతచిత్తులై ఉండటం జరుగుతుంది. అప్పటి సంభాషణ వల్ల భార్యకు చిత్తశాంతి లభిస్తుంది.

అందుకే వివాహితులయిన వారంతా తాంబూలచర్వణం చేయాలి. అత్తర్యును చంకల్లో రాసుకోవాలి. స్తనాలకు, యోని ఉపరితలానికి రాసుకోవాలి. అలాగే మగవాడు తన తొడలకు ఊరు మూలాలకు రాసుకొంటే అక్కడ చెమటవాసన ఉండదు. చర్మం బూజుపట్టి దురదపెట్టదు ఈ రహస్యం ఈనాటి అనాగరికులకు తెలియదు. అందంగా అలంకరించుకున్న భార్యను చూసి గంగిరెద్దులా ఉన్నావని అవమానించే పశుప్రవృత్తులు నేటి మగాళ్ళు. తాంబూలం వేసుకోవటమంటే గడ్డినమలటమని చెప్పి లిప్‌స్టిక్‌లు పూసుకొంటారు. అది ఆరోగ్యానికి ఆయుర్వేదం కాదుకదా చర్మ వ్యాధులకు మూలకారణమవుతోంది. చర్మపు సూక్ష్మ రంధ్రాలను కప్పి వేసే ఫేన్‌పవుడర్‌కీ చర్మవ్యాధుల్ని చంపి, అంగరాగాన్ని పచ్చగా ఉంచే పసుపుకీ తేడా లేదా? కళ్ళకు కాటుక పెట్టుకోవటంమరిచిన వాళ్ళకే కళ్ళజబ్బులు వస్తున్నాయి. కళ్ళజోళ్ళు కళ్ళజబ్బులకు లక్షణమనుకోని అనాగరికులమైన మనం వాటిని అలంకారాలుగా భావిస్తున్నాం.

విధవ ముఖం చూడకండి

మగవాడికి భార్య చనిపోవటం, ఆడదానికి భర్త చనిపోవటం సర్వసామాన్య విషయమే. దంపతులిద్దరూ కలిసి మెలిసి ఎన్నేళ్ళు బ్రతికినా చివరికి ఎవరో ఒకరు ముందుగా మరణించకతప్పదు. అంత మాత్రాన

దోషం బ్రతికి ఉన్నవారిదికాదు.

భార్య చనిపోయినా ఆమె ప్రేతాత్మగా జీవించి ఉన్నట్లే భావించి, మనుష్య మానంలో ఒక ఏడాది ప్రేతలోకంలో ఒక రోజుకు సమానంగా భావించి మగవాడు ఏటేటా ఆమెకు శ్రద్ధతో భోజనం (శ్రాద్ధం) పెడతాడు. కనుక అతను బ్రతికి ఉన్నంత కాలమే కాదు; ఆమె సంతతి బ్రతికి ఉన్నంత కాలమూ ఆమె ఏదోలోకంలో జీవించి ఉన్నట్లుగానే భావించబడు తున్నది. తలిదండ్రులు యిద్దరూ చనిపోయినా ప్రేతాత్మలుగా వారు జీవించినట్లే భావించి వారిసంతతి ఏటికో రోజున భోక్తలకు అన్నం పెట్టటం జరుగుతున్నది.

కనుక వైధవ్యం ఎక్కడుంది? ఫలానా సుబ్బమ్మ మొగుడుబ్రతికి ఉన్నా, చచ్చి ఉన్నా ఆమె అతని భార్యగానే భావిస్తున్నది. అందుకే ఆమె గుండు గొరిగించుకోవటం గాని, రంగుచీరల్ని కట్టకపోవటంగాని, బొట్టూ అలంకారాలు ధరించకపోవటంగాని చేయకూడదు. ఆమె సన్యసించినప్పుడే ఆపని చెయ్యాలి. ఆమె సన్యసించినప్పుడే విధవ (భర్తలేనిది) అవుతుంది. అప్పుడామె సుబ్బమ్మ మాత్రమే అవుతుందిగాని ఫలానా కామేశ్వరరావు భార్యకాదు. ముండనం చేసుకున్న స్త్రీ సంసార స్త్రీ కాదు. ఈ సత్యాన్ని గ్రహించి ఈ నాటి స్త్రీలు భర్త చనిపోయినా అంగరాగాలను గాని, రంగు చీరల్నిగాని కేశాలంకరణగాని, బొట్టూ, పసుపూగాని వదులుకోవటం లేదు. అనగా తిరిగి సనాతనధర్మం విస్తరిస్తున్నదన్నమాట!

సనాతనధర్మమని ఎందుకన్నానంటే మన ధర్మశాస్త్రం స్త్రీలకు వైధవ్యాన్ని నిషేధించింది. నిస్సంతువులైన స్త్రీలు మారుమనువు చేసుకో వచ్చునంది. ప్రేమికులయిన స్త్రీలు సహగమనం చేయవచ్చునంది. పతివ్రతలయిన స్త్రీలు మాత్రం వైధవ్యాన్ని పాటించనవసరంలేదనీ, బ్రహ్మ చర్యాన్ని పాటించవచ్చుననీ చెప్పింది. మారుమనువు చేసుకున్న స్త్రీకి భర్త ఆస్తిలో హక్కు లేదంది. అయితే స్త్రీలు నిస్సంతులై ఉన్నా భర్త యొక్క సోదరులలో తనకు నచ్చిన ఏ ఒక్కరితోనైనా పునస్సంధాన

మంత్రం చెప్పించుకుని కాపురం చేయవచ్చునంది. మరదులకు సంతానం కనవచ్చు అట్టి సంతానం ఆమె చనిపోయినా భర్తకే చెందుతుందని కూడా శాసించింది. విగతజీవుడయిన భర్తకు సోదరులు లేనినాడు అతని గోత్రానికి చెందిన మరెవనితో నయినా ఆమె కామసుఖాలను పొందవచ్చునంది. ఇది సనాతనధర్మం.

భర్త చనిపోయిన తర్వాత మారుమనువు చేసుకున్న స్త్రీలు, పతివ్రతలు, దేవర న్యాయం ప్రకారం మరదితో కాపురం చేస్తున్న స్త్రీలు వీరుపుణ్యస్త్రీలుగా పరిగణింపబడ్డారు. వారి శకునం జయప్రదమైనది. అలా కాక ముండనం చేయించుకున్న స్త్రీలను "విధవముండ" లనేవారు. వారి ముఖం చూడకూడదనీ, వారి శకునం పనికిరాదనీ శాస్త్రం నిషేధించింది, వికృతాకారులు, భగవంతుడు నిర్దేశించిన పవిత్ర దాంపత్య సంబంధాలను సన్యసించిన నీచులు అవటంచేతనే వారిని సామాజికులు అసహ్యించుకోటం, నీచంగా చూడటం, నీచపుపనులయందు నియోగించటం జరిగింది.

జారత్వంలో జీవించే స్త్రీ గణిక. ఆమెతో సంపర్కం జరిపినందుకు వేశనం (ఫీజు) తీసుకొంటుంది గనుక ఆమెకు వేశ్య అని కూడా పేరు. ఈమె స్వతంత్ర స్త్రీ. సనాతనధర్మం ప్రకారం ఈమెకు కూడా తొలిసారి పెళ్ళి జరుగుతోంది. ఆ తర్వాత భర్తను విడిచి స్వతంత్రురాలవుతోంది. ఆమెకు ఎందరితోనయినా కాపురం చేసే హక్కు వుంది. వైధవ్యాన్ని వేశ్య ఎరుగదు. అందుకే ఆమె "నిత్యసుమంగళి"గా పేర్కొనబడింది. వివాహ సమయంలో పతివ్రతయగు అరుంధతికి నమస్కరింప జేసినట్లే, నూతన వధువు మెడలో అలంకరింపబడనున్న పవిత్ర మంగళ సూత్రాలను ఈ వేశ్య మొట్టమొదట స్పర్శించే ఆచారం వుంది. వేశ్యకున్న గౌరవం విధవకు లేదు. ఆమె ఈ మంగళ సూత్రాన్ని ముట్టుకోకూడదు. ఆమెనుచూస్తే విరక్తి కలుగుతుంది. అందుకే ఆమెను కుష్టును చూసినట్లే చూస్తారు. అందుకే వైధవ్యం వద్దు. దానిని పాటించటం మంచిది కాదు. దేవరన్యాయాన్ని పురస్కరించుకుని మరిదితోనయినా, సగోత్రీకునితోనైనా కామసుఖాలను

పొందుతూ సాలంకృతయై జీవించవచ్చు. లేదా అందంగా అలంకరించుకుని బ్రహ్మచర్యాన్ని పాటించవచ్చు. లేదా మారు మనువు చేసుకోనూ వచ్చు; కాని వైధవ్యం పేరిట స్త్రీలు సన్యసించ కూడదు. దేవుడిచ్చిన శరీరాన్ని శుష్కింపచేయటం, ప్రకృతి సహజ మయిన కామాన్ని చంపుకోవటం ఆత్మ హత్యా పాతకాన్ని కలిగిస్తాయి.

తాను సుఖపడుతూ తన భర్త సంతృప్తిని, ఆస్థినీ కాపాడుకునే స్త్రీని పవిత్రంగానే భావించవచ్చు. అది సాంఘిక న్యాయమూ, ధర్మ సమ్మతమూ, దైవికమూ అవుతుంది.

2

భాషా సంకేతాలు

ఆమె పల్లెపడుచు కావచ్చు; నాగరిక స్త్రీ కావచ్చు. స్త్రీల జీవితం అరిటాకు మీద ముల్లులాంటిది. వాళ్ళు మనస్సు విప్పి, మోటుగా, సూటిగా ఏదీ చెప్పరు. సర్మగర్భంగా గూఢంగా, సంకేతాలతో చెపుతారు. శబ్ద చమత్కారం, అర్ధచమత్కారం వారి మాటల్లో స్పష్టంగా ఉంటుంది.

అందుకే "ఆడవాళ్ళ మాటలకు అర్ధాలు వేరులే" అని నానుడి వచ్చింది. పువ్వులా సున్నితమయిన మనస్సు కలవాళ్ళు గనుకనూ సాంఘికంగా స్వతంత్రులుకాదు గనుకనూ, నునుసిగ్గు దొంతరలు వారి వలపు కులుకుల్ని ముంచెత్తుతాయి గనుకనూ వారి మాటలలా ఉంటాయేమో!

ఏమయినా స్త్రీలకున్న రసికత్వం పురుషులకు లేదు. రసికుడుకాని పురుషుణ్ణి స్త్రీలు జడునిగా చూసి, అసహ్యించు కుంటారేగాని ఆనందించలేరు. అనుభవించనూ లేరు. విధివశాత్తూ అల్లాంటివాడు భర్త అయితే వారి మనస్సు ఆక్రోశిస్తుంది. మగవాడి అందం ఆడదాని కవసరం లేదు. నవమన్మధు డయినాసరే – చమత్కారి కాకుంటే వాడితో స్నేహం చెయ్యదు. చమత్కారినీ, ఇంగితజ్ఞుణ్ణి కురూపి అయినా ఆరాధిస్తుంది.

స్త్రీలకు అనురాగమే గాని రాగం (కామోద్రేకం) స్వతహాగా ఉండదు. కనుక మగవాడి జబ్బ పుష్టిచూసి మరులుగొనరు. వాడు మనోరంజకు డయితే చాలు – వాడి సుఖం కోసం తమ శరీరాన్ని అర్పిస్తారు. ఎంతటి త్యాగాన్నయినా చేస్తారు.

ఆడవాళ్ళను ఏ మాత్రం రంజించినా వాళ్ళు కిసుక్కున నవ్వుతారు వాళ్ళ కళ్ళు కాంతులతో జ్వలిస్తాయి. పమిట జారిపోతుంది. స్తనాలు

ఉవ్వెత్తుతాయి. సిగ్గుతో కొంచెం మెలికలు తిరుగుతారు. ఈ లక్షణాలను గ్రహించి మగవాడు ఆమె కన్య అవునో కాదో తెలుసుకోవాలి. కన్య

తే తొందరపడి పంటి మీద చెయ్యి వెయ్యకూడదు. ఆమె తన వశం కావటానికి కొన్ని నెలలు పడుతుంది. ప్రౌఢ అయితే కొన్ని రోజులు పడుతుంది. స్నేహం బాగా పెంచుకుని, క్రమక్రమంగా అంచెలంచెలుగా చొరవ తీసుకోవాలేగాని మగవాడు తొందరపడి చెయ్యి పట్టుకోకూడదు.

ఎన్నడూ, ఏ స్త్రీ తన నోరు విడిచి పురుషుని పొందుకోరదు. నర్మగర్భంగా మాట్లాడుతుంది. రెచ్చగొడుతుంది. కొద్దిగా రాసుకుపూసుకు తిరుగుతుంది. ఆమెకా సుఖం చాలు.

ఆ దశకు స్త్రీ వచ్చేసరికి మగవాడు చచ్చుపడిపోతాడు. భయంతో వణికిపోతాడు. నోరువిప్పి తన కోరికను చెప్పుకోలేడు. సాహసించి ఆమెను తన కౌగిట్లోకి తీసుకోనూ లేడు. తీసుకుంటే ఆమె సంతోషిస్తుంది లేకుంటే వారి ప్రేమ భగ్నమవుతుంది. ఆమె అతణ్ణి మరిచిపోవటానికి ప్రయత్నిస్తుంది.

స్త్రీ కూడా మనిషే. ఆమెకూ అంతరంగముంది. రసజ్ఞత ఉంది. లాలింపబడాలనీ, ప్రేమింపబడాలనీ, కాంక్షిస్తుంది. అవకాశం కోసం పరితపిస్తుంది. అది లభించక నిట్టూరుస్తుంది.

వాళ్ళిద్దరూ ప్రేమించుకొంటున్నారు కానీ, ఎవరూ ఎవరికీ ఆ సంగతి నోరు విడిచి చెప్పుకోలేరు. ఆమె కళ్ళల్లో కాంతుల్ని చూసి, ఆమె పయ్యెదలో ఎత్తుల్ని చూసి ఆ యువకుడు లొట్టలు వేస్తూనే ఉన్నాడు. అతను కనబడే సరికి ఆమె ఉప్పొంగి పోతుంది. కాని సిగ్గు దొంతరలు క్రమ్ముకొస్తాయి. కనుక ఒకటి చెప్పాలనుకొని ఇంకొకటి చెపుతుంది.

శ్లో॥ వాణిజ్యేన గతస్సమే

గృహపతిర్వార్తాపి నశ్రూయతే

ప్రాత స్తజ్జననీ ప్రసూత తనయా

జామాత్ర గౌహంగతా

బాలాహంనవ యౌవనాని శకథం
స్థాతవ్య మస్మిన్ గృహే
సాయంసంప్రతి వర్తతే యువక
హే స్థానాంతరంగమ్యతాం!!

అన్నదట ఆ అమ్మాయి.

"మా వారు వర్తకం చెయ్యటానికి దూరగ్రామాలకు వెళ్ళారు. వారి సంగతి తెలియదు. మా అత్తగారు కూతురు పురిటికని వెళ్ళారు. నేనేమో కుర్రదాన్ని; మంచి యవ్వనంలో ఉన్నాను. ఈ యింట్లో చీకట్లో ఒంటరిగా ఉండటానికి కష్టం. కనుక యువకుడా! మరోచోటు చూడు!" అన్నది. వాడు నిజమనుకుని తోక జాడించాడు. ఆ తరువాత ఆమె కన్నులెన్నడూ అతను కనబడినప్పుడు మెరవనూ లేదు; చనుగవలు ఉప్పొంగనూ లేదు. ఆమె ఎందుకు అలా అయిందో తెలియక ఆ యువకుడు యింకా ఆమె కోసం పరితపిస్తూ తిరుగుతూనే ఉన్నాడు.

ఆమె అన్నమాటల కేమిటి అర్థం? అతనేం చెయ్యాలి?

"మా వారు ఊళ్ళోలేరు; అత్తగారూ లేదు. ఒంటరిగా ఉన్నాను. నువ్వంటే కోరికగా ఉంది. ఈ రాత్రి మనం హాయిగా గడుపుదామా?" అని.

ఆ అర్థం అతనికి తెలిస్తే ఒక డ్యూయెట్టు పాడేసేవాడేమో! ఇంకేం చేసేవాడో! రసజ్ఞత అక్కడే కనిపిస్తుంది. ఏ మాత్రం కామశాస్త్ర పరిజ్ఞానం ఉన్నా స్త్రీని అనుకూలం చేసుకోగలుగుతాడు - అనుకూలవతి అయిన స్త్రీని రంజించ గల్గుగుతాడు. రంజింపబడిన స్త్రీని తనివితీరా రమింప గలుగుతాడు. లేనివాడు పాదాక్రాంత అయిన స్త్రీని కూడా మోకాలొడ్డి పోగొట్టుకొంటాడు.

ఒక సామ్రాజ్యాన్ని జయించటానికి ఆయుధబలం ఉండాలి. ఒక యువతి మనే సామ్రాజ్యాన్ని స్వాధీనం చేసుకోవటానికి బుద్ధిబలం ఉండాలి. స్త్రీ మనస్సును జయిస్తే మనిషిని జయించినట్లే! ఒక్కసారిగా ఆ రాజ్యాన్ని ఆక్రమించకూడదు. అంగుళ మంగుళమూ క్రమక్రమంగా

అతిక్రమిస్తూ పోవాలి.

అందుకే సంకేతశాస్త్ర పరిజ్ఞానం బాగా అవసరం. మా కెందుకీ బెడద అని మీరనుకున్నారో - మీ భార్యను కూడా జారవిడుచుకున్నా రన్న మాట!

కనుక యిక్కడ కొన్ని సంకేతాలను వివరించటం జరుగుతున్నది. ఈ సంకేత పరిభాషలో ఉభయులూ ప్రసగించుకొంటే చాలా బాగుంటుంది. స్త్రీలను పువ్వులుగా భావించటం మీకు తెలుసు. మగవాళ్ళను కాయలుగా చెపుతారు. కులాన్ని అంకురం (చిగురు)తో పోలుస్తారు. దానిమ్మపండు బ్రాహ్మణునికీ, పనసపండు క్షత్రియునికీ, అరటిపండు వైశ్యునికీ మామిడి పండు శూద్రునికి ఆ రోజుల్లో సంకేతంగా చెప్పేవారు. ప్రేమలాల సులయిన యువతీ యువకులు వారికి అవసరమయిన సంకేతాలను వారు ఏర్పరుచుకోవచ్చు.

"రుక్మిణీ కళ్యాణం ఎప్పుడు? " అన్నాడొక పడుచువాడు.

"మంగళవారం రాత్రి గం|| 8-30 కి" అంది పడుచుపిల్ల!

"ఎందులోనే?" అంది వాళ్ళ అమ్మ.

"రేడియోలో" అంది ఆ అమ్మాయి.

మంగళవారం రాత్రి గం|| 8-30 ల తరువాత వాళ్ళిద్దరూ మళ్ళీ కనిపించలేదు. రుక్మిణిని శ్రీకృష్ణుడు ఎత్తుకు పోవటాన్నే రుక్మిణీ కళ్యాణ మంటారు.

"అబ్బ! దానిమ్మపండు ఎంత రుచిగా ఉందో!" అంటుందికోణంగి.

" అవును; రుచిమరిగితే విడిచిపెట్టలేవు!" అంటుంది చెలికత్తె.

వాళ్ళిద్దరూ ఒక బ్రాహ్మణ యువకునితో పొందుగురించి నలుగురి లోనూ నిర్భయంగా మాట్లాడు కుంటున్నారు.

విదియ చంద్రుణ్ణి రాజపుత్రునిగానూ, మేఘాన్ని పుడమినేలే ప్రభువుగానూ వ్యవహరిస్తారు. నల్లని మనుష్యులను నల్లకలువగానూ, తెల్లని మనుష్యుల్ని తెల్లకలువగానూ చెపుతారు.

బ్రాహ్మణ స్త్రీ మొల్ల; రాజపుత్రిక మాలతి; వైశ్యవనిత మల్లె; శూద్రవనిత తెల్లకలువ.

నలుగురున్నచోట గూఢంగా "నాకు మాలతీపువ్వు అంటే చాలా యిష్టంసుమా! ఏకాంతంగా దాని పరిమళాన్ని ఆఘ్రాణించే అదృష్టమే నాకు పడితే ఈ లోకంతో నాకు పనే ఉండదు. నేను సర్వాన్ని మరచి మాలతీ సౌందర్యాన్ని ఆరాధిస్తాను" అంటాడొక కొంటెవాడు.

ఈ రకం సంకేతం భాషను విద్యార్థులు ఎక్కువగా వాడతారు.

ముద్రలు – చిత్తర్వులు

లాస్యశాస్త్రాన్ని భరతముని వివరంగా వ్రాశాడు. దాని ననుసరించే భరతనాట్యం ప్రాచుర్యంలోకి వచ్చింది. చేతివ్రేళ్ళతో అభి నయించేభావాలనే ముద్రలంటారు. ఆ శాస్త్రంతో ఇంతో అంతో పరి చయం గలవారు ఆ ముద్రల్ని వాడుకొంటారు.

చేతివ్రేళ్ళలో నడిమివేలిని మాత్రమే చాచి, దాని పక్కనున్న చూపుడు వ్రేలిని సగానికి మడచి ఉంచితే అది "అంకుశ" మను ముద్ర అపు తుంది. అది రతికి ఆహ్వానం.

అది చూచి ఎప్పుడు? అన్నట్లు ముఖం పెడతాడు. ఆమెప్రియుడు.

"మబ్బుచాటు చంద్రుడిలా అక్కడ కూర్చున్నారేమిటి?" అంటుంది. ఆమె.

అనగా రాత్రివేళ కలుసుకుందామని. పగలు కలుసుకోవాలని ఉంటే "ఎండవేడి బాగుందా?" అంటుంది.

బొమ్మల ద్వారా చెప్పదలచుకుంటే చూపుడువ్రేలి ఎదురుగా నెలవంకనుగాని, ఉదయించే భానుణ్ణిగాని గీసి చూపించటం జరుగుతుంది.

సూర్యోదయం నుంచి తిరిగి సూర్యోదయందాకా ఉన్న 24 గంటల కాలాన్ని ఎనిమిది జాములుగా విభజిస్తాము. జాము అనగా మూడు గంటలు. మొదటి జాముకు శంఖం, రెండవ జాముకు మహాశంకం, మూడవ జాముకు పద్మం, నాల్గవ జాముకు మహాపద్మం అని పేరు.

పగలు పూర్తి అయింది.

అయిదవ జాముకు రాముడు, ఆరవ జాముకు 'విరామం', ఏడవ జాముకు 'ప్రవర', ఎనిమిదవ జాముకు 'ప్రత్యూష' అను సంకేతాలను వినియోగిస్తారు.

♣

3

అంగ సంకేతాలు

భాషాసంకేతాలు తెలిసిఉన్నంత మాత్రాన సరిపోదు. వాటిని వాడటంలో నైపుణ్యం కావాలి.

"ఓతుమ్మెదా! నీరాకకై ఈ మాలతీపుష్పం ఎదురు చూస్తున్నది. విరామంలో కలుసుకుందామా?" అని నలుగురిలో తెగేసి తన ప్రియుడికి చెప్పి, నలుగురిచేతా చావుదెబ్బలు తిన్నదొక అమాయకురాలు. ప్రేమను గుప్తంగా దాచుకోటానికే సంకేతాలుకాని అల్లరి పెట్టుకోటానికి కాదు. రుక్మిణి కళ్యాణందాకా మూడవ కంటివానికి తెలియనివ్వరు నెఱజాణలు.

నెఱజాణలే అంగసంకేతాల్ని సృష్టించారు.

ప్రేయసీ ప్రియులు కలుసుకున్నప్పుడు చుట్టూ చూస్తారు. చుట్టూ కనుచూపుమేర ఎవరూ లేకపోతే ఒకరి కౌగిట్లో ఒకరు యిమిడి పోతారు. అలాకాక పదిమందీ ఉంటే ఏం చెయ్యాలి? కులాసాగా ఉన్నావా అని ఒకర్నొకరు అడుక్కోవటం గాని, ముసి ముసి నవ్వులు నవ్వుకోవటం గానివీలుకాదు.

చేతితో ఆమె తన చెవిని తాకుతుంది. అంటే కులాసాగా ఉన్నావా? అని అడిగినట్లు. అప్పుడు అతనూ అంతేచేస్తాడు. దానితో కుశలప్రశ్న లయ్యాయి.

ఆ తర్వాత ఆమె జడను మెడ మీంచి ముందుకు తెచ్చి చివురును కొరికింది. (అంటే తాను కామంతో పరితపిస్తున్నానని చెప్పింది.)

అతను గుండె మీద చెయ్యి వేసుకున్నాడు. (నాకు నీ మీద ప్రేమ ఎక్కువగా వుందని చెప్పాడు.)

ఆమె తలమీద చెయ్యి పెట్టుకుంది. (నేను నిన్ను ఆరాధిస్తున్నానని

అర్థం.)

అతను డ్రిల్ల (చాపిన చూపుడు వ్రేలిమీద నడిమి వ్రేలిని ఎక్కించాడు.) పెట్టాడు. అంటే ఎప్పుడు కలుసుకుందాము? అని అడిగినట్టు.

ఆమె దోసిలి పట్టింది. ఇప్పుడే కలుసుకుందామని అర్థం. అలా కాక రెండుచేతులూ చాచి గోడలా ఒకదాని మీద ఒకటి పెడితే అది ప్రాకార ముద్ర. రావటానికి వీల్లేదని చెప్పినట్లు.

అది తగిన సమయమే. కాని ఆమె రమ్మని ఆహ్వానించాలిగదా అని అతను చూస్తున్నాడు. ఆమె దోసిలిని మూసివేసింది. ఆహ్వానించిందన్న మాట.

ఎక్కడికి?

చూపుడు వ్రేలు తూర్పు, నడిమి వ్రేలు దక్షిణం, ఉంగరపు వ్రేలు పడమర, చిటికెనవ్రేలు ఉత్తరం.

ఆమె తన బొటనవ్రేలితో చూపుడు వ్రేలును ముక్కుపొడుం పట్టి నట్లు పట్టుకొంది. అది తూర్పుదిక్కు. అక్కడ యిది వరకు ఎక్కడ కలు సుకునేవారో జ్ఞాపకం పెట్టుకుంటే చాలు.

కృష్ణపక్షానికి కుడిచేయి, శుక్లపక్షానికి ఎడమచేయి సంకేతాలు. మీ చేతిని చూసుకోండి. ప్రతీ వ్రేలుకి మూడేసి కణుపులున్నాయి. మొత్తం పదిహేను. ప్రతీపక్షానికి పదిహేను రోజులన్నాయి.

చిటికిన వ్రేలి అట్టడగు రేఖతో లెక్కించటం ప్రారంభించండి. పాడ్యమి, విదియ, తదియలతో చిటికెన వ్రేలి చివరకు వచ్చాము. ఆ తర్వాత ఉంగరపు వ్రేలు పై రేఖ నుండి క్రిందికి దిగాలి. చవితి, పంచమి, షష్ఠి అయింది. ఆ తర్వాత మధ్య వ్రేలి అడుగు నుంచి లెక్కించాలి. సప్తమి, అష్టమి, నవమి అయ్యాయి. ఆ తర్వాత చూపుడు వ్రేలి పైనుండి దిగాలి. దశమి, ఏకాదశి, ద్వాదశి అయ్యాయి. బొటనవ్రేలి అట్టడుగురేఖ త్రయోదశి, మధ్యరేఖ చతుర్దశి, చివరిది ఎడమచేతికి పూర్ణిమ, కుడిచేతికి అమావాశ్య

అవుతాయి.

ఎడమ చేతి చూపుడు వ్రేలికి నడిరేఖను చూపించి, దోసిలిమూసి, కుడిచేతి చూపుడు వ్రేలిని బొటనవ్రేలిని చేర్చి, చిటికెనవ్రేలు నిగిడ్చి, "విరామం" అని చెప్పింది ఒకామె. ఆ వెంటనే తన జడను మెడమీంచి మలచి, స్తనాలమధ్యకు తెచ్చుకుని, దాని చిగుళ్ళను పంటితో కొరికింది.

దీని భావమేమి తిరుమలేశ ?

4

పోటలి

"పోటలి" అంటే పొట్లాం. కొన్ని కొన్ని వస్తువుల్ని పొట్లాలుగా కట్టి ఆడవాళ్ళు పంపిస్తూ ఉంటారు. వాటి అర్థాలేమిటో యిప్పుడు చెప్పుకుందాం.

కస్తూరి, వక్క, కవిరి పొట్లాం కట్టి పంపిస్తే నిన్ను నేను ప్రేమిస్తున్నానని చెప్పటం.

చిన్న ఏలకులు, జాజికాయ, లవంగాలు పొట్లాం కట్టి పంపిస్తే ఈ విరహాన్ని భరించలేను; చప్పున కలుసుకునే ఏర్పాటుచెయ్యమని కోరటం.

అతని ప్రేమ ఆమెకుగాని, ఆమె ప్రేమ అతనికిగాని యిష్టం లేకపోయినప్పుడు ఒక్కపగడం తీసి పొట్లాం కట్టి పంపితే చాలు. రెండవవారు మర్యాదగా ఆ ప్రయత్నాన్ని విరమించటం మంచిది. కొన్నేళ్ళు రహస్యంగా గడిపిన యువతీ యువకుల్లో ఒకరికి పెళ్ళయిపోతుంది. కనుక ఎడబాటు తప్పదు. అలాంటప్పుడు ఒంటిపగడాన్ని పొట్లాం కట్టి పంపాలి.

అత్తింటి నుంచి చాలాకాలానికి ఈ యువతి తిరిగివచ్చింది. అతనిపై యింకా ఆమెకు మోజుతీరాలి. కాని, అతనింకెవరినైనా ప్రేమించాడో? లేక ఆమె యందే మనస్సు పెట్టుకు ఉన్నాడో తెలుసుకోవటం కోసం రెండు పగడాల్ని ఒక పొట్లాం కట్టి పంపిస్తుంది. ఆడదాని విషయంలో కూడా మగవాడు అంతే చేయాలి. "ఇంకా నిన్ను ప్రేమిస్తూనే ఉన్నాన"ని దీని అర్థం.

దానికి జవాబుగా ఆమె ద్రాక్షపండు పొట్లాం కట్టి పంపింది. అతను రెండు వేపగింజలు, రెండు మిరపగింజలు పొట్లాం కట్టిపంపాడు.

దాని అర్థమేమిటి?

నేను నిన్ను ఇప్పుడే కలియగోరుతున్నాను. ఆలస్యాన్ని సహించలేను అని ద్రాక్షపండు పంపినదానికి అర్థం.

నీ విరహాన్ని భరించలేక జ్వరంతో కాలిపోతున్నానని వేపగింజలు, మిరపగింజలు పంపిన దానికి అర్థం.

ఆమె ప్రత్తిగింజల్ని పొట్లాం కట్టి పంపించింది. నా శరీరాన్ని నీకర్పిస్తున్నానని అర్థం.

అతను జీలకర్ర పొట్లాంకట్టి పంపించాడు. నా శరీరాన్ని కాదు ప్రాణాలను సైతం నీకర్పిస్తున్నానని అర్థం.

ఆమె జీడిగింజను పొట్లాం కట్టి పంపింది. నేను నిన్ను కలుస్తానుగాని ఎటు నుంచి ఎటువస్తుందోనని భయంగా ఉంది అని అర్థం.

అతగాడు కరక్కాయను పొట్లాం కట్టి పంపిస్తాడు – 'నీకేం భయం లేదు ధైర్యంగా రా!' అని అర్థం.

ఆమె రాకపోవచ్చు, ఆమె భయాలు ఆమెవి. అదే కరక్కాయ ఆమె నుంచి వస్తే అతను నిర్భయంగా వెళ్ళవచ్చు. అనుపానులు చూసుకోకుండా స్త్రీలెవ్వరు ముందుకురారు.

ఆమె చిన్న మైనం ముద్దపై అయిదుగోళ్ళా గుర్తులుంచి, దాని చుట్టూ ఎర్రదారం చుట్టి పంపించింది – నేను కన్యను, పురుష సంపర్కం ఎరుగను. అందుకే భయపడుతున్నాను. నీ మీద మనసుగొని మన్మథతాపం పొందుతున్నానని దాని అర్థం.

అతను కరక్కాయపొట్లాం పంపితే చాలు.

*

5

వస్త్రాలు

చిన్ననాటి ప్రేయసి కావచ్చు; ఇంట్లో ఉన్న యిల్లాలయినా కావచ్చు. చిరిగిన చీర కట్టుకొని తనముందు తిరిగితే ఆమె తనని ప్రేమిం స్తోందని అర్థం. అందుకే ఆడవాళ్ళు చిరిగినబట్టలతో బయటపడరు.

మిక్కుటమైన ప్రేమను సూచించటానికి ఎర్రచీర, సాధారణ ప్రేమకు పసుపు చీర, విరక్తి సూచనకు కాషాయ చీర సంకేతాలు.

చీరతే కట్టనఖర్లేదు; జేబురుమాళ్ళు ఊపుకున్నాచాలు.

చిరిగిన వస్త్రాన్నే ధరించనఖర్లేదు. చిరిగిన జేబురుమాలును దులిపితే చాలు.

6

తాంబూలం

కవులు, రాజకీయవేత్తలు, ప్లీడర్లు, డాక్టర్లు, వ్యాపారస్తులు క్షణం తీరిక లేకుండా ఉంటారు. వారికి వారి భార్యలు తమ మనోభావాల్ని అందించాలంటే తాంబూలం తప్పగతి లేదు.

తాంబూలాన్ని అయిదు రకాలుగా నిర్మించవచ్చు.

1.మొదటిదికౌశలం :తాంబూలంలో వాడవలసిన పదార్ధాలనన్నింటినీ తగు నిష్పత్తిలో ఉంచి పంపిన తాంబూలాన్ని కౌశలం అంటారు. భర్త కాని బావ మున్నగువారికి అవివాహితులయిన మరదలి వరుస ఆడపిల్లలు తమకు అతని యందుగల ఆసక్తిని తెలియబరచటానికి ఈ కౌశలం పంపుతారు. ఇందులో ఈనెలు తీసిన ఆకులు సగానికిచీల్చి రెండుమడతలు పెట్టి ఉంటాయి. సున్నం సన్నగారాయబడి ఉంటుంది. కస్తూరి, పునుగు వంటి సుగంధద్రవ్యాలతో పాటు, వక్క, కవిరి ఉంటాయి. ఎటొచ్చీకిళ్ళీగా చుట్టటం జరగదు. అది అతనే చుట్టుకుని వేసుకోవాలి. ఆ తాంబూలం పంపినవారు అతని యందు తమ ఆసక్తిని తెలియబరచా రన్న మాట!

2. అంకుశం : భోజనానంతరం ప్రతీ మగవాడూ నలుగురితో కబుర్లు చెప్పుతూ ఉండిపోతాడు. లోపల విరహార్తితోభార్య ఉంటుంది. అతనికీ లోపలికి పోవాలని వుందిగాని బాగుండదని ఊరుకున్నాడు. ఆ సమయంలో భార్య "అంకుశం" పంపించింది. అది సూటిగా పొడవుగాఉన్న కిళ్ళీ. అది అంకుశం వలె మొగుణ్ణి గుచ్చుకొంటుంది. అతను లేచిలోపలికి వెళ్ళవలసిందే. కనుక ఆ తాంబూలాన్ని ప్రస్ఫుటంగా అందరికీ కనబడేలా పళ్లెంలో ఉంచి, ఎదురుచూస్తాడు. అక్కడ నుంచి అతని జవా బులు పొడి పొడిగా ఉంటాయి. చిత్తం అన్యాయత్తమయినట్లు సభికులకు అర్థమవు

తుంది. కనుక ఒక్కొక్కరూ జారుకోవాలి. అంకుశం పిడుగుపాటులాంటిది. సభ చాలించమని అర్థం. చాలించక తప్పదు. ఆమె మర్యాదగా అతన్ని లోపలికి రమ్మని ఆహ్వానించిందన్నమాట!

3. కందర్పం : అంకుశం పంపినా భర్త లోపలికి రాలేదు. అతని స్నేహితులెవరో ఆ మాట లేమిటో అంతూ పొంతూలేదు. భార్య యోగ క్షేమాలు కూడా అతనికి అఖర్లేదులా వుంది. పదిరోజులయి ఊరికెళ్ళి వచ్చి, ఒక్క ఉలుకూ, పలుకూ లేకుండా బయటకూర్చుని అకబుర్లేమిటో!

ఈ సారి తాంబూలాన్ని ముక్కోణంగా చుట్టి పంపించింది. నేనీ విర హాన్ని భరించలేను; చప్పున లోపలికి రండి అని అర్థం "వస్తా, సెలవ్" అని ఏ మాత్రం విజ్ఞుడయినా చెప్పిలోపలికి చక్కాపోవాలి. పోక పోతే వాడు మనిషే కాడు.

4. పర్యంకం : చివరివి రెండూ యువతీ యువకులకు సంబంధించి నవి. ఏ యువతి అయినా ఒక యువకుని యందు కామాసక్తురాలయి అతన్ని కలియగోరితే తాంబూలాన్ని గుండ్రంగా చుట్టి, దానికి ఒకవైపు నాలుగు లవంగమొగ్గల్ని మంచపుకోళ్ళలా కనబడేటట్లు గుచ్చి యిస్తుంది. అదే మంచంలా ఉంటుంది. కనుక దానికి పర్యంకమని పేరు. ఆమె తన సంభోగేచ్ఛను తన ప్రియుడికి తెలుపుకున్నదన్నమాట!

5. చతురస్రం : నాలుగుకోణాలు వచ్చేటట్లు నలుచదరంగా కట్టిన తాంబూలాన్నే స్త్రీ తన భర్తకు గాక ఎవరికయినా యివ్వవచ్చు. ఇది సోదర భావాన్ని తెలుపుతుంది. తనకు యిష్టం లేకపోయినా తనయందు మక్కువ చూపుతున్న వాడికి ఈ చతుస్రాన్ని పంపి అతని ప్రయత్నాన్ని విరమింపజేస్తుంది. వక్కలు లేకుండా పంపితే నీయందు నాకు అసహ్యమని చెప్పుట మవుతుంది. ఏలకులు మాత్రమే ఉంచిపంపితే నువ్వంటే యిష్టమేగాని, నాకు మన్మథ భావం లేదు అని బుజ్జగించినట్లు.

రెండు తమలపాకుల్ని ఒక దాని వీపుకు రెండవదాని వీపు ఉండే లా చతుస్రాకారంతో చుట్టి దానిపై నల్లదారం మెలిపెట్టి పంపినట్లయితే

మనం ఉభయుల క్షేమం కోసం శాశ్వతంగా దూరమైపోవాలని హెచ్చరించినట్లు.

అలాకాక రెండు తమలపాకుల్ని ఒకదాని ముఖతలం రెండవ దానికి తగులునట్లుగా ఉంచి, ఎర్రదారం చుట్టి పంపిస్తే నాకు సంయోగ కాంక్ష ఉన్నది: కాని యిక్కడ అవకాశం లేదు అని చెప్పినట్లు.

తమలపాకుల్ని నడుముకు చీల్చిచుట్టి, నల్లదారం చుడితే ఈ జన్మలో నీతోకలియనని చెప్పినట్లు. వాటికే ఎర్రదారంచుడితే నువ్వు కలియకపోతే బ్రతకనని చెప్పినట్లు.

ఒక తమలపాకును బోర్లా ఉంచి, దానిపై రెండవ ఆకును తుంపిన ముక్కల్ని పరిచి, వాటి మధ్య కుంకుమపూవు పెట్టి చుట్టి, ఆ చుట్టపై మంచి గంధం అంటించి పంపితే మీమీద ఆమెకు ఎనలేని ప్రేమ ఉన్నదని అర్థం.

ఈ సంకేతాలు రసిక జనసామాన్యానికి ఉద్దేశింపబడినవి. వీటికి రాజూ, పేద అన్న భేదం లేదు.

7

పూలమాలలు

పుష్పాల్ని ఎర్రదారంతో చుట్టి "ఈ చెండు బావుందా?" అని ఎర్ర దారం కనబడేలా చూపిస్తే "నీ యందు నాకు గొప్ప ప్రేమ ఉంది" అని చెప్పినట్లు. అదే పసుపు పచ్చదారంతో చుడితే "నీ మీద నాకు వాత్స ల్యమే ఉంది; అంతేగాని కామంతో కూడిన ప్రేమ కాదు" అని చెప్పినట్లు. కాషాయదారంతో చుడితే ఆమెకు అతని యందు ఏ మాత్రం అనురాగం లేదనీ, పూర్తిగా అయిష్టమనీ చెప్పినట్లే.

ఈ విధంగా అన్ని రకాల సంకేతాలు తమ మనస్సులోని రాగాను రాగాలను వ్యక్తం చేయటానికి సిగ్గుపడే యువతీయువకులంతా వినియో గించ దగ్గవి. దీని వల్ల యిష్టం లేని వాళ్ళు ఒకరి నొకరు అవమానించుకోవటం జరగదు. ఇష్టం ఉన్నవాళ్ళు తమ మనోభావాలను చెప్పక చెప్పుకోగలరు.

ఈ రకం సంకేతాలకున్న ప్రత్యేకార్థాలను ఆ యువతీయువకుల్లో ఏ ఒక్కరికి తెలియకపోయినా ప్రయోజనం లేదు. మొండి వాడికి మొగలి పూవు యిచ్చామని స్త్రీలు బాధపడతారు. స్త్రీ హృదయం ఒక్కటే అగాధ మయినది. తేలికగా వ్యక్తంకానిది. గంభీర సుందరులయిన స్త్రీల మనోభీష్టాలు సంకేత మాత్రం వెల్లడవుతాయి. ఆ సంకేతాలను గ్రహించ గలవాడే విజ్ఞుడయినా, రసజ్ఞుడయినా! గ్రహింపలేనివాడు జడుడు.

స్త్రీల మనస్సు లలితం. కనుక వారు లలితకళల్ని ఉపాసిస్తారు. రసధునులయిన సాహిత్య సంగీతాలు స్త్రీల వక్షోజాలు. వాటిని పానం చేయగల మనిషియే మనిషి.

"కామీస్వతాం పశ్యతి"

అన్నారు. మగాడు కామభావనలో అన్నీ తనకు అనుకూలం గానే

ఊహిస్తాడు. తాను ప్రేమించిన యువతి ఇంకెందుకో నవ్వితే తనను చూసి నవ్విందనే అనుకుంటాడు. జారిన పయిటను ఆమె యాధాలాపంగా సరిచేసుకొంటే, తనను చూసి మైమరచిపోయిందనుకుంటాడు. కామోద్రేకం మగవాడిలో క్షణక్షణం ప్రజ్వలించి వివేకాన్ని పోగొడుతుంది. ఊరికేఊహాలు ఊళ్లేలుతూ ఉంటే గాలి మేడలు కట్టుకొంటూ అతను కూర్చున్నా ప్రమాదం లేదు. ఆమె అతన్ని చూసి మైమరచి ఒళ్లోపడబోతోందనుకుని, ఆకస్మాత్తుగా చెయ్యిపట్టుకుంటే చెంపఛెళ్లు మంటుంది. ఊరు అల్లరవుతుంది. తల కృంగిపోతుంది.

అలాగే ఈ సంకేతాల విషయం కూడా. ఎవరో ఒకామె ఎందుకో తలమీద చెయ్యి పెట్టుకు కూర్చోవటం ఈ పండితుడు చూశాడు. మరొక సారి ఆమె తనగుండెలపై చెయ్యివేసుకు కూర్చోవటం చూశాడు. ఇవి రెండూ ఆమె అతన్ని గాఢంగా ప్రేమిస్తున్నానని చెప్పడానికి సంకేతాలు. దానితో ఉప్పొంగిపోయి ఈ పండితుడు కన్నుగీటాడా పళ్లు రాలతాయి. ఒక్కొక్కరు యధాలాపంగా ఈ సంకేతాలను చూపిస్తారు. వారి మనస్సులో ప్రేమా, గీమా ఏమీ ఉండదు.

గాలి మేడలు కట్టే వయస్సు యవ్వనమే. అది గాలిమేడలు కట్టడం తప్పుకాదు. పండితుడూ, బుద్ధిమంతుడూ అయినవాడు ఆ గాలి మేడలకు తగిన పునాదిని క్రిందకట్టడం ప్రారంభిస్తాడు

నీ కళ్ళల్లోకి ఆమె చూసినప్పుడు చటుక్కున జ్యోతులు వెలుగుతాయి. సిగ్గుతో తలదింపుకుంటారు. మళ్ళీ దొంగచూపులు చూసుకుంటారు. ఒకరి కోసం ఒకరు ఎదురు చూస్తారు. దగ్గరగా చేరి ఏదో మాట్లాడబోయి సిగ్గుపడి పారిపోతారు. ఈ మొదలైన ప్రేమలక్షణాలన్నీ క్రమక్రమంగా పరిపక్వానికి వచ్చినప్పుడు మాత్రమే ఈ సంకేతాలనుప్రయోగించాలి. ఏదో వంకను మాట్లాడటం, నవ్వించటం, కవ్వించడం, చిన్నచిన్న బహుమతు లివ్వటం అవన్నీ అయ్యాక సంకేతం ద్వారా ప్రేమను వెల్లడించుకుని, అటు నుంచి తగు జవాబు లభించాక క్రమక్రమంగా

ముందుకు అడుగువేయాలి. ఆడవాళ్ళను ప్రేమించటం తేలికే కావొచ్చు. సాధించటం ఏ మాత్రం తేలిక కాదు.

అందుకే మగవాడు ఈ బాధలన్నీ పడ లేడని చెప్పి, బుట్టలో పెట్టి తెచ్చిపిల్లను పెళ్ళిళ్ళల్లో అప్పగిస్తున్నారు. అందరికీ ఆడవాళ్ళను అంత తేలికగా బుట్టలో పెట్టటం సాధ్యం కాదని మనవి చేస్తున్నాను.

*

8

శృంగారం

బుద్ధి హీనుడొకడు కట్టెలన్నీ తెచ్చి, ఒకచోట ప్రోగుపెట్టి చలి కాగటానికి ప్రయత్నిస్తాడు. చలి పోతుందా? తెలివైనవాడు ఆ కట్టెలతో అగ్నిని రగిలిస్తాడు. చలికాగుతాడు.

స్త్రీ శరీరం కూడా కట్టె వంటిది. అందులో మగవాడు అగ్నిని రగిలించాలి. అప్పుడే అది భగ్గున మండుతుంది. చలితీరుతుంది. ఆ తరువాత వాడే చల్లార్చాలి. లేకుంటే వాడే భస్మమయిపోతాడు.

పై వాక్యాల్లో నిగూఢంగా ఉన్న అర్థాన్ని కాస్సేపు ఆలోచించండి. స్త్రీలో సహజంగా కామం ఉండదు. బహిష్టు స్నానం అయిన రోజున, బహిష్టు ముందు రోజున కొంచెం కనిపిస్తుంది. ఆ తర్వాత దానికది కనిపించదు. ఆమె శరీరం కట్టెలాంటిది. మగవాడి శరీరం అలాకాదు. అందులో అగ్ని ఎల్లప్పుడూ రగులుతూ వుంటుంది. ఆ అగ్ని చల్లారిపోతే వాడు నపుంసకుడు, వృద్ధుడు; శవం.

కామంతో దహించుకుపోతున్న ఆ మగశరీరానికి మరో దేహం తోడుకావాలి. అందుకే స్త్రీని అలంబనగా చేసుకొని ఆమెలో వివిధ శృంగార చేష్టలద్వారా కామాగ్నిని రగిలించాలి. ఆమె విరహంతో కాలిపోతున్న దశలో రమించి, చల్లారుతున్న దశలో స్ఖలించాలి.

లత ప్రక్కనున్న మ్రోడునైనా, రాయినైనా అలముకొంటుంది. వనితా, లతా ఒక్కలాంటివారు. తమకు బాగా సన్నిహితంగా ఉన్నవారినే అలముకొంటారు. ఎక్కడో దూరం నుంచి ఎప్పుడో వచ్చి ఒకసారికనిపించేవాడిని ఎన్నడూ ప్రేమించరు.

కామానుభవం లేని ఆడపిల్ల ప్రేమించటానికి యిష్టపడినట్లుగా

కామించటానికి యిష్టపడదు. ముద్దులు పెట్టుకోనిస్తుంది; కౌగిలింతకు ఒప్పు కొంటుంది. కోక ముడి మాత్రం విప్ప నివ్వదు. ఆమె భయాలు ఆమె కుంటాయి.

కామానుభవం గల స్త్రీ అయితే అంతకష్టముండదు. ముద్దుకు ఒప్పుకుంటే అన్నిటికీ ఒప్పుకొంటుంది. అంత ప్రేమ ఉంటేగాని ముట్టకోవ డానికి కూడా ఒప్పుకోదు. ప్రౌఢస్త్రీ ఈ రకం పై పై శృంగారాలను ఆశించదు. రతి సామర్థ్యాన్ని ఆశిస్తుంది. అది లభిస్తే ప్రశంసిస్తుంది. లభించక పోతే తృణీకరిస్తుంది.

యువతీయువకు లిద్దరిలోనూ కొన్నాళ్ళుగా ప్రేమ జ్వలించినప్పుడే ఈ సంకేతాలు పనిచేస్తాయి.

ఒకప్పుడు అంగదేశం (అస్సాము) లో కరువు వచ్చింది. వానలు లేవు. జనం ఆకలితో అల్లాడిపోతున్నారు. సచ్ఛీలం గల వ్యక్తి ఎవరైనా ఆ దేశంలో అడుగుపెడితే వానలు కురుస్తాయన్నారు పండితులు.

విభాండకుడనే ఋషి కొడుకయిన ఋష్యశృంగుణ్ణి లోకంతో సంబంధం లేకుండా కారడవిలో వన్యమృగాల మధ్య పెంచుతున్నాడు. ఆ యువకుడికి ఆడది ఎలా ఉంటుందో తెలియదు. అయన్ని రప్పిస్తే మంచిదన్నారు పండితులు.

రాజాజ్ఞ అయింది. మంచి అందగత్తెలు, సర్వకళాకోవిదులు అయిన స్త్రీలను రాజు ఋష్యశృంగుని తీసుకురావటానికి పంపించాడు.

వాళ్లు విభాండకుడు ఆశ్రమంలో లేని సమయాన్ని కనిపెట్టి అక్క డ ప్రవేశించారు. వారిని చూసి ఋష్యశృంగుడు ఆశ్చర్యపోయాడు. వాళ్ళ తేజస్సూ, సౌందర్యమూ, పరిమళమూ అతన్ని ముగ్ధుణ్ని చేశాయి. తాను యిన్నేళ్ళుగా తపస్సు చేసినా పొందలేనివన్నీ ఈ ఋషికుమారులు ఎన్నేళ్లు తపస్సు చేసి సాధించి ఉంటారో అనుకున్నాడు.

"ఓ ఋషులారా! మీరెవరు? మీ జుట్టు అంతపొడవుగా ఉందేమి? అంత అందంగా ఎలా అలంకరించు కున్నారు? మీ పెదవులు ఎర్రగాదొండ

పండులా ఉన్నాయేమి? కనురెప్పలకు ఆ నల్లదనం ఏ తుమ్మెద నుంచి వచ్చింది? నన్నింత మత్తిల్లజేస్తున్న ఆ సౌరభం ఏ కస్తూరి నుండి లభించింది?" అంటూ ఊపిరి సలపకుండా వివశత్వంతో పొగడటం విన్నారు.

ఆ తపస్సు అతనికి నేర్పుతామని మాటయిచ్చారు. అందుకు ముందుగా స్నానం చెయ్యాలని చెప్పి, దగ్గరలో ఉన్న కొలనుకు తీసి కెళ్లారు. ఆ కొలనులో జలక్రీడలాడటం ప్రారంభించారు.

ఆ సుందరాంగులు ధరించిన వస్త్రాలు మరీపలచగా ఉన్నాయి. అందునా అవి నీళ్ళతో తడిసి, వారి స్తనాలను అంటిపెట్టుకున్నాయి. ఆ వొంపులు, మెరుపులూ చూసేసరికి ఋష్యశృంగుడి మనస్సు మత్తెక్కి పోయింది. అమృతభాండాలేవో ఆకర్షించుతున్నట్లుయి క్షీరధారల కోసం పెదవులు తడుపుకున్నాడు.

"ఋషి పుంగవులారా! మీ తేజస్సుకే ఆశ్చర్యపడ్డాను. మీ కబరీ భరాన్ని చూసి విస్తుపోయాను. మీ గుండెలపై మిగలముగ్గిన బొప్పాసి పళ్ళవలె పెద్దగా చలిస్తున్నవేమిటి?" అని అడిగాడు అమాయకుడు ఋష్య శృంగుడు.

తమ తపస్సుకు మెచ్చి భగవంతుడిచ్చిన అమృతభాండాలని ఆ సుందరాంగులు చెప్పారు. అతను రుచిచూస్తానన్నాడు. వాళ్ళు చూపించారో ఏమో అయన వాళ్ళతో కలిసి, తండ్రికి తెలియకుండా అంగదేశం వెళ్ళి పోయాడు. ఆ అమృతభాండాల నుంచి క్షీరధారలు వర్షించాయోలేదో గాని, ఆయన రాకతో అంగదేశంలో కుంభవృష్టి కురిసి భూమిని సస్యశ్యామలం చేసింది. పంటలు పుష్కలంగా పండి సిరిసంపదలు తాండవించాయి.

ఆ ఋష్యశృంగుడే సంతానంలేని దశరధునిచేత పుత్రకామేష్టి చేయించేడు. అయన ధర్మమా అంటూ, రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు జన్మించారు. కౌసల్య, కైకేయి, సుమిత్రల కడుపులు పండాయి.

లోకంలో ఋష్యశృంగుని వంటివారు నేటికీ ఉన్నారు. అయితే ఎక్కడో ఒకరో, యిద్దరో ఉంటారు.

అందరికీ బాల్యం దాటి యవ్వనం ప్రవేశిస్తున్న దశలోనే కామ భావం కలుగుతుంది. జతకట్టే పక్షులూ, పశువులూ ప్రతివ్యక్తికీ కనిపించి మన్మధవికారం కలిగిస్తాయి. దీని స్థాయి అందరికీ ఒకేలా ఉండదు. కొంద రికి ఎక్కువగాను, కొందరికి తక్కువగానూ ఉంటుంది. అసలు లేకుండా పోవటమనేది అబద్ధం. అది ఒక్క నపుంసకులలోనే సాధ్యమవుతుంది. స్త్రీ కంట పడకుండా ఋష్యశృంగుని విభాండకుడు, పురుషుని కంటపడ కుండా మిరాండాను ప్రాస్పిరోలు కాపాడుకోవటానికి ప్రయత్నించవచ్చుగాక! కాని, ఆ ప్రయత్నాలన్నీ యువతి సాన్నిధ్యంలో యువకునికి, యువకుని సాన్నిధ్యంలో యువతికి విచ్ఛిన్నం కాక తప్పదు. పురుషుల్ని మట్టు పెట్ట టమే వ్రతంగా గల ప్రమీల అర్జునుని పెనవేసుకోలేదా?

మీద పడనున్న పులిలా చూసే మగవాడి చూపులకు యువతిచలించి భీతహరిణేక్షణ అవుతుంది. కొంటె కోణంగి కొనగంటి చూపులేకాల నాగు వంటి యువకుని పాలిటి ఈశ్వర వేరవుతాయి. అతను తల దించుతాడు.

స్త్రీనీ, పురుషుణ్ణీ వేర్పరిచి సృష్టించిన ఆ భగవంతుడే ఆ యిద్దరి శరీరంలోనూ పరస్పరాకర్షణ శక్తిని దాచి ఉంటాడు. అయస్కాంతానికి స్వాధీనమయ్యే అయం (ఇనుము) లాగ ఒకరికొకరు లొంగిపోతారు. అప్పుడే సృష్టి జీవసంచలనం జరుగుతుంది. ప్రళయానంతరం బాల కృష్ణుడు లేతమర్రి ఆకుపై ఈదుతున్నట్లుగా ఆమె గర్భకోశంలో కొత్త ప్రాణి కదలిక ప్రారంభమవుతుంది. ఈ ఆకర్షణే లేకుంటే ఆనందమే లేదు. బ్రహ్మామే లేదు.

స్త్రీ యందు పురుషునికీ, పురుషునియందు స్త్రీకి బలీయమైన కోరిక ఉండటం సహజం. అది ప్రకృతి ధర్మం. అలా ఉండకపోవటం వికృతి. నపుంసకత్వం. ప్రతీ యువతీ యువకునియందూ ఈ కోరిక నిద్రాణంగా ఉంటుంది. దీనికే 'రతి' (Libido) అని పేరు.

అది ఎంత నిద్రాణంగా ఉన్నా, వాళ్లు దానిని ఎంత కఠినంగాఅణచి వేసినా ఎప్పుడో అది ఉవ్వెత్తున వెలికి వస్తుంది

అతని కుతూహలాన్ని పెంపొందించిన సుందరాంగి, చిరునవ్వుతో పలకరించిననాడు తొలకరి జల్లుకు భూగర్భం నుంచి చిగురించినతృణంలా ఈ రతి అంకురించి, విరహంలో దించి, కార్యసాఫల్యత పొందనినాడు మర ణానికి దారి తీస్తుంది. స్త్రీ కయినా అంతే. ఎవడో ఎవడో మనోహరుడు ఆమె మనస్సునీ, శరీరాన్నీ హరించి, ఆమెను వరించి, విరించివలె ఆమె లో అంకురార్పణ చేస్తాడు. వసంతకాలం, సాయం సమయంగాని వెన్నెల రాత్రి గాని, మలయపవనం, మన్మధతాపాన్ని పురిగొల్పుతాయి. రతి మేలు కొంటుంది. దాని దీప్తి వారి మనస్సులోకి, బుద్ధిలోకి, వాక్కులోకి, శరీరంలోకి వ్యాపిస్తుంది. ఆలోచనా విధానం మారుతుంది. వివేచనాశక్తి సడలుతుంది. ఉన్మత్తమయిన శరీరం పట్లు సడలి ప్రియపరిష్వంగంలో బంధింపజేస్తుంది. రవిక ముడి వీడుతుంది. కోకముడి జారుతుంది.

ఇదే శృంగార భావమంటే. ఇదే అల్పం, సామాన్యం, అధికం అని మూడు రకాలుగా ఉంటుంది. సమయాన్నీ, సందర్భాన్నీ బట్టి మారుతుంది.

యువతీ యువకు లిద్దరు తలవని తలంపుగా ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూసు కుంటారు. ఇద్దరి కళ్ళల్లోనూ జ్యోతులు వెలుగుతాయి. సిగ్గుపడి యిద్దరూ తలలు దించుకుంటారు. ఇద్దరూ తమ చూపుల్నితలో దిక్కుకూ సుళ్ళించుకుంటారు. ఒకరు చూడకుండా ఒకరు చూడాలన్న బుద్ధి యిద్దరికీ పుడుతుంది. ఇది కుతూహలం. ఇద్దరూ అనుకోకుండా ఒక్కసారే మళ్ళీ చూసుకుని సిగ్గుపడతారు. ఈ విధంగా అంకురించిన వలపును తొలిచూపు వలపుగా చెపుతాము ఇది అంకురార్పణ. శృంగార భావం ఇందులో అల్పం గానే వుంది.

ఇలా సిగ్గుపడుతూ, తనలో తనే ఫక్కున నవ్వుకుంటూ, పైటదిద్దు కొంటూ, ఆమె పులకించి పోతోన్నట్లయితే ఆ శృంగారభావం పెరుగుతున్న దని అర్థం. ఆ తర్వాత అతని దర్శనం కోసం పడిగాపులు పడటం, గాఢ నిట్టూర్పుల్ని నిగుడించటం వరకూ వస్తే అది సామాన్య స్థాయికి చేరినట్లు. ఇక అతని చూడలేక బ్రతకననిగాని, ఎలాగయినా తీసుకుపొమ్మని గాని

గొడవ పెడుతుంటే ఈ శృంగారభావం అధిక మయినట్లే కదా!

ఈ అధికస్థితికి వచ్చేదాకా మగవాడు తొందర పడకూడదు. అల్పంగా ఉన్న దశలోనే మంచి పెద్దలు ఆలోచించి, ఫరవాలేదను కున్న నాడు దోహదం చేయాలి. ప్రమాద మనుకున్ననాడు మళ్ళీ కనబడకుండా వెళ్ళిపోవాలి.

పల్లె పడుచుల శృంగారభావాలు ఏయే దశల్లో ఎలా వుంటాయో చూద్దాం:

1. హేల: మగవాణ్ణి చూసి మరులకొన్న ఆడది. ఎలాగయినా అతన్ని వశం చేసుకోవటానికి, సిగ్గువిడిచి, శృంగారవిషయాలను ప్రసంగిస్తుంది. దగ్గర దగ్గరగా జరిగి కూర్చుంటుంది. అతని చేతులు నిమురుతుంది జడతో కొడుతుంది. స్తనాలతో కుమ్ముతుంది. చెలగాటాలాడు తున్నట్లుగా మీద పడుతుంది. ఇది హేల.

2. విచ్ఛిత్తి : నిన్నట్నుంచి నీ కోసం చూస్తున్నాను. ఇప్పుడా కనబడటం? నీ కోసం బెంగపెట్టుకుంటే నాకెంత జ్వరం వచ్చిందో! నేను నీకు అఖర్లేదు. నన్ను దగ్గరగా తీసుకోకు- అంటూ త్రోసి పుచ్చడం- పదే పదే బ్రతిమాలించు కోవటానికే. అది విచ్ఛిత్తి.

3. కిలికించితం : తాను ఎవరి కోసం పరితపిస్తోందో ఆ వ్యక్తి ఎంతో కాలానికి రావటం చూసి, ఆనందాతిరేకంతో ఒక్క క్షణం నవ్వి, మరు క్షణం, ఏడ్చి, మళ్ళీ సిగ్గుపడి, ఇట్టే కోపాన్ని అభినయించి, అలిసినట్టు నిట్టూర్చి, వెర్రిగా చూడటం కిలికించితం. రకరకాల హావభావాలకు ఆమె లోనయిందన్నమాట!

4. విభ్రమం : అతన్ని చూడగానే ఆమె తొట్రుబడి ఒకమాట కొకమాట అడి, ఒక పనికి ఒక పని చేసి పరిహాసానికి పాల్పడుతుంది.

"ఏమే వెర్రిమొహమా! రవిక తిరగవేసి తొడుక్కున్నావా? బొట్టు పెట్టుకోలేదేం? ఓసి నీ యిల్లు బంగారంగాను! కాటుక కంటికి పెట్టుకోవటానికి బదులు నుదుటను పెట్టుకున్నావేమిటే? ... మీ బావ వచ్చాడనా?

వస్తే ఏంచేస్తాడేం?'' ఇలా తల్లి ఎగతాళికీ, నలుగురూ నవ్వటానికి పిలిచ్చే విభ్రమానికి లోనవుతుంది పల్లె పిల్ల.

5. లీల : తాను ప్రేమించినవాడి గుణగణాలను గోరంతలుకొండం తలు చేసి చెలికత్తెలతో చెప్పుకోవటం.

6. విలాసం : తాను ప్రేమించిన వ్యక్తి కళ్ళబడగానే ఏ స్త్రీ అయినా చలిస్తుంది. ఆమె నడకలో, కూర్చునే విధానంలో, ఉనికిలో,మాటలతీరులో, చూపుల్లో, ధ్యాసలో విచిత్రమయిన మార్పు వస్తుంది. ఈమార్పునే వగలంటారు. 'వగలమారి వయ్యారి' అవుతుంది, ఎంత జడురాలయినా! అంటే ఆమెలో ప్రేమ అంకురించిందన్న మాట. అది అందరికీ తెలిసి పోతుంది.

7. హావం : ఊరికే సిగ్గుపడటం, మాట తడబడటం, పమిటమాటి మాటికీ సర్దుకోవటం, ఆపసోపాలుపడటం, కంఠం సన్నగిల్లటం (ఉత్కంఠ) కనుబొమల్ని ముడివేయడం– ఇవన్నీ శుభలక్షణాలే (గ్రీన్ సిగ్నల్స్)

8. విక్షేపం : అతను కనబడగానే ఆమె పరుగెత్తి కెళ్ళి దగ్గర కూర్చుంటుంది. జడ సరిగా అల్లుకోలేదు. కాటుక, బొట్టు హడావిడిగా అష్టవంకర్లతో పెట్టుకున్నట్లు కనిపిస్తూనే వుంది. జాకెట్టు సరిగా తొడుక్కోలేదు. మెడలోని హారాలు చెల్లాచెదరై ఉన్నాయి. దగ్గర కూర్చుని తబ్బిబ్బయి ఏదో మాట్లాడేస్తుంది. కనుకనే ''కామోనాఖ్యాత శిక్షితః–' అన్నారు. ఏ గురువుల వద్ద చదువు కోకుండానే కామం దానికదే వచ్చేస్తుంది.

9. వికృతం : పెడసరి తనాన్ని వికృతం అంటారు. ఇది శృంగార భావాలలో రాకూడనిది. పెడసరి తనంలేని కొంటెతనమ్మయి ఉండాలి. వాళ్ళిద్దరూ కబుర్లు చెప్పుకొంటూ నవ్వుకొంటున్నారు. నీ మెడలో ఈ నగ పేరేమిటి?– అన్నాడు. అది ముత్యాల హారమే. కాని కొంటెతనానికి – అదా ? అది అందె – అన్నది. అందెలు కాళ్ళకుంటాయి గాని మెడలో ఉండవు – ఏమో! అయితే నీ కాలికున్న ఈ నగపేరేమిటి? అన్నాడతను– అదా? అది కంకణం – అన్నదామె.

సరే అయితే – అని ఆమెను బుగ్గ పట్టుకు గిల్లాడు. అదేమిటి?

అందామె. - అదా? ముద్దు - అన్నాడతను ఇద్దరూ నవ్వుకున్నారు.

10. మదం : మదమనగా కల్లు. కల్లుత్రాగినవాడు కై పెక్కినట్లు ఇంద్రియ నిగ్రహంతో కూడిన బ్రహ్మచారులకు యవ్వనం ఉప్పొంగి శరీరం పరిపూర్ణంగా వికసిస్తుంది. అలాంటి ఆడపిల్ల పట్టపగ్గాలులేకుండా విసురుగా నడుస్తూ, మాటల్ని విసురుతూ, కనుబొమలు ముకుళించి, విలాసాలు చిమ్ముతూ, తృళ్ళుతూ కనిపిస్తే ఆమె మదవతి అవుతుంది. పిటపిటలాడే స్తనాలతో కన్నుల పండువుగా కనిపిస్తుంది. ఆమె అలంకరణ చందమే వేరు. వెన్నెల కురిసే పలువరుస, చూపుల్లో దీప్తి, ముద్దొచ్చే బుగ్గలు నర్తించే కనుబొమలు, నడకలో ఒయ్యారం, స్వభావంలో చాంచల్యం మాటలో మాధుర్యం ఆమె సొమ్ము.

11. మోట్టాయితం : అతన్నే స్మరిస్తూ ఒంటరిగా సజ్జపైనేగడపటం,, మాటిమాటికీ ఒళ్ళు విరుచుకోవటం, ఉస్సురుస్సు రనటం, నిద్రపట్టక బాధపడటం, తొడల్ని పరస్పరం ఒరపుకోవటం, మాటిమాటికీ లేచి మూత్రం పోసుకొంటూ ఉండటం, ముఖం కందగడ్డలా ఎర్రబారి ఉండటం. ఇవన్నీ విరహతాపానికి లక్షణాలు.

12. కుట్టమితం : చివరికి ప్రియుని పరిష్వంగం ఆమెకు లభించింది. అతగాడామెను బిగికౌగిలించు కున్నాడు. ఆమె స్తనాలను, కేశాలను గ్రహించి, గట్టిగా హత్తుకున్నాడు, 'అబ్బ! అయ్యో!' అని ఆమె మూల్గింది. ఈమె వ్యక్తం చేసిన బాధయే అతన్ని మరింత ప్రేరేపించి ఆమెను మరింత గాఢాలింగనం చేసుకోవటానికి సహకరించింది. ఈ విధం గా ఆడవాళ్ళు భర్తను ప్రేరేపించటానికి బాధను అభినయించటాన్నే 'కుట్టమితం' అంటారు.

13. మౌగ్ధ్యం : కామానుభవం లేని ఆడపిల్లను ముగ్ధ అంటాము. ఆమెకేమీ తెలియదు. అంతా భర్త నేర్పుకోవలసిందే. ఆమెకు సిగ్గెక్కువ. ముఖం దాచుకుంటుంది. స్తనాలకు, యోనికి చేతులు అడ్డంపెట్టుకుంటుంది. కళ్ళు గట్టిగా మూసుకొంటుంది. ఆ స్థితిలో ఆమెకు అంగిక

మైన కామం ఏ మాత్రం ఉండదు.

ఆమెని భర్త ఒడిలో పెట్టుకొని కదలకుండా అణచివుంచాడు. ఏ మాత్రం వీలిచ్చినా తుర్రుమని పారిపోదామని చూస్తున్నది. కాని ఆమె శరీరం ఆమె స్వాధీనంలో లేదు. ఆమె మెడలోని ముత్యాలహారాన్ని సవరించే నెపంతో ఆమె స్తనాలను నిమురుతూ భర్త "ఈ ముక్తాఫలాలు చాలా మంచివి." అన్నాడు. ముక్తాఫలమంటే ముత్యమని ఆమెకు తెలియదు.

"అవేమిటి? ఏ చెట్టుమీద ఉంటాయి!" అని ఆమె అడిగింది. అతను పగలబడి నవ్వుతాడు.

14. తపనం : తానేమో పుట్టింట ఉంది. సాయంత్రం వస్తానని ఆయన వ్రాసిన ఉత్తరం ఉదయమే అందింది. ఆ సంబరంతో ఇల్లంతా అలంకరించుకుని ఎదురు తెన్నులు చూస్తూ ఆమె కూర్చుంది. "అల్లుడు గారు రాలేదా?" అని నాన్న పరామర్శించి వెళ్ళి పడుకున్నాడు.

దీపం ఒంటరిగా వెలుగుతోంది. తన కళ్ళల్లో వత్తులు వేసుకుని ఆమె దారితెన్నులు చూస్తోంది. చీమచిటుక్కుమన్నా అతనేమోనని అనుమానం. పడకమీద పరచిన మల్లెలు, జడలో తురిమిన మొల్లలు వికసించి, రేకలను రాలుస్తున్నవి. అగరువత్తులు ఆఖరినిట్టూర్పులు విడుస్తున్నవి. ఒంటరిగా పడుకోలేదు. కళ్ళల్లో నీళ్ళు తప్ప నిద్రరావటం లేదు. ఎందుకింత వంచన?

ఈ తాపాన్నే తపనం అంటారు.

15. లలితం : ఆమె ఏదో పనిలో ఉంది. మెఱుపుతీగలాంటి ఆమె శరీరానికి తగ్గట్టుగా ఉవ్వెత్తుగా ఉన్న పిరుదుల మధ్య ఆమె జడ నర్తిస్తున్నది. ఆమె సౌందర్యానికి మోహపడి ఆమె వెనకాలే వెళ్ళి, జడపట్టుకొని, ముఖాన్ని తనవేపు తిప్పుకుని ముద్దు పెట్టుకున్నాడు. ఆమెకు సంతోషం వచ్చింది. అయినా కోపాన్ని అభినయిస్తూ, "మీకు వేళాపాళా లేదా?" అంటూ బుంగమూతి పెట్టింది. దానితో అతడు మరింత రెచ్చిపోయి....

ఆమె చేష్టలకే లలితమని పేరు.

16. బిబ్బోకం : భర్తను వశవర్తనునిగా చేసుకున్న స్త్రీ మాటల్లో దర్పం గోచరిస్తుంది. అంత మాత్రాన భర్త తాను తక్కువైనట్లు భావించ కూడదు. తనను ప్రేమించే భర్త, లాలించేభర్త తనకు లభించటం కన్నా ఏ స్త్రీ కయినా ఎక్కువేమి కావాలి?

ఆమె మూతి ముడుచుకుంటే ముద్దు పెట్టుకోవాలి. తప్పించుకుంటే కౌగిట బిగియబట్టాలి.

అప్పుడే ఆమెకు తృప్తి కలుగుతుంది. తన భర్తకు తన యందున్న అనురాగానికి మురిసిపోతుంది. స్త్రీలు అలా మురిసిపోవటాన్నే శాస్త్రి కారులు "బిబ్బోకం" అని అన్నారు.

"ఇదిగో! ఈ సన్నగడిచీర నీకోసం తెచ్చాను, పాపం, ఎన్నికొట్లు తిరిగానని! ఈ చీర కట్టుకుంటే నీ అందమే చూడాలి!" అని కొండంత ఆనందంతో భర్త మాట్లాడుతుంటే అతనికామె యందున్న ప్రేమకి మనస్సులో పరవశించిపోదా?

ఆమె అతన్ని పొదవుకోవచ్చు! ఓరచూపులతో కొంటెగా చూడ వచ్చు! చకచకా అక్కడనుంచి నడిచి వెళ్ళిపోవచ్చు! ఆ నడకలో, ఆ విసురులో ఆమె ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతుంది. తన భర్తకు తన యందు ప్రేమ ఉన్నదన్న ధీషణాహంకారం అందులో కనిపిస్తుంది.

9

జాతి భేదాలు

పురుషులంటే ఆడా, మగా అని రెండు జాతులు. స్తనకేశ వత్ స్త్రీస్యాత్ లోమశః పురుషః స్మృతః అన్నారు పెద్దలు ఆడవాళ్ళకు స్తనాలు, కేశపాశాలు ప్రత్యేకత. మగవాళ్ళకు లోమాలు అనగా గెడ్డాలూ, మీసాలూ ప్రత్యేకత.

జననాంగ ప్రమాణం బట్టి స్త్రీలను మూడు రకాలుగానూ, మగవాళ్ళని మూడురకాలుగానూ విభజించవచ్చునని పద్మశ్రీ అన్నాడు.

ముక్కూ, కళ్ళూ, చెవులూ, అందరికీ ఒకేలా ఉండవు; ఒకే ప్రమాణంలో ఉండవు. మనిషి మనిషికీ తేడా కనిపిస్తుంది. అలాగే పురుషాంగాల పొడవు, చుట్టుకొలత, ఆకారం రకరకాలుగా ఉంటుంది. స్త్రీల యోని లోతు, వైశాల్యం అందరికీ ఒకేలా ఉండవు. అవీ రకరకాలుగా ఉంటాయి. అందుకే రతిలో ఒక స్త్రీ దగ్గర లభించిన సుఖం మరో స్త్రీ దగ్గర లభించదు. అంతెందుకు ? నలుగురు స్త్రీలను నగ్నంగా చూసి నట్లయితే వారి స్తనాల ప్రమాణం కూడా నాలుగురకాలుగానూ ఉంటుంది. వాటి ఆకారంలోను, ఉరవులోనూ వైవిధ్యం కనిపిస్తుంది. అలాగే వారి చను మొనల నిర్మాణంలోనూ, వాటిచుట్టూ ఉండే ఏరియోలాలలోనూ తేడా కనిపిస్తుంది.

అందుకే స్త్రీ పురుషుల జననాంగ ప్రమాణాలలో ఎంతో వైవిధ్యముందన్న సత్యాన్ని గుర్తించమంటున్నాము.

కొందరి పురుషాంగంపన్నెండు అంగుళాలు, కొందరిది తొమ్మిదంగుళాలు కొందరిది ఆరంగుళాలు పొడవుకలిగి వుంటుందని పద్మశ్రీఅన్నాడు. వారిని వరుసగా శశ, వృషభ, అశ్వజాతి పురుషులని పేరు పెట్టాడు.

నిజంగా చెవులపిల్లి జాతివారనిగాని, ఎద్దుమొద్దులనిగాని, గుర్రాల కుటుంబంలోంచి పుట్టారనిగాని అనుకోవద్దు.

అలాగే ఆడవాళ్ళ యోనిలోతులు కూడా 6, 9, 12 అంగుళాలున్నాయి. వారిని హరిణి, బడబ, హస్తినీ జాతి స్త్రీలని చెప్పటంఒ జరిగింది.

ఇక్కడొక ముఖ్య విషయం చెప్పుకోవాలి. అంగుళమంటే సంస్కృతంలో వ్రేలివెడల్పు అని అర్థం. ఆ రకం రెండుంగుళాలు ఒక ఇంచి అవుతాయి. అలా చూస్తే స్త్రీ పురుషులు 3 ఇంచెస్, నాలుగున్నర ఇంచెస్, ఆరుయించెస్ అంగంలోతూ, పొడవూ ఉన్నవారిని చెప్పవలసి ఉంటుంది. అది ఇండియా మాట! ప్రపంచం విషయం వేరు. ఇండియన్లకు 3 నుండి 6 ఇంచీలు సర్వసామాన్యం. అరబ్బులకు 6 నుండి 9 ఇంచీలు వరకూ ఉంటాయి. నీగ్రోలకు 9 నుండి 12 ఇంచీలుదాకా లోతూ పొడవు ఉంటాయి. ఏది ఏమయినా పద్మశ్రీ గారికి ఇంచీల సంగతి తెలియదు గనుక వారు చెప్పిన రెండు అంగుళాలు ఒక ఇంచీ అని మరచిపోవద్దు.

మరో ముఖ్య విషయం. పద్మశ్రీ చెప్పినట్లు సరిగ్గా ఆరంగుళాలు, తొమ్మిదంగుళాలు, పన్నెండంగుళాలు (ఆరుయించులు) అంగ ప్రమాణాలున్న పురుషులే ఉంటారనుకోవద్దు. అలాగే స్త్రీలు కూడా ఉండరు. ఆరంగుళాల నుండి పన్నెండంగుళాల మధ్యలోతూ, పొడవూ ఉన్న జననాంగాలు గల స్త్రీ పురుషులలో చాలా మంది ఉంటారు. కనుక మూడుజాతులని చేసే విభజన సరియైనదికాదు. స్థూలంగా ఆడవాళ్ళ యోనిలోతు ఆరంగుళాల నుండి పన్నెండంగుళాల దాకా ఉంటుందనీ, అలాగే మగవాళ్ళ పురుషాంగం పొడవు కూడా ఆరంగుళాల నుండి పన్నెండంగుళాల వరకూ ఉంటుందనీ చెప్పటం మంచిది.

స్త్రీ పురుషుల్లో ఉండే మూడుజాతుల గురించి యిక వివరంగా చెప్పుకుందాం:

1. శశజాతి పురుషులు : వీళ్ళ శరీరం తెల్లగా తేజస్వంతమై ఉం

టుంది. స్వతహాగా నిశ్చింతగా, సదా నవ్వుతూ జీవిస్తారు. వీళ్ళ పలు వరుస ఏ విధమయిన ఎగుడూ దిగుడూ లేకుండా సమంగా ఉంటుంది. ముఖం గుండ్రంగా ఉంటుంది. చేతివ్రేళ్ళ మధ్య సందులుండవు. సన్నంగా, సుకుమారంగా ఉంటారు. తియ్యగా మాట్లాడతారు వీర్యం సువాసన కలిగి ఉంటుంది. వీరి పురుషాంగం ఆరంగుళాలు పొడవుంటుంది. ఈ వర్ణనని బట్టి వీరిని కాకసాయిడ్స్ అని చెప్పవచ్చు.

2. వృషభజాతి పురుషులు : వీరి శరీరం కూడా తెల్లగా కాంతిమంతంగానే ఉంటుంది. కాని వీరు సుకుమారంగా ఉండరు. మంచి కండపుష్టితో దిట్టంగా ఉంటారు. మెడ పొట్టిగా దిట్టంగా ఉంటుంది. చేతులు పాదాలు ఎఱ్ఱగా ఉంటాయి. వీరి నేత్రాలలో చాంచల్యం ఉండదు. కన్నులలో స్థిరత్వం ఎక్కువగా ఉంటుంది. కంటిరెప్పలకు రోమాలు దట్టంగా ఉంటాయి. ఎక్కువగా క్రొవ్వు పట్టి ఉంటారు. ఈ జాతి పురుషులు కాబూలు, కాందహారు నుంచి పర్షియాదాకా లభిస్తారు. వీరి అంగం తొమ్మిదంగుళాల వరకూ ఉంటుంది.

3. అశ్వజాతి పురుషులు : వీరి శరీరం నల్లగా ఉంటుంది. తగినంత కండపుష్టి ఉండదు. మనుష్యులు పొడవరులు, చేతులు ఎక్కువ పొడవుగా ఉంటాయి. చెవులు దొప్పలుగాను, కళ్ళు పెద్దవిగాను, పెదవులు బండబారి పెద్దవిగానూ కనిపిస్తాయి. తలజుట్టు దట్టంగా పలచగా ఉంటుంది. కాని పిక్కల దగ్గర, పాదాల్లోనూ వంకర బాగా కనిపిస్తుంది. కంఠధ్వని గర్జించి నట్లుంటుంది. కళ్ళు చంచలంగా ఉంటాయి. తొడలు బలిసి ఉంటాయి వేగంగా నడుస్తారు. వీరి పురుషాంగం సుమారు పన్నెండంగుళాల దాకా ఉంటుంది. వీరు నీగ్రోజాతి వారు. ఒడియా దేశస్థుల్ని అశ్వముఖులని యిప్పటికీ అంటారు.

1. హరిణీ జాతి స్త్రీ : శశజాతి పురుషునికి తగిన స్త్రీ ఆమె. ఈమె శరీరం సన్నంగా సుకుమారంగా ఉంటుంది. చామనచాయ. ఈమె ముఖం చూస్తేనే మనస్సుకు చల్లగా ఉంటుంది. దంతాలు పెద్దవిగా ఉం

ఉంటాయిగాని, కంఠధ్వని చిన్నదిగానే ఉంటుంది. జుత్తుదట్టంగా ఉంటుంది. శరీరం శ్లేష్మతత్త్వం కలిగి ఉంటుంది. అన్నం తక్కువగానే తింటుంది. రతి వేళ వీరి యోని నుండి స్రవించే రజస్సు సువాసనలు విరజిమ్ముతుంది. ఆమె యోనిలోతు ఆరంగుళాలు.

2. బడబాజాతి స్త్రీ : వృషభజాతి పురుషునికి తగ్గస్త్రీ బడబా జాతి. ఈమెకు పైత్యం ఎక్కువ. పెద్దపెద్ద స్తనాలు ఒకదాని నొకటి ఒరిసి వుంటాయి. సన్నని నడుము, సమానములైన అవయవాలతో మెరిసిపోతూ ఉంటుంది. రతివేళ వీరి యోని నుండి వెలువడే శోణితం మాంసం వాసనతో కూడి ఉంటుంది. యోనిలోతు తొమ్మిదంగుళాలు.

3. హస్తినీజాతి స్త్రీ : అశ్వజాతి పురుషునికి తగ్గస్త్రీ హస్తినీ జాతి స్త్రీయే. ఈ జాతి స్త్రీ కొంతకు కొంత పొట్టిగా, లావుగా ఉంటుంది. వీరి తలమీద వెంట్రుకలు నల్లగా, మోటుగా ఉంటాయి. ఎఱ్ఱని శరీరం వాతప్రధానంగా ఉంటుంది. బలిసిన చేతులు, పాదాలతో వీరి శరీరం ఒక ప్పుడు చల్లగా, ఒకొక్కప్పుడు వెచ్చగా వుంటుంది. అతిగా మాట్లాడటం, చంచలంగా ఉండటం వీరి ప్రధాన లక్షణం. వీరి యోని నిండా వెంట్రుకలు క్రిక్కిరిసి ఉంటాయి. రతిసమయంలో వీరి యోనిస్రావాలు ఏనుగు మద జలం వాసనను కలిగి ఉంటాయి. ఈమె యోనిలోతు పన్నెండంగుళాలు.

ఆరంగుళాలు యోనిలోతు అనీ, లేదా పురుషాంగం పొడవనీ మనం చెప్పుకున్నాం. నాలుగు నుంచి ఆరంగుళాల వరకూ లోతూపొడవూ గల స్త్రీ పురుషులంతా ఆ కోవకు వస్తారు.

అలాగే ఏడు నుంచి తొమ్మిదంగుళాల వరకూ లోతూ పొడవూ గల స్త్రీ పురుషులంతా ఒక కోవకు వస్తారు.

ఇతరేతర జాతి లక్షణాలను సమాజ శాస్త్రానుసారం తెలియజెప్పి నప్పటికీ కామశాస్త్రానుసారం మనకు అంగప్రమాణాలే ముఖ్యం. జాతి సంకరం అయిన తరువాత బాహ్యాలక్షణాలు మారిపోవటం సహజంగదా.

10

రతిభేదాలు

తొమ్మిదవ అధ్యాయంలో మనం పురుషుల్ని అంగప్రమాణాన్ని బట్టి మూడు రకాలుగానూ, స్త్రీలను మూడు రకాలుగానూ విభజించాము. ఏ పురుషుడు ఏ స్త్రీని పెళ్ళాడతాడో, పెళ్ళయేదాకా తెలియదు. ముందుగా చేసి చూసుకుందామంటే ఎవరూ ఒప్పుకోరు.

కనుక వీరి జననాంగ ప్రమాణాలను బట్టి అయిదు రతి భేదాలు ఏర్పడుతున్నాయి.

1. సమరతి : ఆరంగుళాలు పొడవుగల పురుషాంగమున్న శశ జాతి పురుషునికి, ఆరంగుళాలు లోతున్న యోనిగల హరిణీజాతిస్త్రీతో పెళ్ళయితే వారి రతి చాలాసుఖంగా ఉంటుంది. అలాగే తొమ్మిదంగుళాలు పొడవున్న వృషభజాతి పురుషునికీ, తొమ్మిదంగుళాలు యోనిలోతుగల బడబాజాతి స్త్రీకి పెళ్ళయితే వాళ్ళకీ రతి సుఖం మిక్కుటంగా ఉంటుంది. అలాగే పన్నెండంగుళాలు యోనిలోతుగల హస్తినీజాతి స్త్రీకీ, పన్నెం డంగుళాలు అంగం పొడవున్న అశ్వజాతి పురుషునికీ వివాహమయితే వారి రతి కూడా చాలా సుఖంగా ఉంటుంది. స్త్రీ పురుషుల అంగ ప్రమాణాలు సరిపోతే చాలు.

2. ఉచ్ఛ రతి : ఆరంగుళాలు యోని లోతుగల స్త్రీకి, తొమ్మిదంగుళాలు అంగం పొడవుగల పురుషునితోను, తొమ్మిదంగుళాలు యోని లోతుగల స్త్రీకి పన్నెండంగుళాలు అంగం పొడవుగల పురుషునితోనూ పెళ్ళయిందనుకోండి. యోని బిగుతు లభించినందువల్ల ఈ రకం రతిలో మగవాడికి కొంతలోకొంత సుఖంగానే ఉంటుంది. కాని, ఆడదానికి ప్రాణ సంకటంగా ఉంటుంది. రతి సమయంలో భర్తయిచ్చే ప్రతీ అఘాతమూ

ఆమె డొక్కలో తగిలి ఆమె ప్రాణం కడగంటి పోతుంది. రతి సమయంలో కడుపునొప్పి అని గోల పెట్టే స్త్రీ లందరకీ ఈరకం జననాంగవైషమ్యమే కారణం. అంతేకాదు. ఈ రకం విషమదాంపత్యం వల్ల ఆడవాళ్ళ గర్భకోశం మెలిదిరిగి నిస్సంతువులవటం కూడా జరుగుతోంది.

3. నీచరతి : పురుషాంగం ఆరంగుళాలు పొడవు, యోని తొమ్మిదంగుళాలు లోతు ఉన్నవనుకోండి. అలాగే పురుషాంగం తొమ్మిదంగుళాల పొడవూ, యోని పన్నెండంగుళాలులోతు ఉన్నవనుకోండి. వారి రతికంటే నీచరతి లేదు. అంగం బాగా చిన్నదైనందున యోని లూజు అయి స్పర్శ సుఖం ఆ యిద్దరికీ లభించదు. ఆమె కాపురుషుని యందు అనురక్తి ఉండదు.

ఈ రకం విషమ దాంపత్యాలు ఏర్పడినందుననే ఐరోపాదేశాలలో Wife Swapping ను చట్టబద్ధం చేశారు. దేవుడు పెట్టిన నియమాలను తెలుసుకోకుండా మానవులు చేసుకున్న పొరబాట్లకు ప్రాయశ్చిత్తంగా ఏర్పడ్డ ఈ సర్దుబాటు గమనించదగ్గది. Wife Swapping అనగా "భార్య మార్పిడి" ఏ రకం దాంపత్యసుఖంలేని నీచరతిపొందేవారు. తమ భార్యల్ని మార్చుకొని సంగమిస్తారు. అందులో రతిసుఖం పొందినవాళ్ళు స్థిర పడతారు. అంతమాత్రాన భార్యల్ని వదులుకోరు. పరాయివాడికి పుట్టినా వారి సంతానాన్ని వదులుకోరు. ఎటొచ్చీ రతివరకూ మాత్రమే భార్యల్ని మార్చుకొంటున్నారు. ఈ సంప్రదాయం భారతదేశంలో ఉంది. పూర్వ కాలంలో కతకుడు, భరద్వాజుడు అను యిద్దరు ఋషులు తమ భార్యల్ని మార్చుకుని రతి సుఖం పొందారని వేదం చెపుతున్నది. ఆంధ్రలో కూడా చాలాచోట్ల యిది జరుగుతున్నది. ఉత్తరాది విషయం చెప్పనక్కర్లేదు. ఈ ప్రక్రియ వల్ల మితిమీరిన వ్యభిచారంగాని, విడాకుల ంగాని, అసూయలుగాని ఉండవంటున్నారు.

4. అత్యుచ్ఛ రతి : పన్నెండంగుళాలు పొడవున్న పురుషాంగం గలవాడు ఆరంగుళాలు యోనిలోతుగల స్త్రీని రమించవలసివచ్చి నప్పుడు

యోని పట్టక నానాయాతనాపడి పోతాడు. సగంలో వాడి అంగం మెలితిపడి నానాబాధ పెడుతుంది. ఇక ఆ అమ్మాయిపడే నరకం చెప్పనక్కర్లేదు. తక్షణం వారి వివాహం విచ్ఛేదం కావాలి, ఉభయులకీ బాధాకరమయిన దాంపత్యం ఎన్నడూ సుఖాన్నివ్వదు.

5. అతి నీచరతి : అలాగే పన్నెండంగుళాలు యోనిలోతుగల స్త్రీ ఖర్మవశాత్తూ ఆరంగుళాల పురుషాంగ ప్రమాణం గలవాణ్ణి పెళ్ళాడిందనుకోండి ఆ యోనిలో ఆ అంగం ఎక్కడో ఈదుతున్నట్లే ఉంటుంది. ఆమెకుగాని, అతనికిగాని ఏ మాత్రం సుఖం ఉండదు. ఇలాంటి స్త్రీ కృతిమాంగాలతోనూ, ఆమె భర్త ముష్టిమైథునంతోనూ తృప్తిపడవల సిందేనా? అంతకన్న వివాహవిచ్ఛేదం మంచిదికాదా?

వివాహ పూర్వమే దాంపత్యసంబంధాలు పెట్టుకున్న స్త్రీలు తమకు తగిన పురుషుణ్ణి, పురుషులు తమకుతగిన స్త్రీలనూ, ఎన్నుకో గలరు. సమరతిగలచోట దాంపత్యం అనురాగవంతమయినట్లుగా యింకె క్కడా ఉండదు. రతి సుఖస్వాదనకోసమే గదా స్త్రీ పురుషులకు వివాహం ఉద్దేశింపబడింది? కనుక సకాలంలో తగిన సర్దుబాట్లు చేసుకుంటే మాత్రం తప్పేముంది? జీవితమల్లా ఏడవడం కన్నా యిది మంచిపనికాదా? -- ఆ ఉద్దేశ్యంతోనే పాశ్చాత్యులు యుక్తవయస్సు యువతీ యువకులకి స్వేచ్ఛా విహారం అనుమతించారు. భారతదేశంలో కూడా భిల్లులుసంతాలు లువంటి వారు వైదికసంప్రదాయాన్ననుసరించి తమ యువతీయువకులకు ఈ అవకాశాన్ని కల్పించారు. అవి "సంబంధాలు". ఈ సంబంధాలతర్వాతనే పెళ్ళి స్థిరపడుతుంది. ఇంగ్లీషువారు డేటింగ్ అనీ, స్టడీ అనీ అంటారు. చాలా మంది మగపిల్లలతో కలియటం డేటింగు అనీ, ఒక మగపిల్లవాడితో చివరకు స్థిరపడటం స్టడీ అనీ అంటారు. వాళ్ళిద్దరూ ఆరు నెలలు స్టడీలో ఉన్నాకనే వాళ్ళకు పెళ్ళిచేస్తారు. కనుక ఇంగ్లాండు, అమెరికా వంటి దేశాలలో సమరతులే గాని విషమ రతిగల దాంపత్యాలు లేవనిచెప్ప వచ్చు. కామశాస్త్రం పుట్టిన మన భారతదేశంలోనే వర్ణవ్యవస్థమూలంగా

విషమదాంపత్యాలూ, దాంపత్య వైషమ్యాలూ ఏర్పడటం దురదృష్టం.

జిల : మనదేశంలో ఆడపిల్లలంతా సగటున 13వ ఏట రజస్వల అవుతారు. రజస్వలయిన ప్రతి ఆడపిల్ల యోనీ రతికి అనుకూలంగా ఉంటుంది. ఆమె స్తనాలు పూర్తిగా వికసిస్తాయి. గర్భకోశం పరిపక్వ మవుతుంది; అండం విడుదల అవుతుంది. కనుక ఆమె గర్భవతి కూడా అవుతుంది. పధ్నాల్గేళ్ళకే పిల్లల తల్లులయిన ఆడపిల్ల లెందరో ఉన్నారు. అంత మాత్రాన ఆడపిల్లకు కామం ఉంటుందనుకోవద్దు. పధ్నాల్గేళ్ళకే మగపిల్లకి కామం ఉధృతంగా పుడుతుంది. స్త్రీని ఊహించినంత మాత్రాన అంగం స్తంభించి, ఎంతకీ చల్లారదు. లోకజ్ఞానం కూడా లేని ఆ వయసు పిల్లవాడు ఏ స్త్రీని రమించినా తండ్రి కాగలడు. కాని వాడికి బుద్ధి పరిపక్వత లేదు. కామపరిపక్వత మాత్రమే ఉంది.

ఆవయసు ఆడపిల్లకు శరీర పరిపక్వత ఉంటుంది; బుద్ధి పరిపక్వత ఉంటుంది. కాని, కామపరిపక్వత ఉండదు. తాను ప్రేమించే పురుషుడు తనను కౌగిలించుకుని పడుకొంటేనే తృప్తి ఆమెకి. ఆ తృప్తి ఆమెకు రతిలో లభించదు. 24 ఏళ్ళ దాకా ఆడపిల్లకి యోనిలో 'జిల' పుట్టదు. మగవాడికలా కాదుగదా! భర్తతో నిత్యమూ రతి జరిపించు కొంటున్నా ఆ రతియందు ఉత్సాహంగాని, కోరికగాని వివాహమయినా, సంతానం లేని ఆడపిల్లకు ఇరవైనాలుగేళ్లు వచ్చేదాకా ఉండవు. అందుకే భర్త ముచ్చట తీర్చటం కోసమే వారు రతికి ఒప్పుకొంటారుగాని, తమకు రతిసుఖం అవసరమయి కాదు.

సంతానం లేని స్త్రీ అని ఎందుకన్నానంటే-- ఇరవైనాలుగు ఏళ్లలోపు యువతి ఒకరిద్దరు పిల్లల్ని కనటంతోనే ప్రౌఢ అవుతుంది. అనగా ఆమె లో కామం మేల్కొంటుంది. అదెలాగో చెపుతాను.

పిల్లలు పుట్ట కుండా భర్తతో కాపురం చేస్తున్న యువతికి ఇరవై నాలుగేళ్ళు నిండిన తర్వాతనూ, అంతకన్నా చాలా చిన్నదై నప్పటికీ ఒక రిద్దరు బిడ్డల్నికన్న స్త్రీ లోను యోని యందు సూక్ష్మక్రిములు ప్రవేశిస్తాయి.

అవే జిలను కలిగించి. రతికోసం ఆ యువతిని పరితపించేలా చేస్తాయి. అప్పట్నుంచీ యువతి పురుషాభిగమనాన్ని కాంక్షిస్తుంది. ఈ సూక్ష్మ క్రిములవల్ల కలిగే జిలనే 'దూల'గా చెపుతారు ఈ రకం 'దూల' మగవాడికి ఉండదు.

దూలను కలిగించే ఈ సూక్ష్మ క్రిములేవీ ఆ భార్యాభర్తల ఆరోగ్యాన్ని చెడగొట్టవు. రతిలో జడంగా పడివుండే యువతిని సుఖలాలసురాలిని చేస్తాయి.

ఇరవైనాలుగేళ్ళలోపు పిల్లలు కలగని యువతిని ఆర్థించి చెప్పు దెబ్బలు తిన్న వాళ్లెందరో ఉన్నారు. వాళ్లు చాలా అల్లరిపాలయ్యారు. వాళ్లే ఆవయసులోపు పిల్లలతల్లుల్నీ, ఆ వయసు దాటిన ప్రౌఢల్నీ అర్థించి ఉంటే అంగీకరింపబడి ఉండేవారు. అంగీకరింప బడకపోయినా అల్లరిపాల్పడే వారు కాదు. దానికి ఈ 'దూల' పుట్టుకయే కారణం.

ఈ దూల రతివల్లగాని తీరదు. కనుక అది తీరేదాకా భర్త ప్రౌఢ స్త్రీని రమించవలసి వుంటుంది. శీఘ్రస్కలనం గల భర్తలకిది పెద్దసమస్య అయి కూర్చుంటుంది. అందుకే మన ప్రాచీనులు ఆడవాళ్లకు అయిదుగురు భర్తలవరకు విధించారు. అయిదుగురితో తిరిగే స్త్రీ స్వైరిణి (జారిణి) కాదన్నారు.

దూలను కలిగించే ఈ సూక్ష్మ క్రిములు సాధారణంగా రతిలో శాంతిస్తాయి. రతి తగినంత లభించకపోతే స్త్రీ హస్తరతికి పాల్పడు తుంది. దానితో తప్పకుండా శాంతిస్తాయి.

అయినా శాంతించని స్థితి ఉంటే అదివ్యాధి. మొనీలియాసిన్ క్రిములు పసుపు పచ్చని స్రావాలను, గనేరియా క్రిములు ఆకుపచ్చని స్రావాలను విడుదల చేస్తాయి. అప్పుడు యోని దుర్వాసనతో, భరించలేని దురదపెడుతుంది. గనేరియా వ్యాధి స్త్రీలకు కలిగించే యోని కండూతిని భరించలేకయే ఆమె వ్యభిచరిస్తుంది. అయినా అది చల్లారదు.

ఈరకం యోని వ్యాధులకు చికిత్సలున్నాయి.

ఆరోగ్యకరమైన క్రిములవల్ల కలిగే స్రావం తెల్లగా ఉంటుంది. దుర్వాసన ఉండదు. బట్టపై మరకలు నిలిచిపోవు. తడిపితేపోతాయి. దీనినే తెల్లబట్టఅని లోకవ్యవహారంలో చెపుతారు. ఇది అనారోగ్యంకాదు కనుక దీనికి వైద్యచికిత్స అవసరం లేదు. రతి ఒక్కటే తగువైద్య చికిత్స.

నీచరతులయందు స్త్రీ పురుషులిద్దరికీ స్పర్శసుఖంగాని, బాధగాని ఉండవు. ఎటొచ్చీ సూక్ష్మక్రిములవల్ల కలిగే 'జిల' ఆమెకు రతివల్ల ఎక్కువయి మదనతాపం పడుతుంది; ఆక్రోశిస్తుంది; భర్తని అవమానిస్తుంది.

ఉచ్చరతులయందు యోని చిన్నదై పురుషాంగం పెద్దదయిన కారణంగా అంగసమన్వయం లేక రతి సుఖం లభించదు; బాధదుర్భరమై పరస్పరద్వేషమూ, దుఃఖమూ ప్రబలుతాయి, అందుకే వారికి వియోగము, విడాకులు తప్పనిసరివవుతున్నాయి.

*

11

మన్మధావస్థలు

ఆడపిల్లలంటే మగపిల్లలకి, మగపిల్లలంటే ఆడపిల్లలకి బాల్యంలో
సిగ్గేర్పడుతుంది. అయినా ఒకరి జననాంగాలను ఒకరు చూడాలను
కుతూహలం వారి మనస్సుల్లో ఉంటుంది. పిల్లలు ఎక్కడినుంచి, ఎలా
పుడతారన్న తాత్త్వికాలోచనలు ఆ రోజుల్లోనే బయలుదేరి కొంతవెల్లడయినా,
ఎక్కువపాలు అణగారిపోతాయి. లేదా తప్పుడు సమాచారంతో తాత్కా
లికంగా తృప్తిపడి యవ్వనం రావటంతో వెర్రితలలు వేస్తాయి.

యవ్వనం వస్తుంది. దాంతో మగపిల్లవాడికి అణచుకోలేని కామం
ప్రాదుర్భవిస్తుంది. యవ్వనంతో ఆడపిల్లకు వక్షోజాలు పెరగటం, రజస్వల
కావటం ప్రారంభిస్తాయి. మనస్సులో తల్లితనం ప్రాదుర్భ విస్తుంది.
కామం మాత్రం ఉండదు. రతికేళికుతూహలం మాత్రమే పుడుతుంది.
దానికితోడు భయమూ, సిగ్గూ అవమానమూ ఆవరిస్తాయి. యోని చెమర్చటం
ప్రారంభిస్తుంది. అదే యువకుడయితే కలల్లోకి ఆడపిల్లలు వచ్చేసి,
అంగస్తంభనం కలిగించి నిద్దట్లోనే స్ఖలింపజేస్తారు. ఆడపిల్లలకు మగ
పిల్లలతో రతి జరుగుతున్నట్లు కలలురావు .కనుక వారికి నిద్రాస్ఖలనాలు
ఉండవు. యోని చెమరింపులు మాత్రం రాత్రింబవళ్ళు ఉంటాయి.

ఏమయినా ఆడపిల్లకు యవ్వనం రావటంతో పురుషస్పర్శ కావా
లనిపిస్తుంది. శరీరమంతా మెలికలు తిరిగిపోతుంది. పక్కన మగవాడుంటే
చుట్టుకోవటానికి అభ్యంతరపడదు. కాని రతికోసం కాదు. అదే యువకు
డయితే ప్రతివాడూ యువతి స్తనాల కేసి చూస్తూ ఆమెతో రతికోసం
పరితపించిపోతాడు. ఊహలతో ఊళ్ళేలతాడు, కలలుకంటాడు.

యువతీయువకుల స్వభావాలు ఈ విధంగా పరస్పర విరుద్ధంగా

ఉండడటంతోనే చాలా సమస్యలొస్తున్నాయి. ప్రతీయువకుడూ ఏదో యువతి చెయ్యిపట్టుకోవటం, ఆపిల్ల హడలిపోయి, అల్లరిపెట్టటంవంటివి సర్వసామాన్యమవుతున్నాయి.

అలాంటి ఒకటి రెండు పరాభవాలు జరగటంతో మగపిల్లవాడు పిరికి పడి హస్తరతికి లోనవుతున్నాడు. వ్యభిచరించి సుఖవ్యాధులు తగిలించుకున్నవాడు కూడా రతిభయంతో హస్తరతికి పూనుకొంటున్నాడు. దానితో వాని ఆరోగ్యం సర్వనాశనమవుతోంది.

తిండిపుష్టి గల దేశం మనదికాదు, కనీసం కండపుష్టి అయినా లేకుండా మన మనుష్యులు దుర్బలులై, హస్తరతికి పాల్పడి అనతికాలం లోనే నపుంసకులైపోతున్నారు.

అలాకాక సకృత్తుగానయినా యవ్వనంలో శరీర వ్యాయామం చేస్తున్నవారున్నారు. కఠినబ్రహ్మచర్యవ్రతాన్ని పాటిస్తున్న ఈ యువకులు శరీర వ్యాయామం ద్వారా కండపుష్టిని, తద్వారా బలాన్నీ సమకూర్చుకొంటున్నారు. శరీరవ్యాయామంవల్ల చక్కని నిద్రని పొందుతున్నారు. యవ్వనాన్ని వీర్యవంతం చేసుకొంటున్నారు. ఆరోగ్యంతో నూరేళ్ళు జీవించగలుగుతున్నారు.

ఈ విధంగా హస్తరతికి పాల్పడకుండా కఠిన బ్రహ్మచర్య జీవితాన్ని గడిపేవారు ఎప్పుడో ఏ యువతి సౌందర్యానికో ముగ్ధులై, ఆమెను వరిస్తే వారికే ఈ మన్మథావస్థలు అనుభవమవుతాయిగాని హస్తరతి చేసుకునే వాళ్ళకుకాదు. వీళ్ళకు మగతనమేలేదు. మగసిరిగల బ్రహ్మచారుల గురించి మనం యిప్పుడు చెప్పుకొంటున్నాం.

మనస్సును మథించటమే మన్మథం. ఆరకం మన్మథావస్థల-గురించి యిప్పుడు చెప్పుకుందాం.

1. అభిలాష : మగపిల్లల్ని ఆడపిల్లలు, ఆడపిల్లల్ని మగపిల్లలూ చూసుకొంటూనే ఉంటారు. ఆచూపువేరు. కాని ఎక్కడో ఎవరో అమ్మాయి కళ్లల్లో చూసేసరికి గొప్పకాంతులు కనిపిస్తాయి. ఆ అబ్బాయి సిగ్గుపడి

పోతాడు. అలాగే అతని కళ్ళల్లోనూ ఆమె గొప్పకాంతుల్ని చూసి సిగ్గు పడిపోతుంది. ఉభయులూ సిగ్గుతో తమ ముఖాలను ప్రక్కకుత్రిప్పు కుంటారు. మళ్ళీ మళ్ళీచూస్తారు. చూడకుండా ఉండలేరు.చూస్తూ ఉండలేరు. అంటే వారిలో ''అభిలాష'' పుట్టిందన్నమాట!

2. చింత : ఆ అమ్మాయి కనుమరుగైనప్పట్నుంచీ ఒకటే చింత. వెతకటం ప్రారంభిస్తాడు. వాకబు చేస్తాడు. ఎలాగో చూడాలి! ఇలాగే ఆ అమ్మాయికీ చింత బయలుదేరుతుంది.

3. అనుస్మరణం : అస్తమానూ ఆ అబ్బాయి గురించే ఆ అమ్మాయి తన స్నేహితురాళ్ళకు చెపుతూ వుంటుంది. అలాగే ఆ అబ్బాయి కూడా ఆ అమ్మాయి గురించి తన స్నేహితులతో చెపుతాడు. ఇది అనుస్మరణం. దీనివల్ల వాళ్ళ మనస్సుల్లో ఉన్న ఆకాంక్ష మరింత బలపడుతుంది.

4. గుణకీర్తనం : ఆ అమ్మాయి మంచితనం గురించీ, అందం గురించీ అతనూ, అతని మంచితనం గురించీ, గుణాలగురించీ ఆమె చాలా గొప్పగా చెప్పుకుంటారు. అలాంటి మరొకరు లేరనే వారి నమ్మకం.

5. ఉద్వేగం : వారి ప్రేమలు నాల్గవస్థాయిలోకి వచ్చేసరికి కొంచెం అదుపు తప్పిపోతాయి. ఒకరినొకరు కలుసుకోవటం కోసం రహస్యంగా ప్రయత్నాలు ప్రారంభిస్తారు. ఆవేశం ఎక్కువవుతుంది.

6. విలాసం : ఈ అవస్థలో కూడా వారు ఏకంకా గల అవకాశాలు లభించకపోతే ఏకాంతంలో కూర్చుని ఒకర్ని తలచుకొంటూ ఒకరు ఏడవటం ప్రారంభిస్తారు.

7. ఉన్మాదం : దానితో వారికి పిచ్చెత్తి నట్లవుతుంది. పిచ్చి వాగుడు, పిచ్చిచేష్టలు ప్రారంభమవుతాయి.

8. వ్యాధి : అది వ్యాధిలోకి దింపుతుంది. వి అనగా మిక్కిలి. అధి అనగా మానసిక వేదన. మిక్కిలి మానసిక వేదనవల్ల కలిగే శరీర తాపానికే

“వ్యాధి” అని పేరు.

9. జడత్వం : ఇదొకరకం మూర్ఖత్వం. ప్రపంచంతో తమకు సంబంధంలేనట్లు జీవచ్ఛవాలు మాదిరిగా జీవిస్తారు. పరధ్యానంగా ఉంటారు. అరుచి, ద్వేషము, ఆత్మహింస వీరి లక్షణం.

10. మరణం : జడత్వం పొందిన దశలో ఎవరియందూ, దేనియందూ లాలస ఉండదు. అది మరణానికి దారి.

కామం బలీయమయినప్పుడు కలిగే పరిణామాలివి. ఈ పరిణామంలోకి దిగజారుతున్న యువతీయువకుల నిజస్థితిని తెలుసుకొని వారికి వివాహం చెయ్యటమొక్కటే పెద్దలకర్తవ్యం. నిష్కారణంగా కుమిలి కుమిలి చావటం కన్నా ప్రేమించిన వారితో కలిసిజీవించటం మంచిదికాదా?

☆

12

వయోభేదాలు

వయస్సును అనుసరించి కామం ఏర్పడుతుంది. కనుక స్త్రీ పురుష జాతుల్ని మరో నాలుగు వర్గాలుగా విభజించవలసి వున్నది.

1. బాల్యం : బిడ్డపుట్టినప్పట్నుంచీ అయిదేళ్ళదాకా శైశవావస్థ ఉంటుంది. అక్కడ నుంచి బాల్యం ప్రారంభమవుతుంది. కాని, కామ భావనలు 8వ ఏటగాని రావు. అది జిగీష మాత్రంగానే ఉంటుంది. ఎటొచ్చీ 12 వ ఏటనుంచి మదన వికారాలు అంకురించటం ప్రారంభిస్తాయి. 16వ ఏటవచ్చే సరికి బాలబాలికల జననాంగాలు పరిపక్వమై సంధాన యోగ్యమైన యవ్వనంలోకి ప్రవేశిస్తారు. కనుక స్థూలంగా 12వ ఏటి నుంచి 16వ ఏటిదాకా యవ్వనాంకురదశయైన బాల్యం జరుగుతుందని చెప్పుకుందాము.

2. యవ్వనం : యవ్వనంలోకి వచ్చేసరికి మగపిల్లల్లో "రాగం" (అనగా అంగ స్తంభన) బలీయమై స్త్రీ సంపర్కాన్ని కోరుతుంది. ఆడదంటే భయం ఉంటుందిగాని, కామాన్ని అణచుకోవటం కష్టమవుతుంది. అలాగే ఆడపిల్లల్లో కామానుభవమంటే భయం ఎక్కువగా ఉంటుంది. కనుక రతి లాలసుడుకాని యువకుడు కేవలం తన కౌగిలిలోకి తీసుకుంటే చాలునన్న భావన కలుగుతుంది. దీనికే అనురాగమని పేరు. రతిని కోరే మగవాళ్ళనందర్నీ ఆమె పశువులుగా భావిస్తుంది. ఆమెకు కామసుఖం కేవలశరీర స్పర్శలోనే లభిస్తుంది. రతిలో కాదు.

3. ప్రౌఢత్వం : మగవాడికి 30 ఏళ్ళకీ, ఆడదానికి 24 ఏళ్ళకీ

ప్రవేశిస్తుంది. ఈ వయసులో స్త్రీ రతిలాలసురాలయి ఉంటుంది. పురుషుడు బుద్ధి నైశిత్యలాలసుడై జిజ్ఞాసుడై ఉంటాడు. ఆమెలో కామం పెరుగుతుంది. అతనిలో రిరంస (లిబిడో) తగ్గుతుంది. రతి సామర్థ్యం పెరుగుతుంది.

4. వార్థక్యం : ఏభయిసంవత్సరాలు వచ్చిన స్త్రీకి తొందరలో ముట్లెగిస్తాయి. మానసిక స్థిమితం అస్తవ్యస్తమవుతుంది. చిరాకు, కోపం ఎక్కువవుతాయి. ముట్లెగించటంతో గర్భధారణ శక్తి నశించిపోతుంది. యోని క్షీణించటం, ఎండిపోవటం ప్రారంభమయి ముదురుతున్న వయస్సుతో బాటు ముదిరిపోతాయి. మగవాడికి అంగస్తంభనం సరిగా ఉండదు. శీఘ్రస్కలనాలు, రతిమధ్యలో స్తంభనవైఫల్యాలు ప్రారంభమవుతాయి. క్రమక్రమంగా జిహ్వాచాలప్యమేతప్ప రతి చేసే శక్తి నశిస్తుంది. నపుంసకత్వం ప్రాప్తిస్తుంది.

అప్పుడే భార్యాభర్తలిద్దరూ అనురాగవంతులై ఒకరికోసం ఒకరు పరితపిస్తారు.

పూర్వకాలంవాళ్ళు ఆడపిల్ల తొలిరజస్వల కాకుండానే పెళ్ళిచేసే వారు. అలా పెళ్ళి చేయటంవల్ల ఆ వధూవరులిద్దరిలోనూ నునుసిగ్గు దొంతరలు పెరిగి అన్యోన్యానురాగం పెంపొందేది. అతనికి పదహారేళ్లు, ఆమెకు ప్రథమ రజస్వల పూర్తి కావటంతో వారికి సంధానం ఏర్పాటు చేసేవారు. కామాంగాలు పరిపక్వం కానిదే ఆడపిల్ల రజస్వల కాదుగదా! ఈ రకం శోభనాలు గ్రీష్మంలోనూ, శరత్కాలంలోనూ జరిగేవి. అవి ఆ వయసు వాళ్ళకి ఎక్కువ కామప్రేరకంగా ఉంటాయి. బాల శరీరం పల్చగా ఉంటుంది. గ్రీష్మతాపాలు పల్చని శరీరంగలవాళ్ళకి సుఖాన్ని స్తాయి. అవే గ్రీష్మతాపాలు కొవ్వుపట్టిన యువతి శరీరానికి ఆప సోపాలు కలిగిస్తాయి. శరత్కాలం మరీమంచిది, ఎండలు వెనకబడతాయి. చలి పూర్తిగా ప్రవేశించదు. పుచ్చ పువ్వుల్లా పరచుకొన్న వెన్నెల అల్పశరీరాలకు ఉల్లాసకరంగా ఉంటుంది. బాలకు సహజంగా కామం ఉండదు. బాలునికే

కామం ఉద్ధృతంగా ఉంటుంది. కనుక అతను స్వసుఖంకోసం కాలనియమం లేకుండా ఆమెను రాత్రింబవళ్ళు సంభోగిస్తాడు. పెరుగుతున్న యవ్వనం కనుక అలసటా, సొలసటా ఉండవు.

యువతితో సంపర్కానికి శ్రావణభాద్రపదమాసాలు, కార్తీక మాసం చాలా మంచివి. విప్పారిన యవ్వనంతో పరిపూర్ణమయిన ఆ మదవతి శరీరానికి చలి చక్కిలిగింతలు కలిగించి భర్త శరీర పరిష్వంగాభి లాషను పెంపొందిస్తుంది.

ఇక ప్రౌఢ స్త్రీకి మార్గశిరపుష్యమాసాలు, మాఘ ఫాల్గుణమాసాలు చాలా సుఖంగా ఉంటాయి. ప్రౌఢస్త్రీ సంగమమే ప్రౌఢునికి ఆనందంగా ఉంటుంది. ఎటొచ్చీ సమర్థత లోపించిన వానికి సైతం ప్రాణసంకట మవుతుంది. బాల్య యవ్వనాలలో లేని రతి లాలన ఆమెలో ప్రౌఢవయః పరిపాకం వల్ల కలుగుతుంది. భార్యకు ఈ వయసు వచ్చినప్పుడే మగ వాళ్ళు మనోవ్యధకు లోనవుతారు. పూర్వంవలె ఆమె భర్త శీఘ్రస్కలనంతో సరిపెట్టుకోలేదు. ఇంకాస్త కావాలని నోరువిడిచి అడుగుతుంది. భర్త శరీరాన్ని తన శరీరానికి గట్టిగా హత్తుకొంటుంది. ముగించి లేచిపోతుంటే నడుముకు చేతులేసి నొక్కిపెడుతుంది. తుంటిని ఎగరవేసి ఎదురొత్తులు ఒత్తుతుంది. పురుషాంగాన్ని చేతపట్టుకుని ఊపుతుంది. అది ముడుచుకు పోతే ఏడుస్తుంది. తన దురదృష్టాన్ని తిట్టుకొంటుంది, తిడుతుంది. కామానుభవ సమయంలో బూతులాడుతుంది.

ఏభయిఏళ్ళు నిండిన స్త్రీ, ఆరిపోయే ముందు దీపమూ ఒక్కలా వెలుగుతాయి. ఆమెకు జీవితం, అనుభవం అయిపోతున్నాయన్న భయం పట్టుకొంటుంది. బాల్యం అదేదో తెలియకుండానే గడిచిపోయింది. యవ్వనం సిగ్గుతో గడిచిపోయింది. సంతానంతో గడిచిపోయింది. ప్రౌఢత్వం అసంతృప్తితో, సంఘర్షణలతో గడిచిపోయింది. జీవితావసానదశలోనైనా సంతృప్తిగా అనుభవించాలన్న ఆవేదన ఆమెలో ఎక్కువవుతుంది.

పిల్లల బాధ్యతతో, సంపాదనకోసం పడేతాపత్రయంలో, ఉద్యోగపు

ఆవేదనలతో అతని మనస్సు చితికిపోయి, భయంకరమైన రిటైర్మెంటు రాక్షసిని, అనంతరపు నిరుద్యోగాన్నీ ఎలా ఎదుర్కోవాలన్న చింతతో సత మతమయి,జవసత్వాలుడిగి ఏభయి అయిదేళ్ళ వయసులో ఉంటా డతను. తోసినా కదలని వయస్సది. సెల్ఫుస్టార్టరు ఏనాడో చెడిపోయింది. ఆమె కోరికల్ని అతనేమి తీర్చగలడు?

వార్ధక్యం ఆయింట్లో రగిలించిన కుంపటి సెగలవి! ఇదీ నాగరిక వ్యవస్థ.

యువతీయువకుల సంగమంవల్ల ఉభయులకూ యవ్వనం వృద్ధి అవుతుంది. ప్రౌఢ స్త్రీ సాంగత్యంతో మగవాడికి బలం క్షీణించిపోతుందట! కనుకనే క్రమక్రమంగా వార్ధక్యం వస్తుందన్నాడు. ఇక వృద్ధ స్త్రీతో సంగ మం వల్ల మరణమే ప్రాప్తిస్తుందన్నాడు. అరవై ఏళ్ళ అడదాని యోని ఎండిపోయి ముళ్ళకంపవలె ఉంటుంది.

ముట్టుడిగిన స్త్రీలకు కామం బాగా తగ్గిపోతుంది. ఉభయులకూ రతేచ్ఛ ఉండదు. అప్పుడప్పుడు రతి ప్రయత్నం జరిగినా ఆయాసంతో విఫలమయి నిరాశపడతారు. ఎప్పుడూ ఆ గడిచిన రోజుల్ని తలచుకొంటూ ముచ్చటపడతారు. నిశ్శరీరమయిన మానసికానందం వారికి ఆ వయసు లోనే లభిస్తుంది.

బాల్యంలో పుష్పవతి అయిన ఆడపిల్ల భర్త ఎంతమచ్చిక చేసినా రవిక ముడివిప్ప నివ్వదు. పరికిణీ పై కెత్త నివ్వదు. ప్రతిసారీ ఎన్నెన్నో మంచి మాటలుచెప్పి వశం చేసుకోవలసి వుంటుంది. లజ్జలు ఎక్కువగా ఉండే వయస్సది. అతని ముందు పడుకోదు. కూర్చుని ఉన్నప్పుడే ఆమెను వశపరచుకోవాలి.

యువతికి కొంత కామన ఉంటుంది. కనుక భర్తతోబాటు మంచం మీద పడుకొంటుంది. ఎటొచ్చీ మూడంకె వేస్తుంది. ఆమెను ఆలింగన చుంబనాలచే లాలిస్తే రతికి ఒప్పుకొంటుంది.

ప్రౌఢ స్త్రీ రతికి ఆహ్వానిస్తుంది. రతి సంతృప్తిని కాంక్షిస్తుంది.

ఏ పరిస్థితుల్లోనూ పురుషుడు భార్యయందు రతికి తగిన ఆవేశస్థితి కలగకుండా రమించకూడదు. చలిగా ఉన్నప్పుడే దుప్పటివల్ల సుఖం కలుగుతుంది. వాతావరణం ఉక్కపోతగా ఉన్నప్పుడు దుప్పటి కప్పుకొంటామా? అలాగే ప్రియురాలిలో రతికి ఉన్ముఖత కలిగినప్పుడు రమిస్తేనే యోని విప్పారి, మృదువై, సుఖస్పర్శను కలిగిస్తుంది. లేనప్పుడు ముళ్ళకంపవలె గుచ్చుకొని, అంగపూర్వచర్మానికి నిలువుగాటు వేస్తుంది.

రతి లాలసతో స్త్రీలు సిగ్గు విడిచి, చిరుచెమటలు పోసినముఖార విందంతో ఆపసోపాలు కురుస్తూ, నిట్టూరుస్తూ, అనిర్వచనీయమైన ఆవేదనకు లోనవుతారు. అదే సుఖం.

భర్తచే ఎంత సేపులాలింపబడితే అంత ఎక్కువగా ఆమె శరీరం ఉప్పొంగిపోతుంది. ఆమె రతిలో అంత ఎక్కువ సుఖిస్తుంది. భర్తనుఅంత ప్రాణాధికంగా ప్రేమిస్తుంది. తన ప్రాణాలను కూడా తృణ ప్రాయంగా అర్పిస్తుంది. ఆ భర్త చనిపోతే అతనియందు ప్రేమ కొద్దీ ప్రాణత్యాగం చేసి సతీత్వాన్ని పొందుతుంది. లేదా జీవితాంతం వైధవ్యాన్ని అనుభవిస్తుంది.

ఆ అనురాగమే లేకుంటే ఆ భర్తనీ, అతని పిల్లల్ని వదిలి మనసారా ఆరాధించే వాడికి ప్రాదాక్రాంతమవుతుంది.

అందుకే అందరూ మా "ప్రణయకళ" చదవాలి.

లాలించి రమించే భర్తయందే ఏ స్త్రీ కయినా మక్కువ. భర్త నుంచి లాలనగాక దండన లభించిన పక్షంలో పైవాడెవడు లాలించినా ఆమె పరవశురాలవుతుంది. ఈ రకం పారవశ్యాన్నే జారత్వమని లోకులు వ్యవహరిస్తున్నారు. భర్త చాటున జరిగిన రంకుతనానికే జారత్వమని పేరు. భర్తను విడిచిపోయిన దానికి పారవశ్యతేగాని జారత్వ దోషం లేదు.

13

ఆలింగన భేదాలు

అందుకే ఆడదానిని ఎలా ఆలింగన చేసుకోవాలో చెప్పవలసిన ఆవశ్యకత ఏర్పడింది.

ఆలింగనమంటే కౌగిలించుకోవటం. ఇది రతికి ప్రస్తావన. మగవాడు కౌగిలించుకున్నప్పుడే స్త్రీమూర్తి కరగటం ప్రారంభిస్తుంది. ఆమె శరీరంలో ఉద్రేకానికి అంకురార్పణ జరుగుతుంది. పురుషుడు కౌగిలించుకునే వరకూ స్త్రీలో మదనవికారం కలగదు. అందమైన ఆడదాని చనుగవా చూచినంతమాత్రనే మగవాడికి కామోద్రేకం కలుగుతుంది. అధే స్త్రీ పురుషులిద్దరికీ తేడా. కనుకనే స్త్రీ శీలాన్ని నిష్కారణంగా శంకించ కూడదని చెపుతున్నాము. మగవాడికున్నట్లుగా స్త్రీలకు మానసిక వ్యభిచారం లేదు.

ఈ ఆలింగనాలు పదిరకాలుగా ఉన్నాయి. స్త్రీ వయసునుబట్టి ఏ ఆలింగనం సమంజసంగా ఉంటుందో దానిని ప్రయోగించాలి. అదే నేర్పు.

1. స్పృష్టకం : అనగా తాకటం. నవయవ్వనంలో ఉన్న అమ్మాయితో ప్రేమకలాపాలు ప్రారంభించేవారు ఏదో వంకని తాకటం జరగాలి. ఏదో పనిమీద అటూ యిటూ తిరుగుతూ ఆమె శరీరాన్ని ఒకసారి, స్తనాలను ఒకసారి రాసుకొంటూ తిరగాలి. ఇలా ఒకరినొకరు చాలారోజులపాటు రాసుకొంటూ, పూసుకొంటూ తిరిగితేగాని వారి మధ్య ప్రేమ అంకురించదు. పొరబాటును నయినా ఆమె స్తనాలను చేతులతో పట్టుకోకూడదు. ముద్దుపెట్టుకోకూడదు. అలా జరిగితే పరాభవం తప్పదు.

శోభనం మూడురోజులూ నవవధూవరులు ఈ స్పృష్టకాన్నే ఆచ

రించాలి. అంతే గాని రతిని చేయకూడదు. ఆలుమగలు కనుక ఒకరి ఒడిలో ఒకరు పడుకోవచ్చు. స్తనాలతో సహా శరీరాన్నంతనీ నిమరవచ్చు. ఎటొచ్చీ ఊరువుల్నిగాని, ఊరుసంధినిగాని ముట్టుకోకూడదు. అలా చేయటం వల్ల నవవధువు బెదిరిపోతుంది. "కార్యం" జరిగిన తరువాత ఈ ఆలింగనం అక్కర్లేదా?

ఎన్నేళ్ళ నుండి కాపురం చేస్తున్న వారయినా, ఎంతమందిపిల్లల తలిదండ్రులయినా రతికి ప్రస్తావనగా భర్త తనభార్య శరీరాన్ని అరచేతి తో నిమరటంతో రతికి ప్రస్తావన చెప్పాలి. అది మర్యాద. నిన్ను రమిం చాలని నాకు ఉత్సుకతగా ఉందని భర్త చెప్పకుండానే భార్యతో చెప్పిన వాడవుతాడు. ఆ స్పర్శకే స్త్రీ ఎంత వయస్సుగల దయినా పులకిస్తుంది.

2. పీడితం : భార్య శరీరాన్ని గట్టిగా ఏగోడకోవత్తి భర్త తన శరీ రంతో నొక్కటం రెండవది. ఇలా నొక్కినప్పుడు స్పృష్టకంతో అంకురించిన అనురాగం ఆమెలో దృఢమవుతుంది. ఈ రకం కౌగిలింతల్ని కన్యలు భరించలేరు. భర్తతో కాపురం చేసే స్త్రీలంతా యిష్టపడతారు. కనుక ఏ గోడకో, బీరువాకో ఆన్చుకొని భర్త తన భార్యను గాఢాలింగనం చేసుకోవాలి. ఇలా భర్త కౌగలించుకున్నప్పుడు బాల బిత్తరపోతుంది; యువతి నును సిగ్గుతో తలవొంచుకొంటుంది. ప్రౌఢ తిరిగి అదే విధంగా భర్తను కౌగి లించుకొంటుంది. వృద్ధ నవ్వుతూ తిరస్కరిస్తుంది.

3. లతా వేష్టితం : అనగా లతవలె చుట్టబెట్టుకోవటం. భార్య శరీరాన్ని లతలా చుట్టుకొని భర్త ఆమె ముఖాన్ని పై కెత్తి పెదవులపై సుతారంగా ముద్దుపెట్టుకొంటే అది లతావేష్టితం. యువతి అయితే ఇదే విధంగా తన సర్వ శరీరంతోనూ భర్త శరీరాన్ని చుట్టుముట్టి, అతని ముఖాన్ని అడుగుకు లాగి, అడుగు పెదవిని కొరుకుతుంది. ఇది ఆమెలో కామం ప్రగాఢమైనప్పటికి విషయం.

భర్త తన భార్యకు అంత చనువివ్వాలి. అప్పుడే అది నిజమైన దాంపత్యం. భార్యకు సెక్స్ ఎడ్యుకేషన్ యివ్వవలసినవాడు భర్తయే. కనుక

అతనికి అది ముందుగా అవసరం.

4. వృక్షాధిరూఢం : ఈ ఆలింగనంలో చెట్టు ఎక్కినట్టు ఎక్కటం జరుగుతుంది. శరీరపుష్టి గల భర్త నిలబడి మొంగాలు మడచి వుండగా లతాంగి అతని తొడెక్కి, నడుముపట్టుకొని, ముఖాన్ని తనవైపు లాక్కుని పెదాలపై ముద్దుపెట్టుకొంటుంది. లేదా అతను నిలబడి ఉండగా అతని నడుముకు చుట్టుకొని కొబ్బరిచెట్టు ఎక్కినట్లు ఎక్కుతుంది. భార్య శరీరం స్థూలంగా ఉండి భర్త శరీరం అల్పంగా వుంటే అతడీరకం ఆలింగనాలు చేసుకోవచ్చు.

5. తిలతండుల : నువ్వులూ, బియ్యమూ కలబోసినట్లు భార్యాభర్త లిద్దరూ పెనవేసుకు పడుకోవటం. ఉభయుల వక్షస్థలాలు దూర దూరంగా ఉంటాయి. ఆమె స్తనసౌందర్యం అతనికి కామోద్దీపనాన్ని కలిగిస్తుంది. భార్యాభర్తల్లో ఒకరు తెల్లగానూ, ఒకరు నల్లగానూ ఉంటే వారి కౌగిలి తిలలూతండులాలూ కలిసినట్లుంటుంది.

6. క్షీరనీరం : పాలూ నీరూ కలిస్తే పాలే అవుతాయి. భార్యాభర్తల శరీరాలు మనస్సులూ ఒక్కటికావాలి.

తిలతండులంలో భార్యాభర్తలు గాఢంగా కౌగిలించుకుని అలాగే నిశ్చలంగా గంటపైగా ఉండిపోతారు. క్షీరనీరంలో ఉభయులూ కదులుతూ తరంగ సంచలనం చేస్తారు.

7. జఘనోపగూహనం : అయితే యింతవఱకూ జరిగే ఏ ఆలింగనం లోనూ భార్యాభర్తల జఘనాల రెండూ ఒకదాని నొకటి సంస్పర్శించ కూడదు. జఘనమనగా మొలప్రదేశం. జననాంగాలుండే భాగం.

స్త్రీ కామోద్రేకం ప్రబలగానే తనంతతాను తన జఘనంతో అతని జఘన ప్రదేశాన్ని బలంగా నొక్కి, అంగప్రవేశం చేసుకొంటుంది. అలా చేసుకోవటాన్నే జఘనోపగూహనం అంటాము.

8. కుచోపగుహనం : భార్య ఎప్పుడయితే అంగప్రవేశం చేసుకొందో అప్పుడు భర్త ఆమె స్తనాలను తన వక్షస్థలానికి హత్తుకొనికుమ్ముతూ

ఆలింగనం చేసుకోవాలి. అంతేగాని చేతితో పిసకకూడదు. నోటితో కొరకకూడదు.

9. ఊరూపగూహనం : భర్త ఎప్పుడయితే తన స్తనాలను వక్షస్థలంతో క్రుమ్మటం ప్రారంభించాడో అప్పుడే ఆమె వివశురాలవుతుంది. అపగానే అతని తొడని తన తొడల మధ్యకు యిరికించుకొని గాఢంగా నొక్కడం జరుగుతుంది.

10. లాలాటికం : ఎప్పుడయితే ఆమె తన తొడల్ని బంధించి తన కామలాలపతను వ్యక్తం చేసిందో వెంటనే భర్త తన నుదుటిని ఆమె నుదిటిమీద ఆన్చి, కళ్ళల్లో చూడాలి. రెండుమదపు పొట్టేళ్ళు తమ కొమ్ములతో ఢీకొనటానికి సిద్ధంగా ఉన్నప్పుడు చూసే చూపులవి. "సై" అంటే "సై" అన్నమాట!

చెప్పటానికి పది రకాల ఆలింగనాలుగా యివి కనిపించినా, నిజానికి దంతా ఒకే ఆలింగనమని చెప్పాలి. ఒకే ఆలింగనంలోని పది దశలు. ఈ పది దశల్లోనూ భార్యాభర్తల మధ్య కుమ్ములాట జరిగిన తర్వాత ఎంతటి అల్పకాముకులకయినా కామోద్దీపనం కలుగుతుంది.

స్వతహాగా కామం లేని స్త్రీలకు కామోద్దీపన కలిగించటానికి పనికి వచ్చే ఈ ఆలింగన విశేషాలన్నీ నపుంసకుడికి సైతం పుంసత్వాన్ని కలిగించ గలవు. ఇవేవీ లేకుండా సూటిగా రతికి ఉపక్రమించేవాడే అంగస్తంభనం పొందక పరాభవం పొందుతాడు.

*

14

చుంబన భేదాలు

స్పృహ, నిస్పృహ అన్నవి మనస్సుకు సంబంధించినవే అయినా వాటి తరంగాలు నాడీమండలం ద్వారా సమస్త శరీరానికి ప్రసరిస్తాయి. ఈ విషయంలో లింగభేదం లేదు. ఈ రకం ప్రసరణకే కామ పరంగా ప్రేరణ అని పేరు. ఆ ప్రేరణతో వారి శరీరాలు ఉన్మత్తమవుతాయి. చెవులకు శబ్దం సరిగా వినబడదు; కళ్లు కైపెక్కుతాయి. ఒళ్ళు మత్తెక్కుతుంది. జననాంగాలు స్తంభించి సలుపుతాయి. శరీరాలు పులకిస్తాయి. ఈ స్థితినే మదం (ardent sexual passion) అంటాము. చిత్తుగా తాగినవాడు ఏ స్థితికి చేరుకొంటాడో కామోద్రిక్తుడు అదే స్థితికి చేరుకొంటాడు.

అలా చేరుకోవటం కోసమే ఈ ఆలింగన, చుంబన, నఖక్షత, దంతక్షతాదులు ఉద్దేశింపబడ్డాయి. ఇవన్నీ కలిసి బాహ్యారతి అని చెప్పబడుతున్నాయి. ఇది స్త్రీలకు చాలా అవసరం. ఈరకంగా చాలాసేపు బాహ్యారతి చేస్తేగాని వారి శరీరాలు కామానుభవానికి సమాయత్తం కావు. అప్పుడు గాని వారిని రమించకూడదు. అంతవరకూ ఆగలేక ముందేరతికి పూనుకుంటే యోని విప్పారదు. ఆ రతిలో ఉభయులకూ సుఖం ఉండదు. ఆ స్త్రీ గర్భాన్ని ధరించదు.

భార్య సౌందర్యం చేత మోహితుడై భర్త ఆమెను పదేపదే కౌగిలించుకొని, ముద్దుపెట్టుకున్నప్పుడే, ఏ విధమయిన కోరికాలేని స్త్రీ శరీరం స్పందించి కామావేశాన్ని పొందుతుంది. తనకుగా తాను ఏ స్త్రీ స్పందించ లేదు. అది పురుషునికి ఒక్కనికే సాధ్యమవుతుంది.

స్త్రీ శరీరం సమస్తం చుంబన యోగ్యమే అయినా, ఒక్కొక్కస్త్రీకి

శరీరంలో కొన్ని కొన్ని ప్రదేశాలు మాత్రమే అతి నిశితంగా వుంటాయి. అక్కడ పెట్టుకున్న ముద్దులే ఆమెలో ఎక్కువ ప్రేరణను కలిగిస్తాయి. కనుక ప్రతి ఒక్కడూ తన స్త్రీకి నిశితమయిన శారీరక భాగాలేవో తనకుగా తాను అనుభవం నుండి గ్రహించాలి. ఆ భాగాలనే తన ముద్దు లతో ముంచెత్తాలి.

ముద్దు పెట్టుకునేటప్పుడు శబ్దం చేయవచ్చు. చేయకనూ పోవచ్చు. కామం ఎక్కువవుతున్న కొద్దీ ముద్దు చప్పుడు ఎక్కువవుతుంది. తక్కువ కామం గల ముద్దులే గుట్టు చప్పుడు కాకుండా ఉంటాయి.

శబ్దంతో చేసే చుంబనాలు ఏడురకాలుగా ఉన్నాయి. అలాగే శబ్దం లేకుండా పెట్టుకునే ముద్దులు ఏడురకాలుగా ఉన్నాయి. ముందుగా నిశ్శబ్ద చుంబనాల గురించి చెప్పుకుందాం.

1. నిపీడితం : భార్య యోని ఉపరితలంపై తన అంగంతో ఒత్తిడియిస్తూ, ఆమె రెండు స్తనాలనూ గట్టిగా హత్తుకొని, ఆమె పెదవుల్ని తన పెదవులతో పీడించటం నిపీడితం అని చెప్పబడుతోంది. ఇది రతి ప్రారంభంలో జరిగితే ఆమె శరీరంలో స్పందన అంకురించి ఆమెకు మత్తు కలగజేస్తుంది. ఈ రకం ముద్దులు ఎన్నయినా యివ్వవచ్చు. రతి సమయం లోనూ, రతి కుతూహలం కలిగినప్పుడూ మాటిమాటికీ యివ్వాలి.

2. భ్రామితం : ప్రేయసి ఏదో పని చేసుకొంటూండగా ఆమె వెనుకనే వచ్చి, ఒడిసి పట్టి, ఆమె ముఖారవిందాన్ని వెనక్కి త్రిప్పి, నొసటి మీదగాని, పెదవులమీదగాని సుతారంగా ముద్దుపెట్టుకోవటం. ఉభయులూ మంచం మీద పడుకొన్నప్పుడు కూడా యిదే విధంగా ముద్దులు పెట్టుకోవచ్చు.

3. ఉన్నమితం : ఆమె సిగ్గుతో తలవంచుకుని కూర్చుని ఉంటే ఒక చేత్తో ఆమె శిరస్సు వెనుక భాగాన్ని, ఒక చేత్తో ఆమె గెడ్డాన్ని పట్టుకుని ముఖాన్ని పైకెత్తి ఆమె కనురెప్పలమీద, బుగ్గలమీద ముద్దు పెట్టుకోవటం జరగాలి.

4. స్ఫురితం : తొలిసారి భర్తతో కలిసే స్త్రీ భయంతో వణుకుతుంది. అలాగే పూర్వానుభవంలేని యువకుడు నిష్కరిచుకం (రవిక లేనిది),నిశ్చేలము (చీర విప్పుకొని ఉన్నది) అయిన స్త్రీని చూసేపరికి కామావేశంపట్టరానిదయి గజగజా వణుకుతాడు. దీర్ఘకాల వియోగానంతరం దంపతులు కలుసుకున్న తొలిసారి కూడా ఈ కంపనం వస్తుంది. ఉభయులూ ఎంత అనుభవం కలవారయినా తొలిసారి కలుసుకున్నప్పుడు ప్రియునికికంపనం పుడుతుంది. కాళ్ళూ, చేతులూ, పెదవులూ తీవ్రంగా వణుకుతాయి.

ఆ విధముగా అదరుతున్న పెదాలూ, స్తనాలూగల స్త్రీ శరీరాన్ని ముద్దుపెట్టుకోవటం జరిగితే ఆమె సమస్త శరీరమూ పులకరించి వివశమయిపోతుంది. నోటమాటరాని స్థితి ప్రాప్తిస్తుంది.

అలా వణుకుతున్న పురుషుణ్ణి చూసి, ప్రియురాలు చిరునవ్వుతూ బుగ్గల్నీ, నుదిటినీ ముద్దు పెట్టుకుని తన వెచ్చని కౌగిలిలో చేర్చుకుంటే అతడు విశ్రాంతుడవుతాడు.

సాధారణంగా ప్రౌఢ స్త్రీలు యువకుల్ని తొలిసారి ఆహ్వానించినప్పుడు తాము రవిక లేకుండా, నగ్నంగా కనబడకూడదు. కాని, కామాతురల్కు కావున అలా కనిపించి, ఆ యువకులకు విభ్రమచిత్తాన్ని కలిగిస్తారు. దీనివల్ల కార్యభంగమవుతుంది.

మహామునీనాం మతయోపి భిన్నా?

5. స్ఫంహతోష్టం : కామోద్రేకం అంకురించిన స్త్రీకి స్తనాల మధ్య, యోని పెదవుల యందు, తొడల సందులందూ వేడి ఎక్కువవుతుంది. ఆ వేడిని తొలగించుటకు ఆయా భాగాల్లో గాఢంగా ముద్దుపెట్టుకోవాలి. ఇది ఉభయులూ ఏకశయ్యాగతు లయినప్పుడు జరగవలసిన ప్రక్రియ.

6. వైకృతికం : తన ప్రక్కనే తనతో బాటు కూర్చున్న అమ్మాయిని వీపు పట్టుకుని అడ్డంగా వంచి, ఆమె బుగ్గల్ని, కంఠాన్నీ, కుచాలనూ ముద్దుపెట్టుకోవాలి.

7. నతగండం : తన ప్రక్క నిలబడి ఉన్న భార్య చేయి పట్టుకు

లాగి బుగ్గల్ని పంచి ముద్దుపెట్టుకోవటం.

ఇక సశబ్దచుంబనాల గురించి వివరంగా చెప్పుకుందాం.

ప్రేయసీ ప్రియులిద్దరూ ఆలింగన నిశ్శబ్ద చుంబనాలతో దీర్ఘకాలం గడిపిన తర్వాత ఏకశయ్యాగ్రస్థులై సశబ్దచుంబనాలకు పూనుకోవాలి. ఇది రాగవర్ధనానికి చిహ్నం.

1. సూచి : అనగా సూది. ప్రియుడు తన నాలుకచివరనుసూదిలా చేసి ఆమె పెదాలగుండా నోటిలోకి దూర్చి, అందులో ఆడిస్తాడు. ఆమె నాలుకతో అతని నాలుక హెూరాహెూరీ పోరాడుతుంది. ఈ పోరాటంలో శబ్దం వస్తుంది. ఇలా ఉభయులూ అటూ ఇటూ కొనసాగించే పోరాటానికి "ముద్దూ ముచ్చట" అని పామరజనం అంటారు. ముఖ్యంగా స్త్రీలు ఈ రకం ముద్దంటే ముచ్చటపడిపోతారు. దీనికే "ఫ్రెంచ్‌కిస్" అని పేరు. ప్రపంచ ప్రియులందరూ దీనిని ప్రయోగిస్తారు.

2. ప్రతత : వెడల్పుగా ఉన్న ఆమె నాలుకను తన రెండు పెదవులకు మధ్య బిగించి చప్పరించటం ద్వారా అతనూ, తిరిగి అతని వెడల్పయిన నాలుకను తన రెండు పెదాలమధ్య బిగించి, చప్పరించటం ద్వారా ఆమె పెట్టుకునే ముద్దులివి. ఇవి కూడా చాలా చప్పుడు చేస్తాయి. ప్రక్క గదిలో వాళ్ళకి వినబడుతుందని సందేహించకూడదు.

3. వాకిలి : ఒకరి తర్వాత ఒకరు తమ నాలుకను రెండవ వారి నోటిలో అల్లల్లాడిస్తున్నప్పుడు లాలాజలం ఊరి నీటిని చేదుతున్న చప్పుడు వినిపిస్తుంది. దానికే "వాకిలి" అని పేరు.

4. ఓష్ఠవిమృష్టం : ఒండొరుల అడుగు పెదవుల్ని తమ పెదవులతో బిగియబట్టి తమ నోట్లోకి లాక్కోవటంలో శబ్దం వినిపిస్తుంది. ఇలా జుర్రుకోవటంలో ఆనందం ఉంది.

5. చుంబితికం : మామిడిపండు పిండి, అందలి రసాన్ని జుర్రుకొన్నట్లు తాంబూలంతో ఎర్రబడిన ఆమె పెదవుల్ని వ్రేళ్ళతోనొక్కి, లోపలున్న నాలుకను జుర్రుకోవటం యిది.

6. అర్ద్ర : ప్రేయసీ ప్రియులు రెండవ వారి యొక్క అడుగు పెదవిని కొద్దిగా నొచ్చేలా కొరికి, ఆ పెదవినే నాలుకతో తడిపి, అ ధరామృతాన్ని జుర్రుకోవటం ఇది.

7. సంపుటకం : భార్య అతని పై పెదవిని తన రెండు పెదవులతో పట్టి పీడిస్తున్నది. అతని రెండు పెదాలకు మధ్య చిక్కిన ఆమె అడుగు పెదవిని బంధించి జుర్రుకోవటం ఒక విచిత్ర ప్రక్రియ.

ఇవన్నీ ముద్దుముచ్చట్లే! ముద్దూ ముచ్చటా ఉంటేనే స్త్రీ శరీరం పులకరిస్తుంది. యోని బాగా ద్రవిస్తుంది. అనురాగం జ్వలిస్తుంది. ఆనందం జనిస్తుంది.

ఇవేవీ లేకుండా చేసే రతిని యోనిలో చేసే హస్తరతికన్నా నీచమయినదిగా భావించాలి. అది ఆమెకు అసహ్యాన్నీ, జడత్వాన్నీ కలిగిస్తుంది. ద్వేషాన్ని కలిగిస్తుంది. ఆడవాళ్ళు జడమతులూ, గొడ్రాళ్ళూ అవుతున్నారంటే మగవాళ్ళ బుద్ధిహీనతే కారణం.

❋

15

నఖక్షతాలు

లావుగా, బొద్దుగా ఉండే ఆడవాళ్ళకి స్వతహాగా మందకొడితనం యెక్కువ. అలాంటి స్త్రీకి కేవలం ఆలింగనాలు, ముద్దులేగాక నఖక్షతాలు కూడా అవసరమవుతాయి. నఖక్షతాలనగా గోటినొక్కులు. ముఖ్యంగా అనాగరిక స్త్రీలు దీనికి యిష్టపడతారు. వారి శరీరం దృఢంగా, కఠినంగా ఉంటుంది. మృదువుగా, మెత్తగా శరీరం ఉంటే స్త్రీలకివి దుర్భరమవుతాయి. బక్కచిక్కిన అమ్మాయిలకివి అసలే పనికి రావు.

రవిక ముడివిప్పటానికి సిగ్గుపడే యువతులతో యువకుడు పోరాడే టప్పుడు ఈ గోటిగుర్తు లెలాగూపడతాయి. అయినా ప్రయత్న పూర్వకంగా కొందరు ఈ గోటిగుర్తుల్ని ప్రయోగిస్తారు.

1. ఉచ్ఛురితం : భార్య యొక్క స్తనాలమీదా, బుగ్గల మీదా, చెంపలమీదా ప్రియుడు తన చేతిగోళ్ళతో వీణవాయించినట్లు మీటితే ఆమె శరీరం గగుర్పాటు చెందుతుంది. గోళ్ళతో గీరకుండా మీటితేనే చక్కలి గింతపంటి వింత అనుభవం కలుగుతుంది. ఆ రకం పులకరింపుకోసమే ఈ ప్రయోగం.

2. అర్ధచంద్రం : ఆమె మెడ మీద అతనూ, అతని మెడమీద ఆమె నెలవంక మాదిరి గోటిగుర్తు చేయవచ్చు.

3. మండలకం : సున్నావలె గుండ్రంగా ఉంటే గోటి గుర్తులకే మండలకమని పేరు.

4. వ్యాఘ్రపదం : భార్య తొడలపైనా, పిరుదులపైనా పొడవైన

గోటిగీరలు పడితే అవివ్యాఘ్రపదాలవుతాయి.

5. రేఖాక్షతి : ఈ గోటిగీరలు మరీ పొడవుగా ఉంటే వాటికి రేఖాక్షతి అని పేరు.

6. శశప్లుతం : కుందేలు పాదాల ముద్రలవలె పిరుదులమీదా, స్తనాలమీదా, మోకాలి వెనుకభాగాన అయిదు వ్రేళ్ళగోటిగుర్తులూ పడినట్లయితే శశప్లుతమని చెప్పాలి.

7. ఉత్పల పత్రం : ఆమె స్తనాలమీద దొంతులు దొంతులుగా గోళ్ళగుర్తులు పడినట్లయితే వాటిని "కలువరేకులు" అంటాము.

8. మయూరిపదం : చిటికిన వ్రేలు గుర్తు కాక మిగిలిన నాలుగు వ్రేళ్ళ గుర్తులూ ఉన్నట్లయితే దానికి "నెమలికాలు " అని పేరు.

భార్యకే భర్త ఈ గుర్తులు పెట్టాలన్న నియమం లేదు. రసికురాలయిన స్త్రీ భర్తకు కూడా ఈ రకం గుర్తులుపెట్టి అల్లరి చేస్తుంది.

16

దంతక్షతాలు

ఈ సృష్టిలో ఉన్న తమాషా ఏమిటంటే స్త్రీ శరీరాన్ని చూసేసరికి పురుషుని శరీరమూ, పురుష శరీరాన్ని చూసేసరికి స్త్రీ శరీరమూ ఉప్పొంగి పోతాయి. ఒకరి శరీరం ఒకరికి పరమసుందరంగా కనిపిస్తుంది. పరస్పర స్పర్శచే ఉభయుల శరీరాలూ పులకిస్తాయి. తీవ్రావేశంతో ఒకదానిలో ఒకటి అసాధ్యమయినా, లీనమయిపోవాలని ప్రయత్నిస్తాయి. కామావేశంలో ఉభయులూ ఒకరి శరీరాన్నొకరు కొరుక్కుతినెయ్యాలని చూస్తారు. ఆటవిక జనం రతి జరుపుకున్న తరువాత వారి శరీరాలపై పడిన గాయాల నుండి రక్తం కారటం ఇప్పటికీ కనిపిస్తుంది. ఇది క్రూరత్వమా? ఇంత క్రూరత్వం దాంపత్య జీవితంలో అవసరమా? – అని ప్రశ్నించేవారు కూడా లేక పోలేదు. ఇది "శాడిజం" అని గర్హించేవారు కూడా ఉన్నారు. అందులో తృప్తి అనుభవించిన వారికే తెలుస్తుంది.

ఈ గోటినొక్కులూ, పంటినొక్కులూ ప్రగాఢకామ ప్రవృత్తిగల ఆలుమగలకు చాలా అల్పవిషయాలు. మృదుశరీరాలు, మనస్సులుగల వారికి దుర్భరాలు.

పరిశుభ్రమైన పలువరుస కలిగిన ఆలుమగలకే దంతక్షతాలు (పంటినొక్కులు) ఆచరణ యోగ్యాలు. ఇవి వివిధ రకాలుగా ఉన్నాయి.

1. గూఢకం : ప్రియురాలి అడుగు పెదవి మీద మగవాడు తన మునిపంటితో మృదువుగా నొక్కితే అది గూఢకం.

2. ఉచ్చూనకం : అదే పంటినాటు మరొకచోటున చర్మం ఉబ్బేలా పడుతుంది.

3. ప్రవాళమణి :అది ఎర్రగా ఉంటే ప్రవాళమణి అవుతుంది.

4. బిందువు : మునిపళ్ళతో ప్రియుని చర్మాన్ని గట్టిగా నొక్కి పట్టుకొంటే అతని రెండుగాటుల మధ్య ఎత్తుగా ఉండే చర్మప్రదేశాన్ని బిందువు అంటాము.

5. మణిమాల : కంఠం, బుగ్గలు, గుండెలమీద ఉభయులూ పరస్పరం కరుచుకోవటం జరిగితే అది మణిమాల.

6. గండకం : ఒకరి శరీరమంతటా ఒకరు తమ నోటితో చర్మాన్ని పీకుతూ కదిపితే అది గండకం.

7. వరాహచర్వితం :పంది ఏ తుంగముష్టి తినటానికై భూమిని తన ముట్టెతో పెళ్ళగించినట్లు అతగాడు ఆమె స్తనాలనూ, పిరుదుల్ని పెళ్ళగించాలి.

నాగరికులు దేనినయినా సుందరంగా, లలితంగా ఆచరించాలి. ఎందులోనూ మోటుతనం కూడదు.

పూర్వీకులు నఖక్షతాలంటే గోళ్ళతో గిల్లడమని దంతక్షతాలంటేపళ్ళతో కరవటమనీ అభిప్రాయ పడ్డారను కోవటం శుద్ధపొరబాటు. ఆ సమయంలో కుక్కలయినా పరస్పరం గాయపడేటట్లుకరుచుకోవు. రహస్యంగా తనతో రమించే స్త్రీ యొక్క శీలం నలుగురికీ వెల్లడించాలన్న దురుద్దేశంతో ప్రియులు కొందరీరకం గోటి గుర్తులు, నోటిగుర్తులు తమప్రియురాలి శరీరంపై ముద్రిస్తారేమోగాని భార్యాభర్తలకా అవసరం లేదు.

పెళ్ళయినా తొలిరోజుల్లో ఉండే తమకం అన్ని రోజుల్లోనూఉండదు.

కనుక ఒకరి చర్మాన్ని ఒకరు నఖక్షత ప్రకరణంలో చెప్పిన విధంగా గోళ్ళతో పట్టుకోవాలేగాని, గోటిగుర్తులు పడేలా రక్క కూడదు. అలాగే ఒకరి చర్మాన్ని ఒకరు పైన చెప్పిన పద్ధతుల్లో పళ్ళతో బిగియబట్టాలేగాని కసిగా కరవకూడదు. గట్టిగా గిచ్చినా, కరచినా ఉన్న కామోద్రేకం దిగజారి రతి భయం పట్టుకుంటుంది. అసలు ప్రయోజనం చెయిజారి పోతుంది.

17

యోని స్వరూపం

యేతి శిశ్నేన ఇది యోనిః -- అని శాస్త్రం. ఏది పురుషాంగంతో నిండి ఉంటుందో అదే యోని.

స్త్రీని ఆలింగనాలతోటీ, ముద్దుముచ్చటలతోటీ, నఖక్షత, దంతక్షతాలతోటి ప్రేరేపించుకున్నవాడై పురుషుడు ఆమె యోని యందు అంగ ప్రవేశం చేసి రతి సుఖాన్ని తాను పొందుతూ, ఆమె కందివ్వవలసిన సమయం వచ్చింది. అందుకే అతనికి ముందుగా యోని స్వరూపం తెలియాలి.

ఊరువులను విశాలంచేసి యోనిని విస్ఫుటం చేయగానే యోని సంధియందు సన్నని కాడలా కనిపించే దానిని యోని లింగ (Clitoris) అంటాము. ఇందులో నిశితమైన జ్ఞాన నాడులెన్నో ఉన్నాయి. కామోద్రేక సమయంలో ఇందులోకి రక్తం ప్రవహించి ఈ అంగం స్తంభిస్తుంది. అంతర రతికి ఉపక్రమించే ముందుగా మగవాడు ఈ యోని లింగాన్ని తన చూపుడు వ్రేలితో మర్దించాలి. లేదా పురుషాంగంతో ఈ యోని లింగాన్ని ఎక్కువ సేపు క్రుమ్మటం మంచిది. దీనివల్ల ఆమెలో పారవశ్యం కలుగుతుంది. అప్పుడుగాని ఆమెకు నిజమైన కామోద్రేకం కలగదు. అంతవరకూ జరిగిన ఆలింగన, చుంబన, నఖక్షత, దంతక్షతాలవల్ల ఆమెకు సౌమనస్యమే కలుగుతుంది. కోరిక కలుగుతుంది. కాని, కామోద్రేకం కలగదు. అది యోని లింగక్షోభనంతోనే కలుగుతుంది. ఈ రహస్యం ఎరగనివాడు పశువు వాడిరతి పాశ్వికరతి. దానివల్ల స్త్రీకి ఏ విధమయిన ప్రేరణాకలగదు. యోని మంట, నెప్పి కలుగుతాయి. అసంతృప్త కామానుభవం వల్ల నిర్వేదము, నిట్టూర్పులు రగులుతాయి.

ఆమె రెండుకళ్లు, నుదురు, నోరు, కాలి బొటనవ్రేలు, స్తనాలు స్తనాగ్రాలు, తొడలు, ఊరుసంధులు, చెవులు, పార్శ్వములు, త్రికము (వెన్నెముక అడుగుభాగం) నడిశిరస్సు నిశితంగా ఉంటాయి. ఒక వంక యోని లింగాన్ని చూపుడు వ్రేలితో క్షోభింపచేస్తూ రెండవ వంక పైన చెప్పిన కామ కేంద్రాలన్నింటినీ ముద్దులతో ముంచెత్తాలి. పళ్ళ సందులందుంచి మృదువుగా పీకాలి. గోళ్ళతో గిలిగింతలు పెట్టాలి; నఖశిఖ పర్యంతం నానావిధ ఆలింగనాలతో ముంచెత్తాలి.

భార్య స్తనాగ్రాలను పెదవులతో తడిచేసి చప్పరించటం, స్తనాలను మర్దించటం, చంకల్లోను, ఊరుసంధుల్లోనూ గోళ్ళతో మృదువుగా గుచ్చటం, పొట్టమీద చర్మాన్ని పళ్ళతో పీకడం వంటివి జరిగితే స్త్రీలకు అధికానందం కలుగుతుంది. రెండుకుక్కపిల్లలు చెలగాటాలాడుకున్నట్లు ఉభయులూ చెర్లాటలాడాలి.

అలాగే ఆమె యోని పెదవుల్ని అతను పళ్ళతో బిగియపట్టటం, నాలుకను లోపలికి చొప్పించి చెర్లాటలాడించటం స్త్రీలకు మహదానందాన్ని కలిగిస్తాయి. వీటివల్ల ఏ విధమయిన వ్యాధులూరావు. ఆమె రెండు పిరుదుల్నీ తలో చేతాపట్టుకుని గట్టిగా రుబ్బాలి.

యోని లింగం తగిన ప్రేరణను పొంది ఆమెకు రమేచ్ఛ కలిగించగానే గర్భం వచ్చే పక్షంలో మగశిశువు, గర్భాశయ క్షోభనం జరిగి తద్వారా ఆమె గర్భాన్ని ధరించటమే జరిగితే ఆడ శిశువు పుట్టే అవకాశాలున్నాయని శాస్త్రికారులంటున్నారు.

చూపుడు వ్రేలిని యోనిలోపలికి చొప్పించి, అందు బొడిపిలా తగులుతున్న గర్భాశయాన్ని అదే వ్రేలితో మృదువుగా తాడిస్తే అది పరవశించి, దాని కంఠగతమయిన అమద్రవ్యాన్ని వెడలగ్రక్కి వీర్యాన్ని గ్రహిస్తుంది. ఈ గ్రహింపు ఆమెకు అండం విడుదలయిన సమయంలో జరిగితే ఆమె తప్పక గర్భాన్ని ధరిస్తుంది.

ఈ విధంగా భర్త రతికి ముందు సమస్త ప్రాథమిక చర్యలనూ

జరిపే వాడయితే, ఆమె అతని వశవర్తిని అయి ఉంటుంది. స్త్రీలయినా పురుషులయినా సుఖాన్ని మాత్రమే కోరతారు. స్వసుఖం కోసమే ఏ పని చేసినా చేస్తారు. సుఖం కోసమే కదా భర్త కౌగిట్లోకి భార్య, భార్య కౌగిట్లోకి భర్త ప్రవేశిస్తున్నారు! అదే లభించనినాడు వారెందుకు జీవిస్తున్నట్లు?

ఈ విధంగా భర్త వల్ల సంతృప్తి పడే స్త్రీ ఎన్నడూ పరపురుషుని కోరదు. అతడు మరణించినా, నపుంసకుడయినా అతనికే అంకితమయి ఉంటుంది. భర్త నుంచి ఏ సుఖం పొంది ఉండకపోతే ఆ వియోగాన్ని భరించలేక అతని మరణంతో స్త్రీ ఆత్మహత్య (సహగమనం) చేసుకొంటుంది.? ఆ జన్మాంతం వైధవ్యం అనుభవిస్తుంది?

ఈ రకమయిన పవిత్ర ప్రేమ ఆమె హృదయంలో జనించేలా చేసుకోలేని వ్యక్తి మూర్ఖుడు. వాని భార్య చలించినా పాపం లేదు.

❖

18

అంగుళీ ప్రవేశం

స్త్రీలు ప్రకృతి సిద్ధంగా జడమతులు. వారిలో కామం జనింపచేసి తనకున్న కామాన్ని చల్లార్చుకోవలసిన బాధ్యత పురుషునిదేనని మేము మొదటినుంచీ చెపుతున్నాము. స్త్రీలకు కూడా కామం పురుషునివలె ఇచ్ఛాగతమయి ఉన్నట్లయితే ఇన్నిగ్రంధాలు వ్రాయవలసిన అవసరం లేదు.

అభ్యంతర రతికి ప్రస్తావనగా యోని యందు భర్త అంగుళిని ప్రవేశపెట్టాలి. అంగుళి అనగా వ్రేలు. ఈ వ్రేలితో యోనిలింగక్షోభనం ఎలా చేయాలో యింతకుముందే చెప్పుకున్నాం. ఆ వ్రేలికి కొబ్బరినూనె రాసుకోవటం మంచిది. ఆమెలో కామం అంకురించగానే యోని లోపెదవులలో అంతర్గతంగా ఉన్న గ్రంధులనుండి పెరుగువంటి ద్రవపదార్ధం విడుదల అవుతుంది. దానితో యోని పూర్తిగా తడుస్తుంది. ఆ తర్వాతనే యోని మెత్తబడి దూదిపింజలా మృదువు అవుతుంది. అప్పుడే వ్రేలిని ఆ కందెన (ల్యూబ్రికెంటు) లో తడిపి యోని లోపలికి చొప్పించాలి.

1. కరణం : అలా చొప్పించి ఆ వ్రేలితో గర్భాశయ శిఖరాన్నితడిమి దానిచుట్టూ ఆ వ్రేలిని వర్తులంగా త్రిప్పి నిమరాలి. దానితో ఆమె గర్భకోశం తగు ప్రేరేపణను పొందుతుంది. ఈ ప్రక్రియకే కరణం అని పేరు.

2. కనకం : ఆ తర్వాత నడిమివ్రేలిని కూడా ప్రవేశపెట్టి, తన చూపుడు వ్రేలిని నడిమి వ్రేలి మీద కెక్కించి ఆ రెండు వ్రేళ్ళతోనూ రతి జరపాలి.

3. వికసం : అలా రతి జరుపుతూ మధ్యమధ్య చూపుడు వ్రేలిపై నడిమివ్రేలిని, నడిమివ్రేలిపై చూపుడు వ్రేలినీ ఉంచుతూ రమించటం శ్రేష్ఠం.

4. పతాక : అలా రెండు వ్రేళ్ళనీ అస్తమానూ సూదిలా ఉంచి గ్రుచ్చకుండా మధ్యమధ్య ఆ రెండు వ్రేళ్ళనూ విస్తరింప చేయాలి. ముఖ్యంగా వ్రేళ్ళను మార్చేటప్పుడు ఈ పతాక సన్నివేశాన్ని ప్రవేశ పెట్టటం మంచిది.

5. శని భోగం : పై విధముగా రమించిన కొద్దీ ఆమెలో శోణితం ఎక్కువగా ఉత్పన్నం కావటమూ యోని విప్పారటమూ జరుగుతాయి. అప్పుడు ఉంగరపు వ్రేలిని కూడా యోని యందు ప్రవేశపెట్టి, ఆ మూడు వ్రేళ్ళనీ ఒకదానిపై ఒకటి చేర్చి రమించాలి.

6. త్రిశూలం : అలా అయిదారు నిముషాలు జరిగాక అప్పుడు ఆ మూడు వ్రేళ్ళనూ ఒకదాని కొకటి తగలకుండా వేర్పరచి రమించాలి.

ఈ విధంగా పై ఆరు దశల్నీ మొత్తం ముప్ఫయి నిముషాలు చేసినట్లయితే ఎంతటి జడురాలయినా సంపూర్ణంగా ద్రవించి, రతికి ఉత్సాహాన్ని చూపిస్తుంది. అప్పుడు నిజమైన రతిలోకి ప్రవేశించి, రెండేసి నిముషాల వ్యవధిలో ఆఘాతాలనిస్తూ కొనసాగించాలి.

కేవలం అంగుళీ రతంతోనే ముగించేవాడు పురుషాధముడు. అంగుళీరతం లేకుండా రతికి పూనుకొనేవాడు అధమాధముడు.

☆

19

సంభోగాసనాలు

సామాన్యంగా మగవాడు రెండున్నర నిమిషాల పాటు రతి చేయటంతో స్కలించి నిశ్చేష్టుడవుతాడు. భర్త సూటిగా రతిలోకి ప్రవేశించినట్లయితే కనీసం అయిదు నిముషాలయినా రతి జరగనిదే ఆమెలో కామం అంకురించదు. ఈలోగా అతను స్కలించివేసినట్లయితే ఆమెకు కామభావం విచ్ఛిన్నమయి, రతి వైముఖ్యం, భర్తృద్వేషం కలుగుతాయి. ఈ విధంగా విచ్ఛిన్నమయిన కాపురాలెన్నో ఉన్నాయి. కొందరు స్త్రీలు భర్తల్ని వదిలి పరపురుషులతో లేచిపోయారు; కొందరు భర్త చాటున రహస్యంగా పర పురుషాభిగమనం చేస్తున్నారు. కొందరు భర్తని విడిచి పెట్టివేశారు. కొందరు రతి ద్వేషంతో జడులయ్యారు; మిగిలినవాళ్ళు భర్తృద్వేషంతో రాద్ధాంత సిద్ధాంతాలు చేస్తున్నారు. కామ సంతృప్తి లభించనందునే చాలామంది ఆడవాళ్ళకు న్యురెస్థేనియా, హిస్టీరియా, ఎపిలెప్సీ వంటి వాధ్యులొస్తున్నాయి. ఇదంతా మగవాడి అజ్ఞానంవల్ల కలిగిన దుష్ఫలితమే గనుక, ఆ అజ్ఞానాన్ని పోగొట్టి, అతనిచే స్త్రీ శారీరకంగా, మానసికంగా సంతృప్తి పడేందుకు, కామంలో అతగాడు ఆమెను జయించేందుకు తగ్గ ఉపాయాలన్నీ యింత వఱకూ చెప్పాము.

అంగుళీరతంతో ఆమెలో కామం పరాకాష్ఠకొస్తున్నది గావున యిక ఆపటం మర్యాదకాదు. కనుక సంభోగ విధానాలు చెప్పుకొందాం.

లోగడ యోనిలోతు, పురషాంగం పొడవూ సరిపడ్డవారి గురించీ, సరిపడనివారి గురించీ చెప్పుకున్నాం. సమాంగ ప్రమాణాలు గల దంప

తులు సుఖించటానికి, విషమాంగ ప్రమాణాలు గలవారు తగిన సర్దుబాట్లు చేసుకొని సుఖించటానికి, దాంపత్యం బోరు కొట్టకుండా నవ్యతను పొందటానికి రక రకాల సంభోగవిధానాలు చెప్పబడుతున్నాయి. అవి ముఖ్యంగా అయిదు రకాలుగా ఉన్నాయి.

1. ఉత్తాన పద్ధతి : భార్య వెల్లకిలాపడుకొని ఉన్నప్పుడు ఆమె శరీరంపై ఓరవాకిలిగా పడుకొని భర్త రమించే పద్ధతి.

2. తిర్యక్ పద్ధతి : భార్య కుడి ప్రక్కకుగాని, ఎడమ ప్రక్కకు గాని ఒత్తిగిలి పడుకున్నప్పుడు భర్త రమించే పద్ధతి.

3. ఆసీనక పద్ధతి : ఆమె కూర్చొని ఉండగా రతి చేసే పద్ధతి.

4. ఉత్థిత పద్ధతి : భార్యని నిలబెట్టి రతిచేసే పద్ధతి.

5. వ్యానత పద్ధతి : భార్యను వంగోపెట్టి రతి చేసే పద్ధతి.

వీటి గురించి వివరంగా యిప్పుడు చెప్పుకుందాం.

ఉత్తానపద్ధతులు

భార్య శయ్యపై వెల్లకిలా పడుకొన్నప్పుడు రమించే పద్ధతులు ఇరవై దాకా ఉన్నాయి.

1. సాధారణ : భార్య వెల్లకిలా పడుకొని ఉండగా ఆమెపై సాష్టాంగంగా పడుకొని రమించే పద్ధతి యిది. దీనినే అందరూ ఆచరిస్తున్నారు. దీనివల్ల శీఘ్రస్ఖలనమవుతుంది.

2. స్వస్తిక : కొంత మంది యోని మరీ వసులుబారి ఉంటుంది. తగిన బిగిలేక భర్తకు రతి సుఖం లభించదు. అలాంటి స్త్రీ తన మంచంపై అడ్డంగా పడుకుని తన కుడితొడను ఎడమతొడమీద చేర్చి ఉండగా భర్త రతి జరిపినట్లయితే తగుబిగి లభించి ఉభయులకూ సుఖంగా ఉంటుంది. పురుషాంగం చిన్నదని బాధపడేవారందరికీ ఇది ఉత్తమం.

3. మండూకం : భార్య వెల్లకిలా పడుకొని ఉంటుంది. భర్త ఆమె జననాంగానికి దగ్గరగా శయ్యపై గొంతుక కూర్చొని ఉంటాడు. అప్పుడతని తొడలపై ఆమె తొడలు మోపుకొంటుంది. వాటిని అతడు తన నడుము

చుట్టూ చుట్టుకొని అంగప్రవేశం చేస్తాడు. అతడు అదే విధంగా కూర్చుని వెల్లకిలా పడుకొని ఉన్న ఆమెతో రతి జరపటమే యిందలి విశేషం.

4. హనుపాదం : చెక్కిలి పై నున్న బుగ్గ ఎముకకు హనువని పేరు. భార్య తన పాదాలను పైకెత్తి తన హనువులపై మోపుకొని ఉండగా, భర్త ఆమెపై పరుండి రమించే విధానమది.

5. పద్మాసనం : భార్య వెల్లకిలా పడుకొని కాళ్ళను మడిచి పద్మాసనం వేసుకొని పైకెత్తి ఉంచగా ఆమె మోకాళ్ళ సందుల్లోంచి తన చేతుల్ని పోనిచ్చి ఆమె కంఠాన్ని గ్రహించి రమించే పద్ధతియిది.

6. అర్ధపద్మాసనం : ఆమె వెల్లకిలా పడుకొని ఒక్క మోకాలిని మాత్రమే పైకెత్తి ఉంచుతుంది. ఆమె కాలి మడతలోంచి అతని చేయిని పోనిచ్చి ఆమె స్తనాన్ని గ్రహిస్తాడు. ఆమె ఆ ముడిచిన మోకాలితో అతన్ని వెనక్కి నెట్టుతూ రమిస్తుంది. దీనివల్ల రతిలో ఆడవాళ్ళకు కలిగే కడుపు నొప్పి కలుగదు. భర్త జననాంగం ఎక్కువ పొడవుగా ఉన్నప్పుడు అనుసరించవలసిన పద్ధతి యిది.

7. పిండితం : ఆమె వెల్లకిలా పడుకొని తన భర్త గుండెల మీద తనపాదాలను మోపి, భర్తని ఊపుతూ రమించటం.

8. అర్ధపిండితం : ఒక్క కాలుచాచి, పైవిధంగా ఒక్కపాదం తోనే అతన్ని నిలవరించి రతి యందు పాల్గోవటం.

9. జృంభితం : వెల్లకిలా పడుకొన్న ఆమె అంగప్రవేశం తరువాత తన భర్త భుజాలపై తన తొడలను మోపుకోవటం.

లేదా భార్య తన రెండు కాళ్ళనూ తలోవైపు సాచి ఉంచితే ఆమె యోని ఆవులించే నోటివలె విడిపోతుంది. జృంభమనగా ఆవులింత. ఈ పద్ధతిలో సన్నని యోనిగల స్త్రీలు లావైన పురుషాంగం గల భర్తను సుఖపెట్ట గలరు.

10. వేణు విదారం : భార్య ఒక తొడను మంచం మీదనే వుంచి రెండవదానిని భర్త భుజంపై ఆన్చుకుని ఉండటం. అప్పుడామె సగంచీలిన

వెదురుబొంగులా కనిపిస్తుంది.

11. ఇంద్రాణి :. ఆమె వెల్లకిలా పడుకొని తన మోకాళ్ళు మడిచింది. ఆ మడిచిన మోకాళ్ళను పీపుక్రిందికి నెట్టింది. అప్పుడామె కాళ్ళు ఆమె ప్రక్క స్తనాలకు దగ్గరలో ఉన్నాయి. ఆ స్థితిలో ఆమెఉండగా ఆమె భర్త పైనించి రమిస్తాడు.

12. సూచి : తన రెండు కాళ్ళనూ కాక ఒక్క కాలిని మాత్రమే ఆమె అలా మడిచి రతిలో పాల్గొంటుంది. అతడామె కంఠాన్ని కౌగిలించుకుని రమిస్తాడు.

13. నాగరికం : అతడామె రెండు తొడల మధ్యకూ చేరి, ఆమె తొడలను తన నడుముచుట్టూ చేర్చుకొని రమించటం. నాగరికులయిన పురుషులు సుమసమానులయిన నాగరిక స్త్రీలను రమించే విధానమిది.

14. గ్రామ్యం : భర్త తన పాదాలప్రక్క భార్యతొడలను ఉంచుకొని, తన మోకాళ్ళను ఆమె తొడలమీదుగా వాల్చి ఆమె కటిభాగమును తన మోకాళ్ళతో క్రుమ్ముతూ రమించటం అనాగరిక పద్ధతి. ఇది చాలా మోటు.

15. కార్కటం : ఆమె వెల్లకిలా పడుకొని తన పాదాలను భర్త యొక్క నాభిప్రదేశమందుంచి కొంచెం పైకెత్తి రమింప జేసుకొంటుంది.

16. ప్రేంఖణం : పై విధంగానే పైకెత్తి అతన్ని బలమైన స్త్రీ ఎగరవేస్తూ రమింప చేసుకొంటుంది.

17. మర్కటకం : ఆమె వెల్లకిలా పడుకొని వుంది. అతడామె మీద పడుకొని తన ఎడమచేతిని ఆమె నడుము క్రింద నుంచి పోనిచ్చి కుడి చేతితో ఆమె స్తనాన్ని పట్టుకొని గాఢంగా కౌగిలించుకొంటాడు. అప్పుడామె తన కాళ్ళను అతని కాళ్ల నుంచి తొలగించి, అతని పిక్కలపై తన కాళ్లను మెలిపెట్టి ఉంచుతుంది.

18. ఉద్భుగ్నం : వెల్లకిలా పడుకొని ఉన్న భార్య నడుమును పైకెత్తి పట్టుకుని, ఆమె విల్లువలె వంగివుండగా రమించే పద్ధతి యిది. దీని

వల్ల కుటుంబ నియంత్రణ జరుగుతుంది.

19. ఆయతం : ఆమె వెల్లకిలా పడుకొని భర్త శిరస్సుమీద ఒక కాలిని చాచి, వేరొక దానిని మంచం మీదనే చాచి ఉంచగా భర్త ఆమెను రమించటం.

20. నాగపాశం : ఆమె వెల్లకిలా పడుకొంది. తన మోకాళ్లను ముడుచుకొంది. వాటిని తన నడుముక్రింద దాచుకొంది. అప్పుడామె మోకాళ్ళు ఆమె స్తనాలప్రక్కన చేరి ఉన్నాయి. ఆ దశలో ఆమె తన చేతుల్ని తన మోకాళ్ళ సందుల్లోంచి దూర్చి తన కంఠానికి అడుగున ఉగ్గిలివలె పట్టింది. ఆ సమయంలో భర్త ఆమెతో రమిస్తాడు.

ఇవన్నీ ఆసనాలని మరచిపోవద్దు. యోగాసనాలను నేర్చినస్త్రీలు, నృత్యాన్ని అభ్యసించిన స్త్రీలు ఈ విధంగా వివిధ భంగిమల్లో రతిలో పాల్గొని భర్తను సంతృప్తి పరచగలరు.

తిర్యక్కరణ పద్ధతులు

1. సంపుటకం : భార్య ప్రక్కకు తిరిగి పడుకొన్నది. ఆమెకు ఎదురుగా పడుకొని రమించటం ఇది.

2. పీడితం : పై పద్ధతిలో వారు రమించుకొంటూ వుండగా ఆమె తన తొడను అతని తొడమీద వేసినొక్కటం.

3. ముద్గకం : సంపుటక పద్ధతిలోనే రతి జరుగుతుందిగాని, ఇందులో ఆమె యోనిని బిగించి, జననాంగాన్ని బిగియపట్టుకొంటుంది. ఇదో వినోదం.

4. పరావృతకం : ఆమె ప్రక్కవాటుగా తిరిగి పడుకొని యుండగా ఆమెను భర్త వెనుకనుంచి రమించటం.

5. వేష్టితకం : ప్రక్క వాటుగా ఉభయులూ ఎదురుబొదురుగా ఉండగా అతని పిక్కలతో తన పిక్కల్ని పెనవేసుకు ఎదురొత్తులిచ్చుట.

6. బాడబకం : రతి సమయంలో ఆమె పురుషాంగాన్ని బిగియ బట్టటమే కాకుండా యోనిలోపలి కండరాల ద్వారా పురుషాంగాన్ని లోపలికి

ప్రింగటం.

7. యుగ్మపాదం : ఆమె తన కాలినొకదానిని అతని రెండు తొడల మధ్య నుంచి పోనిచ్చింది. రెండవదానిని నడుము మీద నుంచి పోనిచ్చి ఆ రెండిటినీ అతని వెన్ను భాగాన కలిపి ఉంచింది.

ఆసీనకాలు

భార్యను మంచం మీద కూర్చోబెట్టి భర్త రమించే విధానాలివి.

1. భార్యాభర్త లిద్దరూ ఒకరి కెదురుగా ఒకరు గొంతుక కూర్చొని రతిని జరుపుకోవటం. అప్పుడొకరి మెడనొకరు కావలించుకొంటారు. ఇది లలితం.

2. అతను వెల్లకిలా పడుకొని యుండగా ఆమె అతని మీద కూర్చుని అంగప్రవేశం చేసి రతి జరపటం "మధురం"

ఉత్థితకరణాలు

దీర్ఘ వియోగానంతరం భార్యాసంగమం లభించినప్పుడు మగవాడు మగువ ముందు కొచ్చి, ఆతురపడటంలో మంచం, పరువూ అని చూడడు. ఏ గోడకో దాపు పెట్టి గబగబా ఆమెని నిలబెట్టి రమించివేస్తాడు. అలాకాక లాలసతో భార్యాభర్తలిద్దరూ నిలబడి చేసుకొనే విధానాలను యిప్పుడు చెపుతున్నాం.

1. హరివిక్రమం : ఆమె తన వీపును గోడకు ఆన్చి నించుంటుంది. అప్పుడామె పాదాలు ఒకంత గోడకు దూరంగా ఉండాలి. నడుము కొంచెం క్రిందకి వంచాలి. అప్పుడామె కాలిని ఆమె ముఖం దాకా పైకెత్తి రమిస్తాడు. భరతనాట్యంనేర్చిన స్త్రీతో యిది సాధ్యమవుతుంది. వామనుడు ఒక పాదంతో నేలను, ఒక పాదంతో ఆకాశాన్నీ యిలాగే ఆక్రమించాడని అంటారు.

2. వ్యాయతం : ఆమె గోడ కలాగే నిలబడి తనను రమిస్తున్న భర్త వెన్నుపూస మీద తన పాదం ఉంచి నొక్కుకుంటుంది.

3. అర్పితం : భర్త గోడకానుకొని ఉండగా భార్య అతని కంఠాన్ని

కౌగిలించుకొని, అతని అరచేతుల్లో తన పాదాలానుకొని, పైకెక్కి తన మోకాళ్ళను అతని యిరుపార్శ్వాలకూ నొక్కి కొంచెం వంగి రమిస్తుంది.

4. దోల : భర్త గోడనానుకొని ఉండి కుడిచేతి[వేళ్ళను ఎడమచేతి [వేళ్ళతో పెనవేసుకొని దోసిలి బిగిస్తాడు. అప్పుడామె ఆ దోసిలిలో కూర్చొని, తన కాళ్ళతో భర్త నడుము చుట్టకుండా అతని వక్షం మీద ఆన్చి, అతని కంఠాన్ని కౌగిలించుకొంటుంది. అలా ఆమె ఊగుతూ ఉపరతి జరపటం ఇందలి విశేషం. ఇందుకు భర్త బలిష్టుడై ఉండాలి.

5. విలంబితం : అతను గోడనానుకొని ఉండగా ఆమె అతని దోసిట కూర్చొని, తన రెండుకాళ్ళనూ అతని నడుముకు చుట్టి అతని అంగాన్ని తనలో ప్రవేశ పెట్టుకుని ఉపరతి జరుపుతుంది.

6. జానుకూర్పం :భార్య ఏ గోడకో జార్లబడి ఉండగా భర్త ఆమెను సమీపించి, చేతులతో ఆమె కంఠాన్ని కౌగిలించుకుని, తన కాళ్ళతో ఆమె మోకాళ్ళను పెనవేసి చేసే రతి యిది. ఈ నిలబడి రతిచేసే వాళ్ళందరికీ భార్య యోనిలోతుకన్నా పురుషాంగం ఎక్కువ పొడవైనదై ఉండాలి.

వ్యానతకరణాలు

1. ధేనుకం : ఆమె తన చేతుల్ని తన పాదాలపై ఆన్చి నిలబడి వుండగా, భర్త ఆమె వెనుక నుంచి వచ్చి, ఆమె పొట్టను పట్టుకుని, రమించటం -- ఈ పద్ధతి రాజస్థాన్ (కురుదేశం), సింధు (పంజాబ్, పాకిస్థాన్) కురు (కురుక్షేత్రం) ప్రాంతాలలో ఆచారమై వుంది. దీనికే ధేనుకమని పేరు.

2. వ్యాఘ్రస్కందం : ఆమె వెల్లకిలా పరుండి తన తుంటిని తన చేతులతో ముందుకు నెట్టి యోనిని విప్పారచేయగా, భర్త ఆమె తొడలను ఆమె ముఖం మీద వంచి రమించటం. ఇది ఆడవాళ్ళకి దుర్భరం. ఎటొచ్చీ యోగాసనాలు వేసే స్త్రీలకు సులభసాధ్యం.

ఏది ఏమయినా యోగాసనాలు, డాన్సు ఆడవాళ్లు ఎందుకు నేర్చు

కోవాలో, అది వారి దాంపత్య జీవితంలో ఎలా ఉపకరిస్తుందో ఇప్పుడు అర్ధమవుతుంది. ఆ రెండూ రాని స్త్రీలు జడముతులై భోజ్య పదార్థాలు మాత్రమే అవుతున్నారు.

రతి క్రీడలయందు మగవారు అలిసిపోయి ఆయాసపడుతుంటే ఆడది అతనిమీద కూర్చొని యంత్రయోనియై రమించటాన్ని పురుషాయితం అంటాము.

దర్శనేన రతింకృత్వా
స్త్రియః స్పర్శన మాచరేత్
స్పర్శేన్స్రదవముత్పాద్య
శ్శనైస్సంభోగ మాచరేత్

ఆడదాని కళ్ళల్లోకి నీకళ్ళు పెట్టి నువ్వుచూసిన ఒక్క చూపుకే ఆమె తబ్బిబ్బులయిపోవాలి; నీతో రమించాలన్న కోరిక ఆమెలో కలగాలి. అలా ఆమెకు కలిగినట్లు స్థిరపడినప్పుడే ముట్టుకోవాలి. ముట్టుకుంటే ఆమె యోని ద్రవించాలి. అప్పుడుగాని సంభోగం చేయకూడదు.

ఆశ్లేషం ప్రథమాం కుర్యాత్
ద్వితీయం చుంబనం తథా
తృతీయంస ఖఘాతశ్చ
దంతఘాతశ్చతుర్థకమ్
క్షేపణం, పంచమం ప్రోక్తమ్
షష్ఠం ప్రహరణం తథా
సప్తమం కంఠ శబ్దశ్చ
వధ్వాఖ్యం చాష్టమమ్ రతమ్.

మొదట ఆలింగనం చెయ్యి; ఆ తర్వాత ముద్దుముచ్చట్లు చూపించు; ఆ తర్వాత. నఖక్షతాలు చెయ్యి; ఆ వెంట దంతక్షతం చెయ్యి. ఈ నాలుగూ ఒకదాని తర్వాత ఒకటి అయిన పిదప కొంతసేపు అంగప్రవేశం చెయ్యి. మరికొంత సేపు పోయిన తరువాత ప్రహరణాలు (Strokes)ఇవ్వు.

పురుషుని రతి క్రీడా దక్షతకు అతని వీర్యమే కారణం. కనుక బ్రహ్మచర్య నియమాలను ఖచ్చితంగా పాటించాలి. స్వయమింద్రియమోచనాన్ని (హస్తరతి) చేసుకోకూడదు. ఉభయ సంధ్యలందూ శరీర వ్యాయామం చెయ్యాలి. రోజు విడిచి రోజు ఒక్కసారి మాత్రమే రతి జరుపుకోవాలి. ఇరవై ఏళ్లు రాకుండానే మగవాళ్లకి పెళ్ళికావాలి. ఇద్దర్నో ముగ్గుర్నో బిడ్డల్నికని కుటుంబ నియంత్రణను పాటించాలి. రతి జరిగిన అనంతరం ఆమె లేచి, గొంతుక కూర్చుని యోనిలోకంటా కడుక్కుంటే గర్భం రాదు. బహిష్టు సమయంలోనూ, అనారోగ్యకాలంలోనూ రతి జరపకూడదు.

భార్య గర్భాన్ని దాల్చిన తర్వాత వెల్లకిలా పరుండే సామాన్య పద్ధతిలోనే రతి జరపాలి. ఏ యితర రతి విధానాన్నీ అనుసరించ కూడదు ఏడవ నెలనుండి పదమూడవ నెలదాకా భార్యా సంగమం నిషిద్ధం. గర్భవతి, పాలతల్లి - వీరి స్తనాలను పెదవులతో గ్రహించరాదు.

✶

20

తాడన క్రీడ

ఊరికే రతి చేసుకొంటూ పోకూడదు. మధ్యమధ్య కొంతకొంటె పనులు కూడా చేయాలి. భార్యని భర్తా, భర్తని భార్యా రతి సమయమందు యిచ్చుకోవలసిన పదకొండు రకాల ముక్తాయింపులగురించి యిప్పుడు చెప్పుకుందాం.

1. శబ్దకర్తనం : చేతివ్రేళ్ళు నాల్గింటిని వదులుగా చేసుకొని చిటికెన వ్రేలి యొక్క ప్రక్క భాగము పెద్దచప్పుడూ చేస్తూ తగులునట్లుగా శిరస్సు మీద కొట్టవచ్చు.

2. ముష్టితాడనం : గుప్పిటితో భార్యాభర్తలు ఒకరి పిరుదుల్ని ఒకరు మృదువుగా గుద్దుకోవచ్చు.

3. విద్ధకం : ఒకవైపు ప్రయాణిస్తున్న వస్తువొకటి దానికి వ్యతిరేక దిశగా ప్రయాణిస్తున్న వస్తువుతో ఢీకొనటం జరిగితే దానిని సంస్కృతంలో వేధ (Collusion) అంటారు. వేధ కలది విద్ధకం. భార్య పాదాల వైపు తల పెట్టుకుని పడుకున్న భర్త బుగ్గని భార్య తన కాలి రెండువ్రేళ్ళతోనూ బిగియపడితే అది విద్ధకమే.

4. అదీపితం : ఇక్కడా అక్కడా అంటూ లేకుండా ఉభయులూ ఒకరి శరీరం మీద ఒకరు మృదువుగా కొట్టుకోవటం, రెండవవారి దెబ్బ తగలకుండా కాసుకోవటం ఈ కోవకు వచ్చే చెలగాటమే.

5. స్పృష్టకం : చేతితో కూడా మృదువుగా నిమరటం స్పర్శ అవుతుంది. ఇది హాయి నిస్తుంది.

6. కంపితకం : కామోద్రేకం ఎక్కువయినప్పుడు వణుకు వస్తుంది. ఆ వణుకుతున్న చేతులతో చేసే స్పర్శ కంపనం చాలా మధురంగా ఉంటుంది.

7. సమాక్రమం : ఒకరి శరీరంలో మాంసలమైన భాగాలను ఒకరు మృదువుగా వ్రేళ్ళ మధ్య ఉంచి నొక్కటం.

8. బద్ధముష్టి : పిడికిలిలో బిగించి పిండటం మరో పద్ధతి.

9. వేష్టితకం : భర్త జుట్టును భార్య, భార్య నీల కేశ పాశాలను భర్తా వ్రేలిని చుట్టుకుని మృదువుగా లాగటం.

10. కృతగ్రంధి : ఒకరి చేతివ్రేళ్ళలో ఒకరు తమ చేతి వ్రేళ్ళను బిగించి ముడివేసుకోవటం.

11. సమాకృష్టి : భార్య చనుమొనల్ని గాని, మెడమీదపల్చని చర్మాన్నిగాని, అతని తొడలపై చర్మాన్ని గాని రెండు వ్రేళ్ళ మధ్య బిగించి గాని, పళ్ళ మధ్య బిగించిగాని లాగటం.

మన్మధ తాపంతో కుమ్ముకుంటున్న దంపతులకివి ఏ విధంగానూ బాధాకరం కావు. పైగా వాటివల్ల సుఖమే కలుగుతుంది.

భర్త యిలా చేసినప్పుడు ఆ కొంటెకోడంగి "అబ్బా, ఉస్, అమ్మా!" అంటూ మారాం చేస్తుంది. అలా చెయ్యాలి. అలా చేస్తేనే భర్తకు రాగవర్ధన మవుతుంది.

✱

21

విరుత భేదాలు

ఆయన కొడితే ఆవిడ, ఆవిడకొడితే ఆయన 'అబ్బా, అమ్మా, ఉహూ!' అంటూ చేసే ధ్వనులకే విరుతమని పేరు. దీనివల్ల రెండవ వారికి ఉత్సాహము, ఉద్వేగమూ పెచ్చు పెరుగుతాయి

1. స్తనితం : మేఘం గర్జించినట్లు మందస్వరంతో 'ఊ,ఊ' అంటూ చేసే గారం. అదే సింగారం.

2. కూజితం : కొంత మంది ఆడవాళ్ళు రతివేళ తృప్తిపడినప్పుడు కంఠంతో కువకువ ధ్వనులు చేస్తారు. ఈ రకం కూజితాలు వినటానికి బహుసొంపుగా ఉంటాయి.

3. శ్వసితం : గాఢంగా నిట్టూర్చటం. శబ్దం పైకి వినబడాలి.

4. సీత్కారం : ఇన్, ఉన్ అంటూ చేసే ధ్వని.

5. ఫూత్కారం : ఉఫ్ ఉఫ్ అని అలసటను తెలియజేస్తూ చేసే ధ్వని.

6. హింకృతం : రతిసమయంలో ఉద్వేత్తుగా కలియబడి ముద్దు పెట్టుకొనేటప్పుడు 'హీం' అని గర్జించటం బాగుంటుంది.

7. దూత్కృతం : రతిలో భర్త గట్టిగా యోనిపై ప్రహారణాలనిస్తున్నప్పుడు ప్రతీ దెబ్బకి ధూత్, ధూత్ అని ధ్వని చేస్తుంది. అలా చేస్తేనే భర్తకు ఉత్సాహం ఎక్కువవుతుంది.

22

చంద్రకళ

చంద్రమాసం 28 రోజులు; ఆరోగ్యవంతురాలయిన స్త్రీయొక్క ఋతుచక్రం 28 రోజులు.

స్త్రీ కామం ఋతుచక్రాన్ని ఆశ్రయించి ఉంటుందేగాని పురుషుని యందు వలె ఊహామాత్రాన ఉదయించదు. భర్త ఆలింగన చుంబనాదుల ద్వారా ఆమెలో కామాన్ని ప్రేరేపించటానికి ఎంత ప్రయత్నించినా ఆమె యందు ఆమె బహిష్టు చక్రాన్ని బట్టి కలగవలసినంత కామమే కలుగుతుంది.

బహిష్టయిన రోజునుంచీ అండం విడుదలయ్యే 14వ రోజుదాకా ఆమెకు కామం రోజురోజు అభివృద్ధి పొందుతుంది. అదే ఆమెకు శుక్లపక్షం. అండం విడుదలయిన రోజే గర్భోత్పాదనకు తగిన రోజు. ఆ రోజున ఆమెకు కామం పరిపూర్ణంగా ఉంటుంది. బహిష్టయిన రోజును ఆమెకు శుద్ధ పాడ్యమి అనుకుంటే 14 వరోజు పున్నమేకదా! 15వరోజు నుంచి ఆమెలో కామం తగ్గుముఖం పడుతుంది. క్రమ క్రమంగా బహిష్టయ్యే నాటికి పూర్తిగా క్షీణించిపోతుంది. అదే ఆమెకు అమావాస్య.

అంతేగాని నిజతిథులకూ ఆమె కామప్రవృత్తికీ ప్రత్యక్ష సంబంధమేమీ లేదు. ఈ సత్యాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఆమెకు పున్నమి రోజులు (అనగా అండం విడుదలయ్యే రోజులు) రతికి చాలా యోగ్య మైనవి. ఆమెకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయి. ఆ రోజుల్లో భార్యను కలవనిభర్తకు భ్రూణహత్యాపాతక మంటుకొంటుందని ధర్మశాస్త్రవేత్తలు అనేది యిందుకే.

స్త్రీకి కామం ఋతుమాస క్రమాన్నిబట్టి ఉంటుందన్నసత్యాన్ని హిందువులే ముందుగా గ్రహించారు. వారే ముందుగా మరచిపోయారు.

*

23

భిన్న దేశ స్త్రీలు

ఋతుమాసాన్ని బట్టి కామవాంఛ స్త్రీలకు ఎలా ఉంటుందో ఇంతకు ముందు అధ్యాయంలో చెప్పుకున్నాం. ముఖ్యంగా నెలమధ్య రోజుల్లోనే వారికి కామం ఉంటుంది.

దేశ దేశ స్త్రీల స్వభావ ప్రవృత్తులు భిన్నంగా ఉన్నాయి. ఆ సత్యాన్ని కూడా విజ్ఞులు గ్రహించాలి. వారి అభిరుచుల్లో ఎంత వైవిధ్యం ఉందో అనుభవించిన వారికి గాని తెలియదు.

1. మధ్యదేశ : వీరికి కల్లాకపటం తెలియదు. శీలవతులు. మెత్తని మనస్సుగలవాళ్ళు. వీరికి నఖక్షతాలన్నా, దంతక్షతాలన్నా గిట్టదు. కేశాకర్షణ, చుంబనాలయందు కూడా వీరికి యిష్టం ఉండదు.

2. లాటదేశ : వీరికి కూడా క్షతాలు యిష్టం లేదు. రతివేళ భర్త తాడనం బాగా చేస్తూ చుంబించాలని కోరుతారు.

3. సింధుదేశ : పంజాబు, సింధు దేశాల స్త్రీలు తమ చేతుల్ని, పాదాల్ని నేలకాన్చి రమించుకోవటంలోనే ఎక్కువ ఆనందిస్తారు. అలాగే గాఢాలింగనం, కేశాకర్షణలంటే యిష్టపడతారు. నఖక్షత, దంతక్షతాలన్నా వీరికి యిష్టమే.

4. కురు, మకుల : హిమాచలప్రదేశ్, రాజస్థాన్‌లలోని స్త్రీలు ఇళ్ళల్లో సుఖించలేరు. ప్రకృతి సౌందర్యం తొణికిసలాడే గుహల్లో, చిట్టడవుల్లో విహరిస్తూ కాంతునితో సుఖించాలని చూస్తారు.

5. సింహళ : శ్రీలంకలోని స్త్రీలు నానావిధ రతి విధానాలను అనుభవించాలన్న ఆసక్తి కలిగి వున్నారు.

6. కాశ్మీర : మంచి నగిషీలు గల అందమైన వస్త్రాలను ధరించటం వీరికి యిష్టం.

7. జలంధర : పంజాబులో జలంధర ఉన్నది. యిక్కడి స్త్రీలకు ఆచారం లేదు. రతి సమయంలో వాళ్ళని ఎంత ఎక్కువగా తాడిస్తే అంత ఎక్కువగా సంతోషిస్తారు.

8. కేరళ, కోసల : కేరళ దేశానికే ఆడ మళయాళమని పేరు. అయోధ్య నుండి భూటాన్‌తో సహా గల ప్రదేశానికి కోసల రాజ్యమని పేరు. ఈ రెండు దేశాలలోనూ స్త్రీల అధిక్యత ఎక్కువ. ఆస్థి వారసత్వం స్త్రీ పరంగానే ఉంటుంది.

ఈ రెండు దేశాలలోను స్త్రీలు పురుషాయితం- అనగా స్త్రీతే పురుషుల్ని రమించటం చేస్తారు. వీరు దీర్ఘకాలం రతిని కోరతారు. ఈ దేశాల్లోనే కృత్రిమ పురుషాంగాల వాడకం ఎక్కువగా జరిగేది.

9. కర్ణాటక : ఈ దేశపు వనితలు దీర్ఘకాలరతి యందాసక్తి కలవారు. ఎక్కువ మదవతులు. రతివేళ పతిచేసే తాడనాలను ఆనందంతో స్వీకరిస్తారు. అంగుళీ ప్రవేశమునందు వీరికి ఆసక్తి ఎక్కువ.

10. ద్రవిడ : ఈ తమిళ దేశ స్త్రీలకు నాలుకతో రతి చేయించు కోవటం చాలా యిష్టం. తమ్ము తాడించి, తమ శరీరంలో మాంసం ఎక్కువగా ఉన్న భాగాలను బాగా మర్దించి, తమ జుట్టును లాగి, చికాకు పరిచే వారంటే వీరికి చాలా యిష్టం.

12. వంగ, గౌడ : బెంగాల్, బీహార్ దేశాల భామినులు లావణ్య వతులు. ఆలింగన చుంబనాలయందూ, ముఖ్యంగా అధరోష్ట (అడుగు పెదవి) పానమందు వీళ్ళకి ఎక్కువ యిష్టం. మధురంగా మాట్లాడుతారు.

13. నేపాల్, అస్సాం, చీనా : వీరు అలంకార ప్రియులు. అల్ప కామం గలవారు. వీరికి కామం కళ్ళల్లో కనిపిస్తుంది. ఆలింగన చుంబ నాలంటేనే వీరికి యిష్టం.

ఈ విధంగా దేశదేశాలలోనూ స్త్రీల అభిరుచుల్లో మార్పు కనిపిస్తుంది.

అలాగే వ్యక్తి వ్యక్తికీ అభిరుచుల్లో మార్పు ఉంటుంది. వాతావరణాన్ని బట్టి కూడా మార్పు కనిపిస్తుంది. శరీర ప్రకృతిని బట్టి కూడా అభిరుచులు మారతయి. పై జాబితాలో ఆంధ్ర, గుజరాత్ దేశ స్త్రీల గురించి పద్మశ్రీ ప్రస్తావించలేదు.

14. ఆంధ్ర : ఆంధ్రదేశ స్త్రీలు సుకుమారంగా ఉంటారు. రతి యందు ఉత్సాహాన్ని ప్రదర్శిస్తారు. యోని కండరంచే పురుషాంగాన్ని బిగి యబట్టి ప్రేరేపించే బాడబమను ప్రక్రియ ఆంధ్ర దేశ స్త్రీల ప్రత్యేకత.

15. గుజరాత్ : ఇక్కడి స్త్రీలు వరలు కొప్పులతో, బిగువ చన్నులతో సుందర నేత్రాలతో మధుర భాషిణులై బాహ్యాభ్యంతర రతులు రెండింటిలోనూ ఆసక్తి కనబరుస్తారని రతి రహస్యకారుడు ఆచార్య కొక్కోకుడు వ్రాశాడు.

24

ఏకాంత ధర్మాలు

ఒక్కొక్కచోట వరుడు రసికుడూ సుఖలాలసుడూ, కామశాస్త్రి విద్యాధికుడూ అయి ఉంటాడు. అతని అదృష్టం బాగుంటే అతనికి తగ్గ భార్య లభిస్తుంది. దురదృష్టవంతుడయితే జడురాలు ప్రాప్తిస్తుంది.

అందుకే స్త్రీని బాగా గమనించిన మీదటనే మగవాడు పెళ్లి చేసుకోవటం మంచిది. చమురులేని దీపం వెలగనట్లు ఉత్సాహంలేని దాంపత్యం రాణించదు.

తన భర్త మనస్సును ఆకర్షించాలనీ, అతని పరిపూర్ణ ప్రేమానురాగాలను తాను పొందాలనీ ప్రతీ స్త్రీ ప్రయత్నించాలి. అవి అడిగితే వచ్చేవి కావు. అతని మనస్సుకు అనుగుణంగా ప్రవర్తిస్తే వచ్చేవి. అతనిని ఆకర్షించే విధంగా ఎల్లప్పుడూ అందంగా ఉంటూ. అతని కిష్టమైన పనులే చేస్తూ, యిష్టం కాని పనుల్ని చేయకుండా ఉంటూ, నవ్వుతూ, నవ్విస్తూ ఉండాలి. సాయం సంధ్యవేళ కంఠస్నానం చేయాలి. సెంటుకలిపిన నీళ్ళ తో స్నానం చేసి, పల్చని వస్త్రాలను, పువ్వుల్ని ధరించి నవ్వుతూ మాట్లాడాలి. పతియందు భయభక్తుల్ని, లజ్జను, అమాయకతను చూపించాలి. వాదోప వాదాలకు దిగకూడదు. స్వతహాగా స్త్రీలకు కామం లేసందున పురుషుణ్ణి ఆకర్షించ వలసిన అవసరం లేదనుకుంటే వికర్షణకులోనవుతారు. దాంపత్య సామరస్యానికి అవసరం కనుకనే స్త్రీని అలంకరించుకు ఉండాలని చెప్పటం. భర్తకు యిష్టమయిన భోజనాన్ని అమర్చి పెట్టటంలోనూ, ఇంటిని అందంగా చక్కదిద్దుకోవటంలోనూ స్త్రీ చాకచక్యంకనిపిస్తుంది.

మగవాడి కామం అన్ని సమయాల్లోనూ ఒకేలా ఉండదు. ఒక్కో సారి అల్పంగానూ, మధ్యంగానూ, ఉధృతంగానూ ఉంటుంది. అతని ఆవేశం ఏ స్థాయిలో ఉందో గమనించి దాని కనుకూలంగా ఆమె ప్రవర్తించాలి.. ఎక్కువ ఆవేశం గలవాడిని రెచ్చగొట్ట కూడదు. అల్పావేశం గలవాడిని రెచ్చగొట్టాలి. మధ్యమావేశం గలవాడితో స్థిమితంగా కామనిర్వహణ జరిపించాలి.

రతిలో కామోద్రేకం ఎక్కువగా ఉన్న సమయంలో భర్తను లంజకొడకా అని సంబోధిస్తూ భార్యలు బూతుమాట్లాడతారు. అంత మాత్రాన తప్పులేదు. ఆ సమయంలోనే అలా మాట్లాడే హక్కు స్త్రీలకు వేదమే కల్పించింది.

రతి జరిగిన తర్వాత స్త్రీ తన మెడను కప్పుకొని, అరమోడ్పు కన్నులతో నిద్రపోతే గర్భాన్ని ధరిస్తుంది. లేచి కడుక్కుంటే ధరించదు.

☆

25

పరదారాభిగమనం

ఇలాంటివేమీ ఎరుగని జడురాలు భార్యగా గల దురదృష్టవంతులే పరదారోప జీవులు. అలాగే లాలనా పాలనా ఎరుగని జడుల్ని కట్టుకుని తమ ఉత్సాహమూ, సుఖమూ నశింపజేసుకున్న దురదృష్ట వంతురాళ్ళు సమాజంలో లేకపోలేదు. వారే ఒకరి కోసం ఒకరు అన్వేషణ ప్రారంభిస్తారు. స్త్రీలు హతాశులై ఉండిపోతారేగాని తమంత తాము పర పురుష సంపర్కంకోసం ప్రయత్నించరు. మగవాడి కామ ప్రవృత్తియే అట్టి అన్వేషణకు పూనుకుని దురదృష్ట భామినులను అన్వేషిస్తుంది.

1. సులభ : భర్త నపుంసకుడో, శీఘ్రస్కలనియో అయి భార్యను ఏ మాత్రం తృప్తి పరచలేక, పరాభవ ఖిన్నుడయి తిరుగుతూ, మధ్య మధ్య ఆమెను రెచ్చగొడుతూ, విఫలుడై తిరుగుతూంటే ఆ స్త్రీ సిగ్గును విడిచిపెడుతుంది. 'చూస్తేచూడు' అన్నట్లు తన కడుపును, స్తనాలను, చంకల్ని ఎత్తి మగాడికిచూపిస్తుంది. పర పురుషుని వంక సాభిప్రాయంగా చూస్తుంది. అతని కళ్ళల్లోకి చూస్తూ తమ పిల్లల్ని కౌగలించుకొని, ముద్దు పెట్టు కొంటుంది.

వీరిలో మన్మధతాపం కలిగితే మాటిమాటికీ జుట్టుముడి విప్పుతూ వేసుకోపటం ద్వారా తమ స్తనాలను ఎత్తి చూపిస్తారు. అలాగే పైవాడి కళ్ళముందే తమ చూపులతో తమ స్తనాలను చూసుకొంటూ ఉంటారు. తమకు నచ్చినవాడి గురించి ఎక్కువగా వినటానికి యిష్టపడతారు.

ఆ యిష్టత వారు ఆవులిస్తూ, ఒళ్ళు విరుస్తూ, వ్రేళ్ళ మెటికలు

విరుచుకోవటం ద్వారా ప్రదర్శిస్తారు. అప్పుడు వారికి ఉమ్మి ఎక్కువగా ఊరుతుంది. నవ్వుతూ తియ్యగా మాట్లాడతారు. ప్రేమగా చూస్తారు.

ఇది ప్రాథమికావస్థ - అట్టి అనురాగవతులకు బహుమతులిచ్చి, పొగడి, సమీపవర్తనులై, ఒళ్ళునిమిరి, క్రమక్రమంగా స్నేహాన్ని బాగా పెంచుకొని వశపరచుకోవాలి. లేకుంటే బెడిసి కొడుతుంది.

2. ప్రయత్న సాధ్యలు : నపుంసకుని భార్య, నిరంతర వ్యాధి పీడితుని భార్య, అసూయా పరుని భార్య, దుష్టుని భార్య ప్రయత్న సాధ్యలు.

3. అసాధ్యలు : మిక్కిలి సిగ్గుపడేవాళ్లు, భయపడేవాళ్లు, పెద్దదుఃఖంలో ఉన్నవాళ్ళు, ఏ ఆశాలేనివాళ్ళు, సర్వసుఖాలను పొందేవాళ్ళు.

సాధ్యలు, ప్రయత్న సాధ్యలూ అయిన స్త్రీలను దూతికల ద్వారా సాధించటానికి ప్రయత్నించాలి, ఆ పని మగవాడికి అప్పగించకూడదు. అతని ముందు ఆమె అంతర్యం ఎన్నడూ వెల్లడించుకోదు. అతడామెను లోకువ చేసి, బెదరించి, అనుభవించే ప్రమాదముంది. మగవాడికి ఈర్ష్య ఎక్కువ. అదీగాక మగవాడు ఆడవాళ్ళతో మాట్లాడటానికి ఎవడూ ఒప్పుకోడు.

కనుక ఆమె వయసు చెలికత్తెల్నే దూతికలుగా బుద్ధిమంతులు వినియోగిస్తారు. చాకిత, దాసి, చేటిక, వేదాంత అయిన స్త్రీలకు ఆ యింట్లో ప్రవేశం ఉంటుంది. వీళ్ళే వార్తావాహకులుగా పనికొస్తారు.

1. దూతికలు : దూతికకు గడుసుతనం బాగా ఉండాలి. అదే వెర్రిముండయితే కొంపముంచుతుంది. పట్టుబడి ప్రాణహాని తెస్తుంది.

2. దూతీకృత్యం : ఆమె మనస్సు ముందుగా తెలుసుకోకుండానూ, అతనిపై ఆమెకున్న అనురాగాన్ని మాటల సందర్భంలో గమనించకుండానూ ఆమె ఈ ప్రస్తావన తేకూడదు. అందుకు అనుకూల పరిస్థితులు ఆ యింట్లో ఉండాలి.

నపరదారన్గచ్ఛేత్ అని వేదం చెపుతోంది. పరాయివాడి భార్యను రమించవద్దని వేదం చెబుతున్నా కామ శాస్త్రాలలో ఆ ప్రసంగం ఎందు కొస్తోంది?

కామశాస్త్రాలు కూడా పరదారాభిగమనాన్ని ఒప్పుకోవటం లేదు. అయితే ఈ కథంతా ఎందుకు? ఏ దుస్థితిలో భార్య పరవశమవుతుందో తెలుసుకోగలిగితే ఆదుస్థితిని స్వభార్య కాతడు కలిగించకుండా ఉండేం దుకు.

స్వభార్యారక్షణోపాయాలు :

ఏ మగాడూ తన భార్యతో పరుషంగా మాట్లాడకూడదు. ఆమెతో నవ్వుతూ, నవ్విస్తూ మాట్లాడాలి. తాను దగ్గర లేకుండా వనవిహారాలకు, షికార్లకు, షైర్లకు, సినీమాలకు పంపకూడదు. ఇంట్లో ఏకాంతంగా, ఏవిధమయిన రక్షణా లేకుండా ఉంచకూడదు. ఇరుగుపొరుగు యిళ్ళకు వెళ్ళటం వాళ్ళ తగువుల్లో చిక్కుకోవటం ఆమెకు మంచిదికాదు. ఇక ఉద్యోగం, కూలిపని వంటి వృత్తుల్లో ఉన్న స్త్రీల విషయం ఒక కంట కనిపెట్టి ఉండాలి. దుశ్చరిత్రులైన స్త్రీలతో కలిసి తిరగనివ్వకూడదు. సాధించటం, సణగటం, వేధించటం, బాధించటం పనికి రావు. అయిష్టతను తెలియజేస్తూ మందలిస్తే చాలు.

స్త్రీ శీలం దగ్గర బంధువుల బలాత్కారం వల్లగాని, ఉన్నతాధికారుల అధికారదర్పం వల్లగాని చెడే అవకాశాలున్నాయి. అంతమాత్రాన ఆమె పరిత్యజింపదగినదికాదు. తన కష్ట సుఖాలను భర్తతో ఏ దాపరికం లేకుండా చెప్పుకునే స్వతంత్రం ఆమెకివ్వాలి. ఆమెకు నచ్చని వ్యక్తులతో స్నేహం చెయ్యకూడదు. తన స్నేహితులందరూ ఆమెకు స్నేహితులు కావాలని ఉబలాట పడకూడదు. తన భర్త రక్షకుడన్న అభిప్రాయం ఆమెకు కలగాలి. ఎవడైనా తనను అల్లరి పెడుతున్నట్లు భర్తకు చెప్పు కుంటే అతడు తననే హింసిస్తాడన్న భయం కల్పించకూడదు.

ఆమె నలుగురితో నవ్వుతూ మాట్లాడినంత మాత్రాన ఆమె శీలం

చెడిందని అనుకోవద్దు. ఆమెను యింట్లోనే బంధించి, సర్వవేళలా కాపలా కాస్తూ కూర్చోవద్దు. అలా కూర్చుంటేనే ఆమె నీకు కాకుండా పోతుంది. శారీరకంగా పోకపోయినా మానసికంగా పోతుంది. ఆ తర్వాత నీకు మిగిలేది శవసంభోగమే.

రాంషా-శిరీష ప్రచురణలు

స్త్రీ పురుషుల్ని భగవంతుడు సృష్టించాడు. సమాజం భార్యాభర్తల్ని ఏర్పరచింది. యవ్వనం ప్రేయసీ ప్రియులను సృష్టించింది.

అందుకే వివాహం చేసుకోదలచిన యువతీ యువకులంతా ఈ పుస్తకాల్ని చదవాలి. వివాహం చేసుకున్నవారు వెంటనే చదవాలి.

1. స్వయంతృప్తి

హస్తప్రయోగాదులకు లోనయిన వారందరూ మానసిక వ్యధతో కుమిలి పోవటం కద్దు. హ॥ ప్ర॥, హిస్టీరియాల గురించిన అనేక సందేహాలకు సమాధానాలు ఈ గ్రంథంలో ఉన్నాయి.

2. సృష్టి రహస్యం 1వ భాగం

బ్రహ్మచర్యం అవశ్యకత, నియమాలు, వ్యభిచారం, స్వయంతృప్తి, స్వప్నస్కలనాలు, వివాహ వ్యవస్థ, స్త్రీ పురుష జననాంగాల నిర్మాణం విపులీకరిస్తుంది. 34 చిత్రపటాలున్నాయి.

3. సృష్టి రహస్యం 2వ భాగం

అందరూ ఈ గ్రంధాన్ని విధిగా చదవాలి. శోభనం, రతి విధానాలు అంగ ప్రమాణంలో తేడాలు, దంపతులు ఆచరించవలసినవి, కూడనివి అంశాలు, గర్భిణీ స్త్రీలతో రతి, స్త్రీల జడత్వానికి మూలకారణాలు, చికిత్స, బహిష్టు, గర్భధారణ గర్భనిరోధం గురించిన ముఖ్యాంశాలు ఇందులో వివరించాము.

4. లైంగిక సమస్యలు

ఈ గ్రంథంలో సెక్సుకి సంబంధించినంత వరకూ లోకజ్ఞానానికి అవసరమయిన విషయాలన్నీ చర్చించబడ్డాయి.

5. రతి రహస్యం

ఇందులో గౌరవప్రదమైన దాంపత్య జీవితాన్ని గడపటానికి దంపతులకు ఎన్నెన్నో సలహాలున్నాయి. ఆచార్య కొక్కోకుని గ్రంధమిది.

6. నాగరిక దాంపత్యం

భార్యాభర్తలిరువురూ చైతన్యంతో పరస్పర శరీరాలను పూజించుకోవటమే నాగరిక దాంపత్యం! అదెలాగో నూతన దంపతులందరూ ఈ గ్రంధం నుంచి నేర్చి సుఖించండి. ఆచార్య నాగుర్జునుని ఉపాయాలు!

7. దాంపత్య రహస్యం

భార్యాభర్తలు జీవించి ఉన్నంత కాలమూ ఏ విధమైన పొరపొచ్చాలూ రాకుండా జాగ్రత్త పడటానికి సలహాలు, మార్గదర్శక సూత్రాలు ఈ గ్రంధంలో ఉన్నాయి. ప్రతి ఒకరూ చదవాలి.

8. ప్రణయకళ

భార్యను ఆనంద తరంగాలలో ముంచి సుఖపెట్టడానికి ఈ పుస్తకంలో చూపిన స్వర్గద్వారాలు తెరవాల్సిందే!

9. కామశిల్పం

దాంపత్య సుఖానికి ప్రధాన అవరోధం శీఘ్రస్కలనం. దానిని జయించి అరగంట దాకా రమించే విధానం ఈ గ్రంధంలో ఉంది.

10. సంతానం 1వ భాగం

సంతానం లేనిల్లు, దీపం లేనిల్లు ఒక్కలాంటివి. ఆ దుఃఖం తొలగటానికి ఉపాయాలు ఈ గ్రంధంలో ఉన్నాయి.

11. సంతానం 2వ భాగం

సంతానం కలగటానికి అనుకూల పరిస్థితులు, సంతానం లేకపోవటానికి స్త్రీ, పురుషులలో లోపాలు, అట్టివారు ఏం చెయ్యాలి? కృత్రిమ గర్భోత్పత్తి మొదలైన అనేక విషయాల గురించి రెండవభాగంలో వివరించబడ్డాయి.

12. పిల్లల పెంపకం

బిడ్డ పుట్టిన క్షణం నుంచి ఐదేళ్ళ దాకా తల్లి తీసుకోవలసిన జాగ్రత్తలు ఈ గ్రంధంలో వివరించబడినాయి.

13. శృంగారం

దాంపత్య జీవితంలో శృంగారపు ప్రాధాన్యత గురించి.

14. సౌష్టవం

రొమ్ముల అందం కాపాడుకొనేందుకు, రొమ్ములు పెరగటానికీ, పొట్ట పెరగకుండా ఉండటానికి, పురుళ్ళ వల్ల యోని వసులుబారిపోకుండా ఉండేందుకు.... అవసరమైన వ్యాయామాలు ఇందులో ఉన్నాయి.

15. యోగశాస్త్రం

ఇంద్రియ నిగ్రహాన్ని సాధించి, మనో నిబ్బరంతో, జ్ఞాపకశక్తి పెంచుకొని మనస్సునీ శరీరాన్నీ పవిత్రం చేసుకొనే విధానం. పతంజలి యోగదర్శనమిది.

16. వైశేషికం

విశేష జ్ఞానాన్ని తెలియజేసే తత్త్వశాస్త్రం. కణాద మహర్షి రచన.

17. రాంషా సుభాషితాలు

మీగడ తరగలు, ఆణిముత్యాలు వంటి రాంషాగారి ఆలోచనామృతానికి లలితగారి సేకరణ.

18. పెళ్ళితిరకాసు (కథల సంపటి)

19. మీనాక్షి ముద్దు (కథల సంపుటి)

20. మనస్తత్వాలు (కథల సంపుటి)

21. ప్రియురాలు (కథల సంపుటి)

22. అనంతం (కవిత)

23. కామజిజ్ఞాస (సెక్సు సైకాలజీ)

మనస్తత్వ, కామ, లైంగిక వైద్యశాస్త్రాల నుంచి ఏర్చికూర్చిన ముఖ్య వ్యాసాలు.

24. కామప్రవృత్తి (సెక్సు సైకాలజీ)

స్త్రీ పురుషుల కామ స్వభావానికి సంబంధించిన ఎన్నో రహస్యాలు

25. తీయని బాధ (సెక్సు సైకాలజీ)

ప్రేమ, కామం, శృంగారాలలో అంతర్లీనమై ఉన్న బాధను గురించి హేవలాక్ ఎల్లిస్ విశ్లేషణ.

26. గర్భధారణ సమస్యలు

బిడ్డ కడుపులో పడటం దగ్గర నుంచి, ప్రసవం దాకా ఎన్నో ప్రశ్నలకు జవాబులు

27. వరూధిని

అల్లసాని పెద్దనగారి శృంగార ప్రధానమైన కావ్యంలోని ఈ భాగాన్ని రాంషాగారి వాక్యాల్లో చదవాల్సిందే.

28. గౌతమ ధర్మసూత్రాలు

వేల సంవత్సరాల క్రితం లోకక్షేమం కోసం సమాజ నడవడిని నిర్దేశిస్తూ గౌతమమహర్షి ఏర్పరిచిన ధర్మసూత్రాలకు రాంషాగారి అపూర్వ వ్యాఖ్యానం. ఇలాంటి గ్రంథం తెలుగునాట ఇంతవరకూ వెలువడలేదు.

29. లైంగిక వైద్యశాస్త్రం-1

30. లైంగిక వైద్యశాస్త్రం -2

31. లైంగిక వైద్యశాస్త్రం-3

32. వాత్స్యాయన కామసూత్రాలు

33. యోగాభ్యాసం

34. మీరూ - మీ ఆరోగ్యం

35. జీవితం

36. యోగ చికిత్స

37. కామేశ్వరి కథ

38. కామవాంఛ

39. శీఘ్రస్కలనం

శీఘ్రస్కలనాన్ని జయించి దాంపత్యసుఖాన్ని పొందడానికి అనేక సులభ పద్ధతులు. డా॥ పూషా రచన.